
epaper.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



నల్లగొండ
16
శనివారం 6 జనవరి 2018



తుమ్మలపల్లి గుట్ట



పింఛన్ కోసం.. గుట్ట ఎక్కాల్సిందే..

పక్క ఫొటో చూడండి.. ఎన్ని మెట్లు ఉన్నాయో లెక్కపెట్టండి.. 1.. 2.. 3.. 4.. 5.. ఆయాసం వస్తోంది కదూ.. ఇవి ఎన్ని మెట్లు ఉన్నాయో తెలియాలంటే చందూరు మండల పరిధిలోని తుమ్మల పల్లి గ్రామానికి చెందిన పింఛన్‌దారులను అడగండి.. వారు టక్కున 100 అని చెబుతారు. వారినే ఎందుకు అడగాలనుకుంటున్నారా.. ప్రతి నెలా వారు ఆయాసపడుతూ ఈ 100 మెట్లు ఎక్కి గుట్టపైకి వెళ్లి పింఛను తీసుకుంటారు మరి.. బయోమెట్రిక్‌లో వేలిముద్ర వేస్తేనే పింఛన్ వస్తుంది. అయితే ఇటీవల బయోమెట్రిక్ యంత్రాన్ని మార్చకుండానే సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేశారు. అప్పటి నుంచి పాపం పండుటాకులకు ఈ మెట్లు ఎక్కక తప్పడం లేదు...

● చందూరు

- సిగ్నల్ జాంతో లబ్ధిదారుల అవస్థలు
- సాఫ్ట్‌వేర్ మార్పుతో సిగ్నల్స్ అందని బయోమెట్రిక్ యంత్రాలు
- పింఛన్ల పంపిణీలో ఇబ్బందులు
- తుమ్మలపల్లిలో ఇదీ పరిస్థితి...

ఇదీ సంగతి..

● పశు పద్దు



- పశు సంపద లెక్కలపై దృష్టి సారించిన ప్రభుత్వం
- త్వరలో విడుదల కానున్న మార్గదర్శకాలు
- పశు సంఖ్య ఆధారంగా ప్రణాళికలు
- జిల్లా నుంచి ప్రతిపాదనలు పంపిన అధికారులు
- చివరి సారిగా 2012లో లెక్కింపు
- జిల్లాలో 2.18 లక్షల తెల్ల, 2.99 లక్షల నల్ల పశువులు

14

ఇక పశు గణన!

నల్లగొండ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం తర్వాత పశుపోషణకు ప్రాధాన్యమిస్తారు. ప్రభుత్వం ఇటీవల పశు సంపదను పెంచేలా ప్రోత్సహిస్తుండటంతో అందుకు అనుగుణంగా అధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఇటీవల గొల్ల కుర్మలకు గొర్రెలు పంపిణీ చేశారు. ఈ పథకం అమలులో జిల్లాకు ప్రథమ స్థానం లభించింది. అదేవిధంగా ఇంటికో గేదె ఇచ్చే కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారు. ఈ నేప థ్యంలో అధికారులు ప్రస్తుతమున్న పశుసంపదను లెక్కిం చేందుకు సన్నద్ధమవుతున్నారు. చివరి సారిగా 2012లో లెక్కింపు నిర్వహించారు. దాని ప్రకారం 2.18 లక్షల తెల్ల పశువులు, 2.99 లక్షల నల్ల పశువులు, 8.80లక్షల గొర్రెలు, 2.88 లక్షల మేకలు, 25.28 లక్షల కోళ్ల ఉన్నాయి.

కేజీబీవీ విద్యార్థినులకు హెల్త్ కిట్లు



- మూడు నెలలకొకసారి పంపిణీ
- ఇప్పటికే 10 శాంపిల్ కిట్ల అందజేత
- జిల్లాలో 27 కేజీబీవీ పాఠశాలలు

14

విద్యార్థినులకు ఇచ్చే కిట్



ఇంటర్వ్యూ Interview

ఉద్యమకారులకు గుర్తింపు

ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు బోయిళ్ల విద్యాసాగర్

12





ముగ్గురు రాజుల పండుగ

కేతేపల్లి జపమాల మాత చర్చిలో క్రీస్తు సాక్షాత్కార ఉత్సవాలు(ముగ్గురు రాజుల పండగ) శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పాదర్ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు, బైబిల్ పఠనం జరిగాయి.

13

ఆంధ్రజ్యోతి

మైదాన్

మీ ప్రాంతంలోని ఆసక్తికర అంశాలు,
స్ఫూర్తిదాయక కథనాల సమాచారం
మాకు తెలియజేయండి..
మా మెయిల్ ఐడీ
ajfeaturesnlg@gmail.com

ఆటాడుకుందాం...



ఆటలతో మానసిక ఉల్లాసంతో పాటు క్రమశిక్షణ కూడా అలవడుతుందనేది ఈ రోజుల్లో చాలా వరకు మరిచిన విషయం. నిత్యం పుస్తకాలతో కుస్తీ పడుతూ ఖాళీ సమయం దొరికితే టీవీలకు అతుక్కుపోకుండా ఏదో ఒక ఆట ఆడాలని సూచిస్తున్నారు క్రీడా నిపుణులు.

ఉప్పుబేర..

నాలుగు డబ్బాలు, ఐదుగురు చిన్నారులు ఆడుకునే ఆట ఇది. ఇందులో మధ్యలో ఉప్పు మూట ఉంచి, కాపలాగా చోర్ (మరో చిన్నారి) ఉంటాడు. ఆ మూటను తీసుకుపోనీయకుండా ఆపడమే చోర్ లక్ష్యం. నాలుగు డబ్బాల్లో ఉన్న సభ్యుల్లో ఏ ఒక్కరైనా ఉప్పు మూట తీసుకొని, మిగిలిన వారికి పంచితే ఆట ముగిసినట్టు.. చోర్ ఓడినట్టు.

డీఫ్..

దాగుడు మూతల దండాకోర్.. పిల్లి వచ్చే.. ఎలుక భద్రం.. గాప్‌చూప్.. సాంబర్ బుడ్డి.. అంటూ ఆడే ఈ ఆటలో ఎంతమందైనా ఆడొచ్చు. దొంగ అయిన వ్యక్తి కళ్లు మూసి ఒక్కొక్కరి పేరు అడుగుతారు. అందులో తప్పు చెప్తే వెళ్లి దాక్కోవాలి. వారిని వెతికి పట్టుకోవాలి. ఇంతలోపు కళ్లుమూసే వ్యక్తిని వచ్చి టచ్ చేస్తే దాక్కున్న సభ్యులు గెలిచినట్టు లేకపోతే ఓడిపోయినట్టు. మళ్లీ యథావిధిగా ఇలా ఎవరో ఒకరు దొరికే వరకు ఆడుతూనే ఉండాలి. ఇలాంటి ఆటలు ఈ రోజుల్లో కానరవడంలేదనేది నిర్వివాదాంశం.

ఆట లో ఆదర్శం



"విద్యార్థులకు చదువుతో ఆటలు ఉంటేనే మానసిక ఉల్లాసంతో, శారీరక దృఢత్వంతో ఉంటారు. ప్రైవేటు పాఠశాలల్లో ర్యాంకుల మోజుతో క్రీడలను పట్టించుకోనందున వీటి ప్రాధాన్యం రోజురోజుకు తగ్గుతోంది. పలు ప్రైవేటు పాఠశాలల్లో ఆడుకోవడానికి మైదానాలు కూడా లేవు. దీంతో విద్యార్థులకు ఆటలపై ఆసక్తి సన్నగిల్లి వీటికి దూరంగా ఉంటున్నారు. ఈ ప్రభుత్వ పాఠశాలలో ఆటలను ప్రోత్సహం అందుతోంది. దీంతో విద్యార్థులు క్రీడల్లో ప్రావీణ్యం సాధించి పతకాలు సాధిస్తూనే చదువులోనూ రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు నిడమనూరు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు."

- (నిడమనూరు)

- క్రీడల్లో ప్రతిభ చూపుతున్న విద్యార్థులు
- అడ్మిషన్లకు పెరుగుతున్న ఆదరణ
- చదువులోనూ రాణింపు..
- రాష్ట్ర,జాతీయస్థాయిలో ప్రతిభ

విద్యార్థుల ఆసక్తిని గమనించి వివిధ ఆటల్లో ఉపాధ్యాయులు, పీఈటీ ప్రత్యేక శిక్షణ ఇస్తూ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్నారు. ఫలితంగా ఈ ఆదర్శ పాఠశాలకు చెందిప పలువురు విద్యార్థులు కబడ్డీ,చదరంగం, హాకీ, టగ్ ఆఫ్ వార్, ఖోఖో, వాలీబాల్, క్రికెట్ తదితర క్రీడల్లో ప్రావీణం సంపాదించి వివిధ స్థాయిలో జరిగిన పోటీల్లో సత్తా చాటారు. రాష్ట్ర,జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎదిగారు.



ఆటలు ఆడుతున్న విద్యార్థులు.

గతఏడాది జూన్‌లో వరంగల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో అండర్-14 విభాగంలో పాఠశాలకుచెందిన 10వ తరగతి విద్యార్థి జినుకుంట్ల యశ్వంత్ పాల్గొని పతకం సాధించాడు. అండర్-14లో నిఖిల్, అండర్-17లో సంపత్‌కుమార్ ప్రతిభ చాటారు.

చండూర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి టగ్ ఆఫ్‌వార్ పోటీల్లో కావేటి సురేష్ ప్రతిభ చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. నల్లగొండలోని డాన్ బోస్కో కళాశాలలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో ఆ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు పాల్గొన్న జట్టుకు మొదటి బహుమతి వచ్చింది. ఈ నల్లగొండలో జరిగిన చదరంగం పోటీల్లో తొమ్మిదో తరగతి విద్యార్థిని ఎస్‌కే షమీమ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఇలా అనేక మంది విద్యార్థులు వివిధ ఆటల్లో ప్రావీణ్యం చాటి శభాష్ అనిపించుకుంటున్నారు.

తమ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు క్రీడల్లో రాణిస్తున్నందున ప్రిన్సిపాల్ రంజిత,పీఈటీ బెజవాడ గిరివరప్రసాద్, అధ్యాపక సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతా ...



ఆటలపై ఆసక్తి ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రోత్సహిస్తున్నాం. సరైన శిక్షణ ఇస్తున్నాం. విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు కావాలి. విద్యార్థులను జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహం అందించాలి.

- బెజవాడ గిరివరప్రసాద్, పీఈటీ

కబడ్డీ అంటే చాలా ఇష్టం ..



చిన్నప్పటి నుంచి గ్రామంలో ఆడుతున్న కబడ్డీ ఆటను చూసి మక్కువ పెంచుకున్నా. పాఠశాల తరపున రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నా. మా జట్టు విజయం సాధించడం గర్వంగా ఉంది. మున్ముందు మరిన్ని పతకాలు సాధించి పాఠశాలకు పేరు తెస్తా.

- జినుకుంట్ల యశ్వంత్

చదువుతో పాటు ఆటలూ ఇష్టమే..



చదువుతో పాటు ఆటలు ఆడటం కూడా ఎంతో ఇష్టం. నేను ప్రతి రోజూ కబడ్డీ ప్రాక్టీస్ చేస్తుంటా. అండర్-17 విభాగంలో జిల్లా స్థాయికి ఎంపికవ్వడం సంతోషంగా ఉంది. అధ్యాపకుల ప్రోత్సాహంతో కబడ్డీలో మరింతగా రాణించేందుకు సాధన చేస్తున్నా.

- సంపత్‌కుమార్.

రాష్ట్ర స్థాయిలో ఆడటం ఆనందంగా ఉంది..



చెస్ ఆట అంటే నాకు ఎంతో ఇష్టం. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది. అధ్యాపకుల ప్రోత్సాహంతో ఆటలపై ఆసక్తి పెరిగింది. జాతీయ స్థాయిలో పోటీల్లో పాల్గొని పాఠశాలకు గుర్తింపు తెస్తా.

- షమీమ్

ఆత్మ రక్షణకోసం..



కరాటే పై ఉన్న ఆసక్తితో శిక్షణ పొందుతున్నాను. ఆత్మ రక్షణకు కరాటే ఎంతో దోహదం చేస్తుంది. మానాన్న ప్రోత్సాహంతో జాతీయ స్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించాను.

- ఎస్.సాయిసుందర్

కరాటే ఎంతో అవసరం..



ప్రస్తుతం కరాటే ఎంతో అవసరం. కరాటేపై ఇస్తున్న శిక్షణను చూసి శిక్షణ పొందాలనే ఆలోచన వచ్చింది. విద్యార్థినులు ఖచ్చితంగా కరాటే నేర్చుకోవాలి. ప్రతిరోజు ఇందుకోసం ఓ గంట సమయం కేటాయించాలి. నిత్యం సాధనే చేస్తేనే మెరుగ్గా తయారవుతాం.

- ఎం.నాగజ్యోతి

కరాటేలో అదుర్స్

- నిత్యం సాధన.. మెళకువలకు మెరుగులు
- జాతీయస్థాయిలో బంగారు పతకాలు



మేళ్లచెర్వు: కరాటే అంటే వీరికి ప్రాణం. నిత్యం సాధనచేస్తూ, క్రమశిక్షణతో మెలకువలు పాటించి పతకాలు కైవసం చేసుకోవడం వీరి నైజం. తల్లిదండ్రుల ప్రోత్సాహం, యాజమాన్యం వెన్నుదన్నుతో జాతీయస్థాయిలో రాణిస్తూ ఔరా అనిపిస్తున్నారు. కరాటే అంటే కాలక్షేపానికి కాదు.. ఆత్మరక్షణకు అంటూ అంతా కలిసికట్టుగా శిక్షణ పొందుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.మాస్టర్‌నుంచి నైపుణ్యాలు నేర్చుకుంటూ మైదానంలో పతకాల పరంపర సాగిస్తున్నారు మేళ్లచెర్వు మండలంలోని రామాపురం శ్రీసాయి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు.

మేళ్లచెర్వు మండలం రామాపురం శ్రీసాయి విద్యానికేతన్ విద్యార్థులు కరాటేలో రాణిస్తున్నారు. హైదారాబాద్, ఖమ్మంలో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో 13బంగారు, 10వెండి, 14కాంస్య పతకాలను పాఠశాల విద్యార్థులు సాధించి విద్యార్థులందరికీ ఆదర్శంగా నిలిచారు. ఆ పాఠశాలలో విద్యార్థులందరికీ 18నెలల నుంచి శ్రీసాయి విద్యానికేతన్ యాజమాన్యం వారు జగ్గయ్యపేటకు చెందిన కరాటే మాస్టర్ జి శ్రీనివాస్‌తో విద్యార్థులకు కరాటే శిక్షణ ఇప్పించారు. కరాటేపై ఆసక్తి ఉన్న విద్యార్థులు శిక్షణ పొందారు. ఈనెల10న ఖమ్మంలో సుమన్ షాటోకాన్ స్పోర్ట్స్ కరాటే డీ అకాడమి ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2017లో భాగంగా కటాస్ విభాగంలో బి వేణు, ఏ మేఘన, ఎల్ దివ్య, పి జల్విత్రప్రియ, బి గోపి బంగారు పతకాలు సాధించారు. అదే విధంగా ఎస్ ఉదయభాను, ఎం విశ్వనాథ్, కె హారిక వెండి పతకాలు కైవసం చేసుకున్నారు. డి జాషువా, ఎస్ రణధీర్, జి మధు, బి అఖిలశ్రీ, బి మణికంఠ కాంస్య పతకాలు పొందారు.

కృషి, పట్టుదలతో..

పట్టుదల, కృషితో రామాపురం గ్రామానికి చెందిన రాఘవేంద్ర కుమారులు ఎస్.బాలు, సాయిసుందర్, ఎం.శ్రీను కుమార్తె నాగజ్యోతి గత సంవత్సరం జూలైలో హైదరాబాద్‌లోని బ్రూస్‌లీ జేత్ కొనెడో అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-8,10,12,14 జాతీయస్థాయి పోటీల్లో బంగారు పథకాలు, ఈనెల10న ఖమ్మంలో సుమన్ షాటోకాన్ స్పోర్ట్స్ కరాటే డీ అకాడమి ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2017లో భాగంగా కటాస్ విభాగం పోటీల్లో కన్సోలేషన్ బహుమతులు సాధించారు. చదువులో కూడా ముందంజలో ఉంటారు. కరాటే మాస్టర్ కావాలనే లక్ష్యంతో ఎస్.బాలు, ఎం.నాగజ్యోతి, ఎస్.సాయిసుందర్ కరాటే శిక్షణ పొందుతున్నారు. హైదరాబాద్‌లో మన్సూరియా జాతీయ అకాడమి గత సంవత్సరం నవంబరులో నిర్వహించిన జాతీయస్థాయి (అండర్-8,10,12,14) కరాటే పోటీల్లో జయప్రిన్సి, తేజ అక్షయ బంగారు పతకాలు సాధించారు.

అన్ని రంగాల్లో ముందుండాలి...



విద్యార్థులు విద్యతోపాటు అన్నిరంగాల్లో ముందజలో ఉండాలనే ఉద్ధేశంతో కరాటే మాస్టర్‌తో 18 నెలలనుంచి విద్యార్థులకు కరాటే శిక్షణ ఇప్పిస్తున్నాను. కరాటే శిక్షణ పొందిన విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో బహుమతులు సాధించడం చాలా సంతోషంగా ఉంది.

- సయ్యద్ దస్తగిరి, స్కూల్ కరస్పాండెంట్

భగీరథ పనులు వేగవంతం చేయాలి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

▶▶ కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

మిర్యాలగూడ రూరల్, జనవరి 5 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన మండలంలోని అవంతిపురంలో మిషన్ భగీరథ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, కాంట్రాక్టర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో పనుల తీరు, జరిగిన పని వివరాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. టెయిల్‌పాండ్ నుంచి చేపడుతున్న పైపులైన్ పనులు నత్తనడకన సాగుతున్నాయని, త్వరితగతిన పూర్తి చేసేవిధంగా అందరూ సమన్వయంతో పనులు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన సమయానికి ప్రజలకు నీటి సౌకర్యం కల్పించాల్సిన అవసరమున్నప్పటికీ సమయం ప్రకారం కొన్ని పనులు పూర్తి చేయకపోవడం గల కారణాలను తెలుసుకొని సూచనలు, సలహాలు అందించారు. భగీరథ పనుల నివేదికను ఎప్పటికప్పుడు సీఎం కార్యాలయానికి అందిస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి నాటికి పూర్తిస్థాయి పనులు చేపట్టేలా అధికారులకు చివరి అవకాశంగా తెలిపారు. ఫిబ్రవరి నాటికి పనులు పూర్తిచేయకుంటే చర్యలు తప్పవన్నారు. సమావేశంలో ఎస్పీఎం చంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ బ్రహ్మంబాబు, అన్వర్ పాల్గొన్నారు.

జిల్లాకు ముగ్గురు సీఐలు

నల్లగొండ క్రైం, జనవరి 5 : జిల్లాకు నలుగురు సీఐలను ప్రభుత్వం కేటాయించింది. జిల్లాకేంద్రంలోని వన్ టౌన్ సీఐగా పనిచేస్తున్న టి.శ్రీనివాస్ హైదరాబాద్ రేంజ్ కార్యాలయానికి బదిలీ కాగా, హైదరాబాద్ రేంజ్ కార్యాలయం ఇంటలిజెన్స్ విభాగంలో పని చేస్తున్న కె.రవికుమార్ నల్లగొండ వన్‌టౌన్‌కు, హైదరాబాద్ రేంజ్ కార్యాలయంలో పనిచేస్తున్న జి.సత్యం జిల్లా స్పెషల్ బ్రాంచికి, హైదరాబాద్ రేంజ్ కార్యాలయ పరిధిలో ట్రాన్స్‌కోలో పని చేస్తున్న వై.రవీందర్ నాగార్జునసాగర్ సర్కిల్ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

తాగు, సాగు నీరందించడమే ప్రభుత్వ ధ్యేయం

▶▶ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ▶▶ వారం రోజుల్లో చెరువులు, కుంటలు నింపేందుకు నీటి విడుదల



కాల్వలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తదితరులు

చందంపేట, జనవరి 5 : ప్రజలకు సాగు, తాగు నీరందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం ఆయన చందంపేట, నేరెడుగొమ్ము మండలాల్లోని చెరువులు, కుంటలకు డిండి రిజర్వాయర్ నుంచి నీరందించేందుకు నైజాం కాలంలో నిర్మించిన పురాతన కాల్వలను ఇరిగేషన్ సీఈ సునిల్‌కుమార్, ఎస్ఈ హమీద్‌ఖాన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ యేడాది దేవరకొండ డివిజన్ పరిధిలో అనుకూల వర్షాల్లేక చెరువులు, కుంటలు నిండలేదని దీంతో భూగర్భ జలాలు పడిపోయాయన్నారు. ప్రజల ఇబ్బందులను మంత్రి హరీష్‌రావుకు తెలపడంతో డిండి రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసి చందంపేట, నేరెడుగొమ్ము మండలాలలోని చెరువులు, కుంటలు నింపాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. వారం రోజులలో పురాతన కాల్వలకు మరమ్మతులు చేసి నీటిని విడుదల చేస్తామని పేర్కొన్నారు. అనంతరం సీఈ సునీల్‌కుమార్ మాట్లాడుతూ నైజాం కాలం నాటి పురాతన కాల్వల మరమ్మతులకు అవసరమగు నిధుల ఎస్టిమేషన్ తయారుచేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఈఈ బద్రునాయక్, డీఈ రూప్లనాయక్, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, రమావత్ లాలూనాయక్, కొండల్‌రెడ్డి, మల్లారెడ్డి, అనంతగిరి, మున్నయ్య, వీరారెడ్డి, జనార్ధన్ రావు, బొడ్డుపల్లి కృష్ణ, బొమ్ము వెంకటయ్య పాల్గొన్నారు.

అంతర్జాతీయ పోటీల్లో సాగర్ విద్యార్థుల రాణింపు



అంతర్జాతీయ పోటీల్లో విజేతలతో ఉపాధ్యాయులు

నాగార్జునసాగర్, జనవరి 5 : రూరల్ యూత్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంర్జాతీయ బాస్కెట్‌బాల్ పోటీల్లో సాగర్ హిల్ కాలనీ సెయింట్ జోసఫ్ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచినట్లు హెచ్‌ఎం లలిత తెలిపారు. బుధవారం ఆమె పాఠశాలలో విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ 29నుంచి 31వరకు నేపాల్‌లో నిర్వహించిన పోటీల్లో నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, ఇండియా దేశాలకు చెందిన జట్లు పాల్గొన్నాయని తెలిపారు. పోటీల్లో మొదటి స్థానంలో సాగర్ విద్యార్థులు, రెండో స్థానంలో నేపాల్ విద్యార్థులు నిలిచారని తెలిపారు. పోటీల్లో సెయింట్ జోసఫ్ పాఠశాలకు చెందిన నాగూర్ బాషా, షరీఫ్, జాని బాషా, సోహెల్, సంయుత్, వర్షిత్, రమేష్, అల్తాఫ్, ప్రకాష్ పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ జోస్మిన్, పీఈటీ అనురాధ, కోచ్ కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

ఇన్ఫర్మేషన్ పాయింట్



జాతర సమీక్షపై జేసీ సన్నాహక సమావేశం

చెర్వుగట్టు (నార్కట్‌పల్లి), జనవరి 5 : ప్రస్తుత నెలలో చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం కలెక్టర్, ఎస్పీలు సంయుక్తంగా, ఇతర జిల్లా స్థాయి అధికారులతో జాతర ఏర్పాట్ల నిమిత్తం నిర్వహించనున్న సమీక్షా సమావేశంలో చర్చించాల్సిన విషయాలపై జేసీ నారాయణరెడ్డి శుక్రవారం చెర్వుగట్టుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశానికి సంబంధిత జిల్లా స్థాయి అధికారులందరూ హాజరయ్యారు. తొలుత ఈవో కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు, దేవస్థానం సిబ్బందితో కలిసి బ్రహ్మోత్సవాలకు సంబంధించి గతంలో చేసిన ఏర్పాట్లు, లోటుపాట్లపై కూలంకషంగా సమీక్షించారు. గతంలో జరిగిన ఇబ్బందులను పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలు, అందుకు కావల్సిన ఆర్థిక, ఆర్థికేతర, మానవ సహకారానికి సంబంధించి వివరాలు, అనుమతులపై తెలుసుకున్నారు. సమావేశంలో నల్లగొండ ఆర్డీవో ఈ.వెంకటాచారి జిల్లా స్థాయి అధికారులు, ఈవో అంజనారెడ్డి, చైర్మన్ నల్ల వెంకన్న, తహసీల్దార్ పోలా విజయలక్ష్మి, ఎంపీడీవో గుర్రం సురేష్ పాల్గొన్నారు.



మరుగుదొడ్లు లేని నాలుగు గృహాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

చింతపల్లి, జనవరి 5 : మండలంలోని పీకేమల్లేపల్లి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి మొండికేసిన నాలుగు గృహలకు విద్యుత్ కనెక్షన్ కట్ చేయించినట్లు ఎంపీడీవో ఆర్.మమతాబాయి తెలిపారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై గ్రామంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ప్రతిఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. మండలంలోని నెల్వలపల్లి గ్రామంలో నూటికి నూరుశాతం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించి ఓడీఎఫ్ గ్రామంగా ఎంపిక చేశామన్నారు. పీకేమల్లేపల్లి, మదనాపురం గ్రామాలను సైతం జూన్ 20లోగా నూటికి నూరుశాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేసి ఓడీఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీఓ వెంకటయ్య, డీఆర్‌డీఏ సెర్ప్ ఏపీఎం విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి స్వాతికుమారి, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఫీల్డు అసిస్టెంట్ విష్ణు పాల్గొన్నారు.

మునుగోడు

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన

మునుగోడు, జనవరి5: మంద కృష్ణమాదిగను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పందుల మల్లేశం, మండల కమిటీ అధ్యక్షుడు పందుల సంపత్ కుమార్ మాట్లాడుతూ మంద కృష్ణమా దిగను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు తోట నర్సింహాచారి, జీడిమెట్ల రవీందర్, మలిగ యాదయ్య, దుబ్బ జెల్లయ్య, మిర్యాల వెంకన్న, పందుల పర్వతాలు, ఉదయ్‌కృష్ణ, పందుల నర్సింహ, వెంకటేశం, బొయపర్తి ప్రసాద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



రాజిరెడ్డి ఆశయ సాధనకు కృషి

మర్రిగూడ, జనవరి 5: మండలంలోని తిరుగండ్లపల్లికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు ఎల్లేటి రాజిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. రాజిరెడ్డి 20వ వర్ధంతి సందర్భంగా గ్రామంలో అతని స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో చల్లం పాండు రంగారావు, యాదగిరిరెడ్డి, జంగయ్య, కార్తీక్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



వివేకానందుడు ఆదర్శ మూర్తి

మర్రిగూడ, జనవరి 5: స్వామి వివేకానందుడు గొప్ప ఆదర్శమూర్తి అని బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గంగిడి మనోహర్‌రెడ్డి, సాయిరెడ్డిలు అన్నారు. శుక్రవారం మండలంలోని గుమ్మకొండ కొండల్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో స్వామి వివేకానంద జయంతిని సహస్ర వేదిక సేవా సమితి, గ్రామ భారతి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో అరుణ్‌సాగర్, గిరిబాబు, గ్రామభారతి అధ్యక్షులు జగత్ రెడ్డి పాల్గొన్నారు.



451వ రోజుకు మండల దీక్షలు

చండూరు, జనవరి3: మండలం కోసం గట్టుప్పల ప్రజలు చేపడుతున్న నిరసన దీక్షలు శుక్రవారం నాటికి 451వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా మండల సాధన కమిటీ కన్వీనర్ ఇడెం కైలాసం మట్లాడుతూ ఉద్యమ పోరాటం చివరి క్షణానికి చేరుతున్నట్లు స్పష్టమౌతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు బీపీఎల్ గౌడ్, భీమగాని మల్లేశం, రాపోలు సత్తయ్య పాల్గొన్నారు.

మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్ఎస్ నేతలు

పెద్దగోని వెంకన్న

చండూరు, జనవరి5: మండలంలోని గట్టుప్పల గ్రామంలో విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాల్లో టీఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెదగోని వెంకన్న, ఎంపీపీ తోకలి వెంకన్న కోరారు. శుక్రవారం చండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎంపీ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. మంత్రి పర్యటనలో రెండు చేనేత సంఘాలకు సంబంధించి సుమారు రూ.58 లక్షలతో నిర్మించనున్న భవనాలకు, మిషన్ భగీరథ క్రింద నిర్మించనున్న ట్యాంకులకు, పైపులైన్‌కు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. గట్టుప్పల మండల విషయంలో స్పష్టమైన హామీ ఇవ్వనున్నందుల పార్టీ శ్రేణులు పెద్దఎత్తున హాజరుకావాల్సిందిగా వారు కోరారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిపక్షాలు విమర్శించడాన్ని వారు ఖండించారు. విలేకరుల సమావేశంలో నాయకులు కోడి వెంకన్న, కళ్ళెం సురేందర్‌రెడ్డి, చండూరు చేనేత సహకార సంఘం చైర్మెన్ జూలూరి శ్రీనివాసులు, జూలూరి ఆంజనేయులు, గోపిడి వెంకట్‌రెడ్డి, గండూరి జనార్దన్, నారపాక శంకరయ్య, కావలి ప్రసాద్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పనుల అడ్డగింత

మర్రిగూడ, జనవరి 5: మండలంలోని అంతంపేట గ్రామ ఎస్సీ కాలనీ నుంచి మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులు నిర్వహిస్తుండగా ఎస్సీ కాలనీ వాసులు శుక్రవారం పైప్‌లైన్ పనులను అడ్డుకున్నారు. కాలనీ నుంచి పైప్ లైన్లు వేసినట్లయితే తమ ఇళ్లు కూలిపోతాయని, దీంతో ఇబ్బంది పరిస్థితి ఏర్పడుతుందంటూ మూడు నెలల నుంచి పనులు జరుగకుండా అడ్డుకొని నిలిపివేశారు. దేవర కొండ ఆర్డీవో లింగ్యానాయక్ పలుమార్లు కాలనీ వాసుల సమస్య పరిష్కారం చేస్తామని చెప్పినప్పటికీ మొండికేయడం జరిగింది. కాగా శుక్రవారం పైప్‌లైన్ పనులు జరుగుతుండగా కాలనీవాసులు అడ్డుకోగా ఆర్డీవో లింగ్యానాయక్, డీఎస్పీ రవికుమార్, తహసీల్దార్ బీఆర్ అంబేద్కర్, ఎస్ఐ కొండల్‌రెడ్డి గ్రామానికి చేరుకొని వారి సమస్యలు పరిష్కరించారు. కాలనీలో డ్రైనేజీలు, పైప్‌లైన్లు, సీసీరోడ్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో పనులను జరిపేందుకు అంగీకరించారు.

● అంతంపేట గ్రామానికి చెందిన పప్పు మమత వికలాంగుల పింఛన్ అందజేయాలంటూ ఆర్డీవోకు కోరగా పింఛన్ అందేలా చూడాలని తహసీల్దార్‌కు సూచించారు.



మిషన్ భగీరథ పనులను అడ్డుకుంటున్న కాలనీవాసులు

గ్రామాల అభివృద్ధే టీఆర్ఎస్ ధ్యేయం: ఎమ్మెల్యే



కిష్టాపురంలో పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

మునుగోడు రూరల్, జనవరి5: గ్రామాల అభివృద్ధే టీఆర్ఎస్ లక్ష్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కిష్టాపురం, ఇప్పర్తి గ్రామాలలో కిష్టాపురం ఎంపీటీసీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కదిర లింగయ్యకు ఓటు వేసి గెలిపించి, గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలన్నారు.

టీఆర్ఎస్‌లో చేరికలు

మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన వార్డు మెంబరు లక్ష్మయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షబ్బీర్‌తో పాటు మరో 10మంది కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీలో గ్రామ సర్పంచ్ ఆకుల వెంకన్న ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొడ్డు నర్సింహ్మా, భవనం శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బండారు పురుషోత్తంరెడ్డి, దాడి శ్రీనివాస్‌రెడ్డి, బోయ గాలయ్య, కొత్త శంకర్, చీమల రాజు, మునుకుంట్ల మల్లయ్య, యాదయ్య పాల్గొన్నారు.

మునుగోడు రూరల్, జనవరి5: కిష్టాపురం ఎంపీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని గెలిపించాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జక్కలి అయిలయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మునగాల వెంటేశ్వర్‌రావులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఇప్పర్తి గ్రామంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో మండల అధ్యక్షుడు జిట్టగోని యాదయ్య, మాజీ సర్పంచ్ ఉస్సేన్, ఎంపీటీసీ అభ్యర్థి భిక్షం పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకు నిధులు మంజూరుపై హర్షం

చండూరు, జనవరి2: చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ డి.రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే సూచన మేరకు భవన నిర్మాణానికి సంబంధించిన ఎస్టిమేషన్‌లను ప్రభుత్వానికి పంపించామన్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి సహకారంతో రూ.3 కోట్లను మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో వైస్ ప్రిన్స్‌పాల్ బి.వెంకటేశం, సిబ్బంది చైతన్య సుధా, ఆరిసా, సైదులు, వెంకటయ్య, సునిల్, శైలజ, పూర్వ విద్యార్థులు రావిరాల అశోక్, దోటి చంద్రశేఖర్, అద్దంకి శ్రీను, కొలుగూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

మునుగోడు, జనవరి5: తహసిల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం డీసీసీ కార్యదర్శి వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. నకిలీ భూమి పాసుపుస్తకాలు తయారు చేసి బ్యాంకు నుంచి రుణం పొందిన మండలంలోని చల్మెడ గ్రాం రేషన్ డీలరుపై అధికారులు చర్యలు తీసుకోవడాన్ని నిరసిస్తూ తాము ఈ ఆందోలనే చేపట్టినట్టు ఆయన తెలిపారు. ఈ మేరకు నాయబ్ తహసిల్దార్ శ్రీనివాస్‌కు ఫిర్యాదు అందజేశారు.

కార్యక్ర మంలో యువజన కాంగ్రెస్ నాయకులు బీసం విజయ్‌కుమార్, జంగిలి నాగరాజు, కొంక శంకర్, భూతరాజు సత్తయ్య, దోటి మహేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



కూరగాయలు

కిలోకు

మునుగోడు : దోస రూ.25, బెండ 40, కాకర 30, బీర 60, ఆలుగడ్డ 20, దొండ 30, వంకాయ 20, గోకరకాయ 60, చిక్కుడు 60, టమాట 10, పచ్చిమిర్చి 30, క్యాబేజీ 10, క్యారెట్ 50, బీట్‌రూట్ 60, బీన్స్ 75, కీరా 30, మునగ 90

గ్యాస్ సమాచారం

మునుగోడు

విజయలక్ష్మి భారత్ గ్యాస్ ఏజెన్సీలో బుక్ చేసుకున్న మూడు రోజుల్లో గ్యాస్ వస్తుంది. ఆన్ లైన్ ఫోన్ నెంబర్ 08681 237858, 94401 56789

నకిరేకల్

నల్లబ్యాడ్జీలతో వీఆర్‌ఏల నిరసన

నార్కట్‌పల్లి, జనవరి 5: కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలో వీఆర్‌ఏ సాయిలును ఇసుక మాఫియా టిప్పర్‌లతో తొక్కించి చంపించడాన్ని నిరసిస్తూ శుక్రవారం మండలానికి చెందిన వీఆర్‌ఏలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో లింగస్వామి, జాని, దర్శ రవి, సంధ్య, కృష్ణవేణి, అశోక్, ఎల్లయ్య, కల్యాణి, అవంతి, కల్పన, వెంకయ్యలు పాల్గొన్నారు.



సంక్షిప్తం

బాలల కవి సమ్మేళనం

కట్టంగూరు, జనవరి 5: సావిత్రి బాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకుని మండలంలోని చెర్వుఅన్నారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలల కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు యోగేంద్రనాథ్, ఉపాధ్యాయులు వనం లక్ష్మీపతి, భానుశ్రీ, మేకల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

నార్కట్‌పల్లి, జనవరి 5: నార్కట్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గోపలాయపల్లిలో క్రికెట్ క్రీడాకారుడు చాగంటి గణేశ్ స్మారక జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి ప్రారంభించారు. మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ అచ్చాలు, ఎంపీటీసీ ముత్యాలు, ముత్తయ్య, రాంమల్లేశ్, నరేశ్, బొబ్బలి దేవేందర్, కార్యదర్శి యాదయ్యలు ఉన్నారు.

కుమ్మర సంఘం మండల కమిటీ




నిమ్మనగోటి వెంకన్న, రాధారపు రమేష్

నార్కట్‌పల్లి, జనవరి 5: నార్కట్‌పల్లిలో శుక్రవారం జరిగిన సమావేశంలో కుమ్మర సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శావల్లికి చెందిన నిమ్మనగోటి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా నార్కట్‌పల్లికి చెందిన రాధారపు రమేశ్‌లను ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు రాదారపు భిక్షపతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, రమేశ్‌లు ఉన్నారు.

చెక్కు పంపిణీ

నకిరేకల్, జనవరి 5: మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన నాయీ బ్రాహ్మణ సేవా సంఘానికి రాష్ట్ర నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ నుంచి మంజూరైన రూ.22 లక్షల చెక్కును నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు నేలపట్ల రమేష్ శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చింతకుంట్ల చంద్రం, మామి డాల లింగయ్య, నాగెల్లి మధు, నేలపట్ల సతీష్, నేలపట్ల సత్తయ్య, సైదులు, అంజయ్య, శేఖర్, సైదులు, చంద్రయ్య, యాదగిరిలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

కట్టంగూరు, జనవరి 5: మండలంలోని అయిటిపాముల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం టీఆర్‌ఎస్వీ నాయకులు మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. మెనూ సక్రమంగా పాటించటం లేదని విద్యార్థులు, నాయకులకు తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని టీఆర్‌ఎస్వీ మండల ఇన్‌చార్జి మన్నెం మణి యాదవ్ తెలిపారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

నకిరేకల్, జనవరి 5: విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఈనెల 9 వ తేదీ నుంచి నకిరేకల్ రైజింగ్ స్టార్స్ ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి ఇంటర్ స్కూల్ ఛాంపియన్‌షిప్ పోస్టర్‌ను శుక్రవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో రైజింగ్ స్టార్స్ అధ్యక్షుడు నడికుడి హేమంత్, పల్‌రెడ్డి నర్సింహారెడ్డి, కొండ వెంకన్న, తోటకూరి వంశీ, మిర్యాల రేవంత్, కొండ రాహుల్, ఏలె బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా స్థాయి ఇంటర్ స్కూల్ ఛాంపియన్ షిప్ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

పేదలకు వరం కల్యాణ లక్ష్మి..

పేదలకు వరమైన కల్యాణలక్ష్మి పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని గోరెంకలపల్లి గ్రామానికి చెందిన వలిశెట్టి రామలక్ష్మమ్మ, చెట్టిపల్లి యల్లమ్మ, సుగుణమ్మ, బిక్షమమ్మ, యల్లమ్మలకు కల్యాణలక్ష్మి చెక్కులను శుక్రవారం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్‌రెడ్డి నర్సింహారెడ్డి, గాదగోని కొండయ్య, నర్సింగ్ శ్రీను, సర్పంచ్ వెంకటమ్మ కృష్ణయ్య, వెంకటమ్మ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం..

నకిరేకల్ గ్రామపంచాయతీ పరిధిలోని 4వ వార్డుకు చెందిన కొండ నర్సమ్మ (60), 20వ వార్డుకు చెందిన సీత లింగయ్య (45) అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్యే వీరేశం శుక్రవారం మృతుల కుటుంబాలను పరామర్శించారు. దహన సంస్కారాల కోసం రూ.5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

నకిరేకల్, జనవరి 5: మార్గశిర పురస్కరించుకుని శుక్రవారంపట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆడాళ్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు, టీటీడీ వారిచేనియమించబడిన కైరంకొండ వెంకటేశ్వర్లుచే తిరుప్పావై ప్రవచనం నిర్వహించారు. కార్యక్రమంలో కందగట్ల పరమేశ్వరి, వీర్లపాటి సత్య, బ్రహ్మదేవర శోభ, కోటగిరి పద్మ పాల్గొన్నారు.

పరిశుభ్రతతో వ్యాధులు దూరం

శాలిగౌరారం, జనవరి 5: గ్రామాల్లో పరిశుభ్రతతో అంటువ్యాధులు దూరంగా ఉంటాయని చిత్తలూరు సర్పంచ్ బొమ్మగాని రవి అన్నారు. చిత్తలూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామజ్యోతి కమిటీ సభ్యులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. ప్రతిఒక్కరూ పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో హరీశ్‌కుమార్, ఎంపీటీసీ కరుణ, గ్రామ కార్యదర్శి విష్ణుమూర్తి, టీవోటీలు శ్రీనివాసులు, వెంకన్న, హెచ్ఎంలు మారయ్య, ప్రభాకర్‌రెడ్డిలు ఉన్నారు.

డివిజన్ లో 35 వేల ఎకరాలు వివాదాస్పదం: ఆర్డీవో

నార్కట్‌పల్లి, జనవరి 5: నల్లగొండ రెవెన్యూ డివిజన్ పరిధిలో భూరికార్డుల నవీకరణను పూర్తిచేసినట్లు ఆర్డీవో వెంకటాచారి తెలిపారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. డివిజన్ వ్యాప్తంగా 5,70,889 ఎకరాల భూమి ఉండగా 5,35,681 ఎకరాల్లోని భూమి సరైనదేనని గు ర్తించి పార్ట్-ఏలో చేర్చామన్నారు. వివాదాస్పదంగా ఉన్న 35,028 ఎకరాలను పార్ట్-బీలో చేర్చామన్నారు. 3425 ఎకరాల అసైన్డ్ భూమి అన్యాక్రాంతమైందని నవీకరణలో గుర్తించామని, దీనిని చట్టపరంగా స్వాధీనం చేసుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. డివిజన్ లో 309.36 ఎకరాల ఎండోమెంట్ భూమి ఉండగా 53.15 ఎకరాలబీజుకు ఇచ్చారని, 50.09 ఎకరాలు అర్చకుల ఇనాం ఖాతాలో ఉన్నాయన్నారు. చెర్వుగట్టుతో పాటు వాడిజాల వేణుగోపాలస్వామి దేవస్థానాలకు చెందిన అన్యాక్రాంతమైన భూమి స్వాధీనానికి ఆధారాల కోసం అన్వేషిస్తున్నామన్నారు. నార్కట్‌పల్లి మండలంలో 56,969 ఎకరాలు ఉండగా 55,769 ఎకరాల భూమిని నవీకరించామన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ విజయలక్ష్మీ పాల్గొన్నారు.

రైతులకు హెల్త్ కార్డులివ్వాలి

నార్కట్‌పల్లి, జనవరి 5: ప్రభుత్వం రైతులకు హెల్త్‌కార్డులు ఇవ్వాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చికిలం మెట్ల అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం నార్కట్‌పల్లిలో జరిగిన కిసాన్ మోర్చా మండల కమిటీ సమావేశంలో మాట్లాడారు. ఆత్మహత్యలకు పాల్పడిన రైతుల కుటుంబానికి రూ.15 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యెడల పురుషోత్తంరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు లింగాల వీరయ్య, వంగాల నర్సింహారెడ్డిలు పాల్గొన్నారు.

8న నకిరేకల్‌కు పాదయాత్ర

నకిరేకల్, జనవరి 5: దళిత శక్తి ప్రోగ్రామ్ ఆధ్వర్యంలో వనపర్తి నుంచి వరంగల్ వరకు 5వేల కిలోమీటర్ల మేర విశారద న్ మహరాజ్ నిర్వహించే మహాకాలినడక ఈనెల 8వ తేదీన నకిరేకల్‌కు చేరుకుంటున్న సందర్భంగా స్థానిక జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో సాయంత్రం 4 గంటలకు స్వాగత సభ నిర్వహిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ సైదులు మహరాజ్, సర్కిల్ కన్వీనర్ వెంకట్ మహరాజ్ తెలిపారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం స్వాగత సభ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సైదులు, శంకర్, యాదగిరి, రవి పాల్గొన్నారు.

చెర్వుగట్టు మెట్లపై విద్యుత్ స్తంభం ఏర్పాటు



ఏర్పాటు చేసిన స్తంభం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నార్కట్‌పల్లి, జనవరి 5: చెర్వుగట్టు మెట్ల మీద చీకటి దే ఎత్తులో విద్యుత్ దీ గలు ప్రమాదకరంగా పొంచి ఉన్న వైనంపై 'ఆంధ్రజ్యోతి' మినీలో వచ్చిన వార్తకు స్పందించిన అధికారులు స్తంభం ఏర్పాటు చేశారు. కథనంపై స్పందించిన ధర్మకర్తల మండలి ఛైర్మన్ నల్ల వెంకన్న దేవస్థాన అధికారులు, సహ ధర్మకర్తలతో కలిసి ఐదు రోజుల కిందట పరిశీలించారు. విద్యుత్‌శాఖ వారిచే కొత్త స్తంభం ఏర్పాటు చేయించారు. ప్రమాద నివారణకు అధికారులు చర్యలు తీసుకోవడంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మందకృష్ణను విడుదల చేయాలి: ఎంఎస్ఎఫ్

శాలిగౌరారం, జనవరి 5: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బోడ సునీల్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొప్పుల కిరణ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలకు ప్రశ్నించే హక్కు లేకుండా చేస్తున్నారన్నారు. నిరసన తెలుపుతున్న మందకృష్ణను అరెస్టు చేయడం అప్రజాస్వామ్యమన్నారు. వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో పెట్టే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

కట్టంగూరు: మంద కృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో కట్టంగూరులో శుక్రవారం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ప్రసన్నరాజు, సైదులు, బుడిగె శ్రీనివాస్, పెరిక ప్రభాకర్, రెడ్డిపల్లి స్వామి, నాగరాజు, దశరథ, మేడి విజయ్, మనోహర్, విద్యాసాగర్, కృష్ణ, రామస్వామి పాల్గొన్నారు.

టీమాస్ మండల కమిటీ

కేతేపల్లి, జనవరి 5: తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక(టీమాస్) కేతేపల్లి మండల కమిటీ కన్వీనర్‌గా చింతపల్లి లూర్ధుమారయ్య ఎన్నికయ్యారు. గురువారం కేతేపల్లిలో నిర్వహించిన టీమాస్ మండల సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ కన్వీనర్‌గా లూర్దుమారయ్య, చైర్మన్‌గా వి.జానకిరాములు ఎంపికయ్యారు.

సావిత్రిబాయి పూలే జయంతి

కట్టంగూరు జనవరి 5: కట్టంగూరులోని కస్తూర్బా పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడిగా స్వామిగౌడ్

చిట్యాల, జనవరి 5: టీడీపీతోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమని తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు అర్రూరి సత్తయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని ఏపూర్‌లో జరిగిన గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ గ్రామశాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అయితగోని స్వామి గౌడ్, ఉపాధ్యక్షులుగా పాలెం సత్తయ్య, బాతరాజు వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా గోపగోని శంకరయ్యగౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా గుమ్మి చరణ్‌కుమార్‌రెడ్డి, క్రీడా కార్యదర్శిగా ఎనమల్ల నవీన్ , కోశాధికారిగా బొక్క మనోజ్‌లు ఎన్నికయ్యారు.

చెక్కు అందజేత

శాలిగౌరారం, జనవరి 5: మండలంలోని అంబారిపేట గ్రామంలో పాల ఉత్పత్తిదారుడు చిర్రబోయిన మల్లయ్య మృతి చెందడంతో ఆయన కుటుంబానికి మదర్ డెయిరీ నుంచి మంజూరైన రూ.5 వేల చెక్కును మృతుడి భార్య చంద్రమ్మకు పాల సంఘం చైర్మన్ గుత్తా లింగారెడ్డి అందజేశారు.

ట్రస్మా జిల్లా స్థాయి సదస్సు రేపు

నార్కట్‌పల్లి, జనవరి 5: ట్రస్మా ఆధ్వర్యంలో ఈనెల 7న నల్లగొండలోని ఏచూరి గార్డెన్స్‌లో నిర్వహించే జిల్లా స్థాయి విద్యా సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం నార్కట్‌పల్లిలో ఆవిష్కరించారు.

'ఆదిగల చరిత్ర తెలుసుకోవాలి'

చిట్యాల: మహా ఆదిగలు తమ పూర్వీకులైన జాంబవ రాజుల చరిత్ర తెలుసుకోవాలని గురు విశారదన్ మహరాజ్ కోరారు. దళిత శక్తి కార్యక్రమం ద్వారా ఆయన చేపట్టిన పాదయాత్ర శుక్రవారం చిట్యాలకు చేరుకుంది. ఈ సందర్భంగా మాట్లాడారు. మహాఆదిగలు జ్ఞానాన్ని పెంపొందించుకుని ఆదర్శ జీవితాన్ని అలవర్చుకుని తమలోని జీఆత్మన్యూనతను తొలగించుకోవాలని కోరారు. ఈ దేశాన్ని పాలించిన మొదటి పాలకులు మహా ఆదిగలేనన్నారు. ఈ కార్యక్రమంలో యాత్ర సమన్వయకర్త దుర్గాప్రసాద్ మహరాజ్, శ్రీనివాస్ మహరాజ్, గ్యార నరేష్ మహరాజ్, సైదులు, శేఖర్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

నాగార్జునసాగర్


మాట్లాడుతున్న శ్రీనివాస్

కృష్ణమాదిగ అరెస్టు అప్రజాస్వామికం

నిడమనూరు, జనవరి 5 : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అరెస్టు అప్రజాస్వామికమని తెలంగాణ విద్యావంతుల వేదిక నియోజకవర్గ కన్వీనర్ కంచి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో స్థానిక సర్పంచ్ రుద్రాక్షి ముత్తయ్య, వైసీపీ నాయకుడు చేగొండి రవి, జువ్వి రాజు, ముదిగొండ నాగయ్య పాల్గొన్నారు.

సంక్షిప్తం


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పూసల కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలి

హాలియా, జనవరి 5 : పూసల కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని టీపీఎస్ జిల్లా అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హాలియా వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన జనరల్‌బాడీ సమావేశంలో మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన పూసల కులస్థులు సంచార జీవితంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మండల గౌరవ అధ్యక్షుడు పొదిల కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పసుపులేటి అంజిబాబు, పొదిల సైదులు, పొదిలి రాములు, శేఖర్, గోవిందు, ఆంజనేయులు, కోటేశ్వర్‌రావు, రామయ్య, రాంమూర్తి, శ్రీను, పొదిల శ్రీను, సైదులు, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, సైదులు, రమణయ్య, రమణా, యశోద, నాగమణి పాల్గొన్నారు.

టీమాస్ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

తిరుమలగిరి(సాగర్), జనవరి 5 : సామాజిక న్యాయమే ధ్యేయంగావివిధ ప్రజా సంఘాలతో ఏర్పాటు చేసిన టీమాస్ మండల ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని అఖిల భారత బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంగోతు భగవాన్ నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం రంగుండ్ల గ్రామంలో నిర్వహించిన టీమాస్ సన్నాహక సమావేశంలో కరపత్రాలను విడుదల చేసి అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో టీమాస్ జిల్లా నాయకులు కొర్ర శంకర్‌నాయక్, సర్పంచ్ జటావత్ లాలునాయక్, ఎంపీటీసీ సపావట్ హచ్చునాయక్, మండల మైనార్టీ నాయకులు షేక్ రహీం, దేపావత్ శివాజీనాయక్, అంగోతు మంగ్తానాయక్, షేక్ సిద్దావళి, రమేష్‌నాయక్ పాల్గొన్నారు.

ఆడ పిల్లలతోనే భవిష్యత్

గుర్రంపోడు, జనవరి 5 : ఆడ పిల్లలతోనే భవిష్యత్ రక్షణగా నిలుస్తాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల అన్నారు. శుక్రవారం గుర్రంపోడు మండలం కాలువపల్లి గ్రామంలో మన ఇంటి లక్ష్మీ సమావేశం నిర్వహించారు. మన ఇంటి లక్ష్మీ గ్రామ కమిటీలతో ఆడ పిల్లలకు రక్షణ ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్‌రెడ్డి, అంగన్ వాడీ టీచర్లు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

గుంతలమయంగా ప్రధాన రహదారి

నిడమనూరు, జనవరి 5 : నిడమనూరు - మిర్యాలగూడ ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. రహదారిపై పలుచోట్ల ఏర్పడిన గుంతలు వాహనదారులు, పాదచారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. నిడమనూరు నుంచి మిర్యాలగూడ వెళ్లే ప్రహదారి నిత్యం ఎంతో రద్దీగా ఉంటుంది. వాహనాల రద్దీ కారణంగా రోడ్డు ధ్వంసం కావడమే కాకుండా అనేకచోట్ల పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఈ గుంతలతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. రోడ్డుపై పలుచోట్ల సుమారు అడుగులోతు మేరకు గుంతలు ఏర్పడినప్పటికీ సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు. కనీసం గుంతలు పూడ్చేందుకు చర్యలు తీసుకోవడం లేదు. రోడ్డుపై ఏర్పడిన గుంతల వద్ద వాహనదారులు ఏమాత్రం ఆదమరచి ప్రయాణం చేస్తే ఇక అంతే సంగతులు. నిడమనూరు నుంచి వేంపాడ్, ఆముదాల మిల్లు, బొక్కమంతలపహాడ్, ముకుందాపురం మీదుగా వెళ్లే ఈ రహదారి గుంతలమయంగా మారినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. రహదారుల మరమ్మతులు సక్రమంగా చేయడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కనీసం ప్యాచ్‌వర్క్ కూడా చేయడంలేదని వాహనదారులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకుని దెబ్బతిన్న ప్రధాన రహదారికి తక్షణమే మరమ్మతులు చేయించి, గుంతలు పూడ్చి ప్రమాదాలు నివారించాలని ప్రజలు కోరుతున్నారు.



నిడమనూరులో రోడ్డుపై ఏర్పడిన గుంతలు

రహదారిని మెరుగుపర్చాలి



నిడమనూరు నుంచి మిర్యాలగూడ వెళ్లే ప్రధాన రహదారి అనేక చోట్ల దెబ్బతింది. రహదారిని మెరుగుపర్చి ప్రమాదాలు నివారించేందుకు అధికారులు సత్వరమే తగిన చర్యలు తీసుకోవాలి.

- గాయకవాడ లక్ష్మీనారాయణ

ఉత్పత్తి రంగంలో మేము.. పాలకవర్గంలో మీరా..


సమావేశంలో మాట్లాడుతున్న నారి అయిలయ్య

హాలియా, జనవరి 5 : సమాజంలో సబ్బండ కులాల ప్రజలు ఉత్పత్తి సృష్టించి సమాజాభివృద్ధి చేస్తుంటే పాలకవర్గంలో ఆధిపత్య వర్గాలు ఉండి నాటినుంచి నేటి వరకు అణచివేతకు గురిచేస్తున్నారని టీ-మాస్ జిల్లా కన్వీనర్ నారి అయిలయ్య అన్నారు. శుక్రవారం హాలియా మార్కెట్ యార్డులో నిర్వహించిన అనుముల మండల టీ-మాస్ ఆవిర్భావ సభకు హాజరై మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఎస్సీఎస్టీబీసీ మైనార్టీలను ఓట్ల యంత్రాలుగా వాడుకుని వారి సంక్షేమాన్ని విస్మరించారన్నారు. కేంద్రం మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తెచ్చి కులమతాల చిచ్చుపెట్టి ఆహార అలవాట్లపై ఆంక్షలు విధిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నీళ్లు, నిధులు, నియామకాలకోసం పనిచేస్తుందని నేడు గడిళ్ల దొరపాలన కొనసాగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ లో రూల్స్, బీసీ మైనార్టీ ఉప ప్రణాళికను ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో టీ-మాస్ స్టీరింగ్ కమిటీ సభ్యులు జవ్వాజి వెంకటేశ్వర్లు, పొదిల శ్రీను, నాయకులు చెరుపల్లి ముత్యాలు, కిలారి కృష్ణ, జినకల ప్రసాద్, మజార్, కొంగరి రవి, నామ లింగయ్య, పొదిల వెంకన్న, గడ్డం రమణయ్య, అన్నెబోయిన వెంకటయ్య, నామ సత్యనారాయణ, వెంకన్న, ధనమ్మ, పేర్ల బాలు, వెంకన్న, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

'నిర్దేశిత లక్ష్యాన్ని సకాలంలో పూర్తిచేయాలి'

» లీడ్ బ్యాంక్ మేనేజర్ డి.సూర్యం

పెద్దవూర : బ్యాంకర్లు ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ డి.సూర్యం అన్నారు. శుక్రవారం ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే జేఎల్ఎంబీసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా ఖరీఫ్ సీజన్‌లో రుణాలు రూ.1544కోట్లు లక్ష్యం కాగా, రూ.1361కోట్ల రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. రబీలో రూ.865కోట్ల లక్ష్యం కాగా, డిసెంబర్ నాటికి రూ.451కోట్లు రుణాలు మంజూరుచేయడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలను లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రుణాలు మంజూరు ఏవిధంగా ఉంటుందో అదే క్రమంలో రికవరీ కూడా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. డిపాజిట్స్‌కు ఎట్టి పరిస్థితిలో రుణాలు ఇవ్వరాదన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలకనుగుణంగా అన్ని బ్యాంకుల్లో ఆసరా పింఛన్ల కోసం జీరో ఖాతా ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ కోఆర్డినేటర్ శ్రీనివాస్, డీఆర్‌డీఏ డీపీఎం రామలింగం, స్థానిక ఎంపీడీవో ఎండీ. రఫీఖున్నీసా, హాలియా త్రిపురారం, నిడమనూరు మండలాల బ్యాంక్ మేనేజర్లు, మండల అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సూర్యం

ఉప ఎన్నికలో టీడీపీ విజయానికి కృషి చేయాలి

నిడమనూరు, జనవరి 5 : ఎంపీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ విజయానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కడారి అంజయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎర్రబెల్లి గ్రామంలో జరిగిన టీడీపీ, బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంపీటీసీ ఉప ఎన్నికలో పార్టీ అభ్యర్థి గెలుపుకోసం ఉభయ పార్టీల కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకుడు ఇరిగినేని అంజయ్య, మండల అధ్యక్షుడు కోమటి వెంకన్న, పార్టీ అభ్యర్థి పులుసు రామలింగయ్య, ఐతరాజు సైదయ్య, మంద తిరుపతయ్య, నారాయణ, కృష్ణారెడ్డి, సైదులు, మారయ్య, సతీష్, బిక్షంరెడ్డి, బీజేపీ నాయకులు శ్రీధర్‌రెడ్డి, కందుల సైదమ్మ పాల్గొన్నారు.

వరదకాలువ, ఏఎమ్మార్పీ నీటితో చెరువులు నింపాలి

పెద్దవూర, జనవరి 5 : వరద కాలువ, ఏఎమ్మార్పీనీటితో చెరువులు, కుంటలను నింపి రైతుల పంటలు కాపాడాల్సిందిగా సీపీఎం జిల్లా నాయకుడు కూన్‌రెడ్డి నాగిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ నోటి దగ్గరకు వచ్చిన మిర్చి, పత్తి, వేరుశనగ పంటలకు కాల్వలు, చెరువుల ద్వారా నీటిని విడుదల చేయాలని కోరారు. ఖరీఫ్‌లో వరి పంట పూర్తిగా దోమపోటుకు గురై నష్టాల ఊబిలో కూరుకున్న రైతాంగానికి రబీలోనైనా నీటి విడుదల చేసి ఆదుకోవాలన్నారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు దుబ్బ రామచంద్రయ్య, రైతు సంఘం నాయకుడు కత్తి శ్రీనివాస్‌రెడ్డి, అవుతా సైదయ్య తదితరులున్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి

తిరుమలగిరి(సాగర్), జనవరి 5 : ఈ సీజన్ లో పశువులకు సోకే గాలికుంటు వ్యాధినివారణకు రైతులు తప్పనిసరిగా టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ నాగార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చక్కోలంతండా, ఎల్లాపురం, ఎల్లాపురం తండా గ్రామాల్లోని 180మంది రైతులకు సంబంధించిన సుమారు 800పశువులకు, గేదెలకు గాలికుంటు టీకాలను వేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో లైవ్‌స్టాక్ అధికారి జివెంకటనర్సు, సి.హెచ్. శ్రీనివాస్, లక్ష్మయ్య, గోపాలమిత్ర, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఎమ్మార్పీఎస్ శిక్షణ తరగతులు

నాగార్జునసాగర్, జనవరి 5 : నేటి నుంచి 2రోజుల పాటు సాగర్ హిల్‌కాలనీ విజయవిహార్ అతిథిగృహంలో 2తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎంఆర్‌పీఎస్ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎంఆర్‌పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు లింగాలు పెద్దులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్గీకరణ, మాదిగలకు డప్పుకు చెప్పుకు రూ.2వేల పింఛన్ అందించడం అనే అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు ఆదాసు విక్రం, కిశోర్, శ్యాం, క్రాంతి కుమార్, ప్రభు తదితరులు ఉన్నారు.

మార్కెట్ ధరలు

కిలో రూ. టమాట: రూ.10, వంకాయ: 25, పచ్చిమిర్చి 60, బెండకాయ 30, దొండకాయ, 25, దోసకాయ 25, గోకర 50 ఆలుగడ్డ 30, చామగడ్డ 40 ఉల్లిగడ్డ 60, కీరా 60, క్యారెట్60, బీట్‌రూట్ 60.

గ్యాస్ సమాచారం

వివేకానంద గ్యాస్ఏజెన్సీ
ఫోన్ నెంబర్: 08680 278999
డిసెంబరు 25వ తేదీ వరకు బుక్ చేసుకున్న వారికి సరఫరా చేస్తారు.

సినిమాలు

అచ్చిరెడ్డి: ఎస్‌పీవై

- హాలియా

'బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి'

కొండమల్లేపల్లి, జనవరి 5: బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలని మహిత స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ నేనావత్ మోతిలాల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బాలల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. బాల కార్మికులను తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా పాఠశాలలో చేర్పిస్తున్నామని ఆయన తెలిపారు. సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీన్యానాయక్, ఎస్ఎంసీ చైర్మన్ రజిత వెంకన్న, ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, చారి, అంగన్ వాడీ వర్కర్లు, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

భూ నిర్వాసితులందరికీ పరిహారం: ఎమ్మెల్యే

దేవరకొండ, జనవరి 5: డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న నిర్వాసితులందరికీ పరిహారం అందజేస్తామని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ ఆర్డీవో కార్యాలయంలో చింతపల్లి, నసర్లపల్లి గ్రామ పరిధిలో భూములు కోల్పోయిన 74 మంది రైతులకు రూ.4.24 కోట్లు పరిహారం చెక్కులను అందజేశారు. చింతపల్లి ప్రాజెక్టు పరిధిలో 80 ఎకరాలకు సంబంధించిన చెక్కులను అందజేశామని, మరో 320 ఎకరాలకుగాను భూ పరిహారం త్వరలో అందించనున్నట్లు ఆయన తెలిపారు. నూతనంగా ఎకరాకు రూ.5.15 లక్షల పరిహారం అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు ఎస్ఈ వెంకటేశం, ఎస్‌డీసీ జగన్నాథరావు, ఆర్డీవో లింగ్యానాయక్, ఈఈ రమేష్, తహసీల్దార్ దేవదాస్, అధికారులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

డిండి: మండలంలోని 34 మంది లబ్ధిదారులకు శుక్రవారం ఎమ్మెల్యే రవీంద్రకుమార్ కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల పెళ్లి భారం కావొద్దని భావించిన సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. దేశంలో ఇలాంటి పథకాలు తీసుకువచ్చిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేకూరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ వీరకారి నాగమ్మ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌గౌడ్, ప్రజా ప్రతినిధులు రాణమ్మ, ఇద్దమ్మ, లక్ష్మమ్మ, మంజుల, శాంత, అలివేలు, భారతమ్మ, రామస్వామి, తిరుపతయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండలో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్ర

సంక్షిప్తం

విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

డిండి, జనవరి 5: స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని భారతీయ విద్యార్థి సేనా ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లోని పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. అత్యధిక మార్కులు సాధించిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్నట్లు నిర్వాహకులు సింకారు శివాజీ తెలిపారు. కార్యక్రమంలో మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ రమణరావు, కరుణాకర్‌రెడ్డి, నాయకులు వినోద, మారుతి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నేరేడుగొమ్ము, జనవరి 5: మండల కేంద్రంలోశుక్రవారం పీఆర్‌టీయూ 2018 క్యాలెండర్‌ను ఎంఈవో సామ్యానాయక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీపాపానాయక్, ఎంపీటీసీ గిరియాదగిరి, జి.వెంకటయ్య, సర్పంచ్ పరశురాం, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, మల్లేశ్వర్‌నాయక్, సైదులు, కృష్ణయ్య, రఘువీర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

నేరేడుగొమ్ము: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాల విద్యార్థులకు ఎంఈవో సామ్యానాయక్ శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి తీవ్రంగా ఉండడంతో ప్రభుత్వం అందజేస్తున్న దుప్పట్లను విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీపాపానాయక్, ఎంపీటీసీ గిరి యాదగిరి, సర్పంచ్ పశురాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెంచు మహిళా సమ్మెఖ్య మండల కమిటీ ఎన్నిక



నేరేడుగొమ్ము, జనవరి 5: నేరేడుగొమ్ము, చందంపేట మండలాల చెంచు మహిళా సమ్మెఖ్య నూతన కమిటీని ఎన్నిక చేసినట్లు ఎన్ ఆర్‌ఈజీఎస్ చెంచు ప్రత్యేక ప్రతినిధి జయరాజు శుక్రవారం తెలిపారు. జయరాజు మాట్లాడుతూ ప్రధమంగా చెంచు మహిళ సమ్మెఖ్య కమిటీ నిర్వహిస్తున్నామని కమిటీల ద్వారానే చెంచులకు అభివృద్ధి ఫలాలు అందజేస్తామని తెలిపారు. రెండు మండలాల చెంచు మహిళ సమ్మెఖ్య కమిటీ అధ్యక్షురాలిగా జల్లా భయమ్మ, ప్రధాన కార్యదర్శి నల్లవేతుల జంగమ్మ, కోశాధికారిగా జల్లా పాపమ్మలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఏపీడీ వెంకన్న, ఏపీవో శ్రీనివాసులు, వెంకటయ్య పాల్గొన్నారు.

రాజకీయాల్లో వ్యక్తిగత దూషణ పెరిగింది

● *పాల్వాయి స్రవంతిరెడ్డి*

డిండి, జనవరి 5: రాజకీయాల్లో వ్యక్తిగత దూషణ పెరిగిందని కాంగ్రెస్ జాతీయ కమిటీ సభ్యురాలు పాల్వాయి స్రవంతిరెడ్డి అన్నారు. శుక్రవారం డిండి నీటిపారుదల అతిథి గృహంలో విలేకరులతో ఆమె మాట్లాడారు. ఎదుటి వారిని ఎలేత్తి చూపితే ఎదుగుతామనే భావన నేటి రాజకీయ నాయకుల్లో నెలకొందని పేర్కొన్నారు. ప్రజలు కాంక్షించేది అభివృద్ధి అని అభివృద్ధి లేకుండా నాయకులను ప్రజలు ఆదరించే పరిస్థితిలేదన్నారు. మారుమూల తండాలకు నిధులు కేటాయించి అభివృద్ధి పరిచిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. రాజకీయ స్వాలబం కోసం గిరిజనులు, ఆదివాసీల మధ్య చిచ్చు రేపారని విమర్శించారు. ఇందిరాగాంధీ 1976లో గిరిజనులు, ఆదివాసీల వెనుకబాటును చూసి రిజర్వేషన్ సౌకర్యం కల్పించిందన్నారు. సమావేశంలోడీసీసీ ఉపాధ్యక్షులు కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మాల్ మాజీ మార్కెట్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మర్యాద రఘువీర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

'వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి'



దంత పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

చింతపల్లి, జనవరి 5: గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత దంత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ నట్వ అంజనమ్మ అన్నారు. మండల కేంద్రంలోని మాతృశ్రీ ఉన్నత పాఠశాలలో నార్కట్‌పల్లి కామినేని వైద్యుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాటాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కామినేని ఆసుపత్రి సిబ్బంది ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పాఠశాలకు చెందిన 150 మంది విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కామినేని ఆసుపత్రి ప్రొఫెసర్ డాక్టర్ ఒరుగంటి శ్రీనివాస్, వైద్యులు డాక్టర్ మనీష, నిఖిల, భగవతి, ఆమని, శిశిర, మైత్రి, పాఠశాల కరస్పాండెంట్ ప్రభాకరరెడ్డి, ప్రిన్సిపల్ ఎం.అజయ్ గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

కొండమల్లేపల్లి: దేవరకొండ లయన్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్ర వారం మండల కేంద్రంలోని ఎస్టీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులకు కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పరీక్షలు నిర్వహించి 16 మంది విద్యార్థునులకు కంటి అద్దాలు అందజేశారు. కార్యక్రమంలో లయన్ క్లబ్ జిల్లా సభ్యుడు చిలువేరు సత్యనారాయణ, మండల అధ్యక్షుడు సముద్రాల జగతయ్య, కార్యదర్శి బాలరాజు, గాజుల రాజేష్, పాఠశాల ప్రిన్సిపాల్ అనితారెడ్డి, పద్మ, వసంత, సంధ్యారాణి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'నీటి విడుదలకు ఎమ్మెల్యే కృషి మరువలేనిది'

చందంపేట, జనవరి 5: డిండి రిజర్వాయర్ నుంచి చందంపేట, నేరేడుగొమ్ము మండలాల్లోని చెరువులు, కుంటలు నింపేందుకు నీటి విడుదల కోసం ఎమ్మెల్యే రవీంద్రకుమార్ చేసిన కృషి మరువలేనిదని చందంపేట మాజీ ఎంపీపీ, టీఆర్ఎస్ నాయకుడు ముత్యాల సర్వయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది వర్షాలులేక తాగునీటి వనరులు ఎండిపోయి నీరు అందించే పరిస్థితి లేదన్నారు. ఈ సమయంలో ఎమ్మెల్యే ప్రభుత్వ అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేయించడం హర్షనీయమన్నారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ బోయపల్లి శ్రీనివాస్ గౌడ్ టీఆర్ఎస్ మండల నాయకులు మున్నయ్య యాదవ్, గన్నేబోయిన మల్లేష్, మల్లారెడ్డి, అనంతగిరి, ముత్యాల పరమేష్ యాదవ్, అన్నెపాక జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సర్వయ్య

'బహుజనులపై దాడులను అరికట్టాలి'

దేవరకొండ టౌన్, జనవరి 5: దేశవ్యాప్తంగా బహుజనులపై జరిగే దాడులను ప్రభుత్వం అరికట్టాలని ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం పూలే అంబేద్కర్ జాతర రథం దేవరకొండ పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. దేశంలో మనువాదం రాజ్యమేలుతుందని, రాజకీయంగా, సామాజికంగా బహుజనులను అణచివేస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 28న హైదరాబాద్‌లో నిర్వహించే సభకు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో చింతపల్లి సతీష్‌గౌడ్, నాగరాజు, ఆంజనేయులు, శ్రీకాంత్ , వెంకట్‌యాదవ్, అంజి, చింటు, వెంకటయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండలో ఆర్టీసీ కార్మికుల నిరసన

దేవరకొండ టౌన్, జనవరి 5: రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న రోడ్డుసేఫ్టీ బిల్లుకు వ్యతిరేకంగా శుక్రవారం దేవరకొండ బస్‌డిపో ఎదుట తెలంగాణ మజ్దూర్ ఆర్టీసీ కార్మికులు ఎర్ర రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసే బిల్లును ప్రభుత్వం విరమించుకోవాలని పలువురు కోరారు. మధ్యాహ్న భోజనం సమయంలో కార్మికులు గేటు ముందు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్టీసీ కార్మిక నాయకులు పున్న శ్రీనివాసులు, ఎంజె.ఖాన్, దీప్‌లాల్, దశరథ, రాజేందర్, బద్రయ్య, మిజాబొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్టీసీ కార్మికులు

విద్యారంగానికి నిధులు కేటాయించాలి: ఎస్ఎఫ్ఐ

కొండమల్లేపల్లి, జనవరి 5: తెలంగాణ ప్రభుత్వం విద్యారం గానికి నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రమావత్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సంజీవని బీఈడీ కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం విద్యార్థులు ప్రాణ త్యాగాలు చేసి తెలంగాణ సాధిస్తే, విద్యారంగానికి నిధులు కేటాయించకుండా గుళ్లు, గోపురాలు, బతుకమ్మ ఉత్సవాలకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. . కార్యక్రమంలో కేతావత్ పవన్ నాయక్, దేవదాసు, శంకర్, పవన్ పాల్గొన్నారు.

సమాచార హక్కు ప్రజా సేవా సమితి జిల్లా ఉపాధ్యక్షుడిగా మాతంగి

రామగిరి, జనవరి 5 : పట్టణంలోని సమాచార హక్కు ప్రజా సేవా సమితి కార్యాలయంలో శుక్రవారం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా పట్టణానికి చెందిన మాతంగి సంపూర్ణకుమార్, కోశాధికారిగా గండమల్ల శ్రీనివాస్, కార్యదర్శిగా గంజి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. అనంతరం సమితి జిల్లా అధ్యక్షుడు కొలుకులపల్లి సైదులు వీరికి నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ సంఘ నిబంధనల మేరకు పనిచేస్తూ సమాచార హక్కుపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామన్నారు. అదేవిధంగా తమ నియామకాలకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

వార్తలు



బీజేపీ కార్యాలయం ముట్టడి

రామగిరి, జనవరి 5 : పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం స్థానిక బీజేపీ జిల్లా కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఇన్‌చార్జి యాతాకుల రాజయ్యమాదిగ మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పెడతామని హామీనిచ్చి అధికారంలోకొచ్చి మూడేళ్లయినా వర్గీకరణ బిల్లు పెట్టకపోవడం దారుణమన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి మాట్లాడుతూ దీనిపై కేంద్రానికి లేఖ రాస్తామని హామీనిచ్చారు.



2019 ఎన్నికల్లో అధికారమే లక్ష్యం

తిప్పర్తి : 2019 సాధారణ ఎన్నికల్లో బీజేపీ అధికారమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్‌బాబా తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతానికి కృషి చేయాలన్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగురవేస్తామన్నారు.



సత్వర సేవలందించడమే లక్ష్యం

రామగిరి, జనవరి 5 : ఖాతాదారులకు సత్వర సేవలందించడమే తమ లక్ష్యమని యూకో బ్యాంకు మేనేజర్ ఎస్‌పీ.ప్రతాప్ మెహరన్ అన్నారు. బ్యాంకు 6వ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఏర్పడిన నాటి నుంచి దినదినాభివృద్ధి చెందుతుందన్నారు.

యువత నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

● రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ అమరేందర్‌రెడ్డి

నల్లగొండ విద్య, జనవరి 5 : యువత చదువుతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని రవీంద్రనగర్‌లో రెండ్రోజులుగా నిర్వహిస్తున్న యువ నాయకత్వ, వ్యక్తిత్వ వికాస యువజన చైతన్య శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశాభివృద్ధి యువత శక్తి సామర్థ్యాలపైనే ఆధారపడి ఉందని, అభివృద్ధి భారత్‌ను నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని సూచించారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎన్‌వైకె డీవైసీ ఎన్‌ఎన్‌జమనోరంజన్, డి.శేషగిరిరావు, శ్రీనివాస్ యోగా, గంజి రాజేందర్, రుద్రాక్షి నర్సింహ, సిరిగిరి సురేష్‌రెడ్డి, దాసరి సైదులు, ఆవుల రామన్నయాదవ్, హరికృష్ణ, నవీన్, ఎన్‌వైకే వలంటీర్ రెడ్డిపల్లి రమేష్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి

వీటీకాలనీ బస్టాప్ కౌంటర్‌ను పునరుద్ధరించాలి

నల్లగొండ విద్య, జనవరి 5 : పట్టణంలోని వీటీకాలనీలో గల ఆర్టీసీ నాన్‌స్టాప్ బస్ కౌంటర్‌ను తిరిగి పునరుద్ధరించాలని కోరుతూ యువజన సంఘాల సమితి, వార్డు కౌన్సిలర్ రావుల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం జేసీ సి.నారాయణ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా హైదరాబాద్‌కు వెళ్ళే ప్రయాణికులకు వీటీకాలనీలో ఉన్న బస్టాప్‌లో టికెట్లు ఇచ్చేందుకు ప్రత్యేకంగా టికెట్ కౌంటర్ ఏర్పాటు చేశారని, దీంతో ఎంతో మందికి ఉపయోగంగా ఉండేదన్నారు. ఇటీవల ఆర్టీసీ అధికారులు కౌంటర్‌ను ఎత్తి వేశారని, దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారులు కౌంటర్‌ను పునరుద్ధరించాలని కోరారు.

సమస్యల పరిష్కారానికే రైతు అధ్యయన యాత్రలు



అధ్యయన యాత్రలో మాట్లాడుతున్న పన్నాల గోపాల్‌రెడ్డి

నల్లగొండ విద్య, జనవరి 5 : గ్రామాల్లో రైతుల సమస్యలు అధ్యయనం చేసి పరిష్కరించేందుకే టీజేఏసీ ఆధ్వర్యంలో రైతు అధ్యయన యాత్రలు నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా కన్వీనర్ పన్నాల గోపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని అప్పాజిపేట గ్రామంలో యాత్రను ప్రారంభించి మాట్లాడారు. రైతు సమస్యలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి రాష్ట్రంలో తొలిసారి అధ్యయన యాత్రలను ప్రారంభించామన్నారు. ప్రత్యేక రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో రైతుల ఆత్మహత్యలు తగ్గకపోగా పెరిగాయని, వాటికి గల కారణాలు తెలుసుకునేందుకు ఈ అధ్యయన యాత్రల లక్ష్యమన్నారు. 24గంటల విద్యుత్ సరఫరా వద్దని రైతులు తమ దృష్టికి తెస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ కన్వీనర్ గద్దపాటి సురేందర్, ఎన్.బచ్చిరెడ్డి, దీరావత్ వీరానాయక్, అశోక్‌కుమార్, నర్సింహాచారి, నగేష్, అయోధ్య, బీవీ.చారి, గ్రామ సర్పంచ్ సైదులు పాల్గొన్నారు.



సావిత్రీబాయి పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలి

నల్లగొండ విద్య, జనవరి 5 : దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు ముందుకు సాగాలని ఎంఈవో నాగయ్య, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు బి.అరుణ కోరారు. సంఘం ఆధ్వర్యంలో ఎస్సెల్బీసీలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మహిళా ఉపాధ్యాయులకు శుక్రవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో మహిళా విద్యాభివృద్ధికి ఆమె చేసిన కృషి అనిర్వచనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వనజ, సంఘం నాయకులు జె.యాకయ్య, పోలె వెంకటయ్య, నాగిరెడ్డి, రవీందర్, పాల్గొన్నారు.

దేవాలయ కమిటీ భూమిలోనే ఆలయ నిర్మాణ పనులు

నల్లగొండ విద్య, జనవరి 5 : పాతబస్తీ పరిధిలోని హనుమాన్‌నగర్‌లో దేవాలయ కమిటీ భూమిలోనే హనుమాన్ దేవాలయ నిర్మాణ పనులు సాగుతున్నాయని పాతబస్తీ ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 50ఏళ్లుగా వివాదంలో ఉన్న దేవాలయ సమస్యను అప్పటి కలెక్టర్ పురుషోత్తం రెడ్డి, ఎస్పీ విజయ్‌కుమార్, ముస్లిం మత పెద్దలు మౌలానా హఫీజ్‌ఖాన్, కలీం, పాష, హిందూ మతపెద్దల సమక్షంలో సర్వే నంబర్ 701, 702లోని పట్టా భూమిని హనుమాన్‌నగర్ దేవాలయానికి ఇచ్చారన్నారు. 1.25ఎకరాల భూమిలో హరిజనులు 30గుంటలు ఆక్రమించారన్నారు. అనంతరం దేవాలయం పైన అరవింద, అరుంధతి పేరు మీద ఉన్న 698, 700 సర్వే నెంబరులో గల 1.24ఎకరాల భూమి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేశామన్నారు. ఈ భూమికి సంబంధించి హద్దులు నిర్ణయించి కడీలను పాతితే గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని, ఇందుకు సంబంధించి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు సైతం చేశామన్నారు. అనంతరం పాతబస్తీలోని పెద్దమనుషుల సమక్షంలో వివాదాన్ని పరిష్కరించి వారి ఆదేశానుసారం దేవాలయ పనులు ప్రారంభించామన్నారు. కానీ ప్రస్తుతం సంబంధం లేని వ్యక్తులు కావాలని వివాదం సృష్టిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో కమిటీ సభ్యులు బొడ్డుపల్లి సతీష్, సురిగిళ్ల యాదగిరి, ఊట్కూరి శ్రీనివాస్, కస్పరాజు వెంకన్న, ఆవుల మల్లయ్య పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఆలయ కమిటీ సభ్యులు

నీటి సమాచారం

ఉదయం : హైదరాబాద్ రోడ్, సూర్య నగర్ కాలనీ, ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ కాలనీ, విద్యుత్ కాలనీ, వీటీకాలనీ, ఎన్టీఆర్‌కాలనీ, మాన్యం చల్క, హైదర్‌ఖాన్‌గూడ, ఆనంద్ నగర్, మారుతి నగర్, చైతన్యపురి కాలనీ, శాస్త్రి నగర్, కనకదుర్గ కాలనీ, నీలగిరి కాలనీ, రెడ్డి కాలనీ, రాక్ హిల్స్ కాలనీ.

సాయంత్రం : రామగిరి, బోయవాడ, విద్యుత్ నగర్, ఆండాళ్ వీధి, శ్రీనివాస కాలనీ, గొల్లగూడ, మునిసిపల్ క్వార్టర్స్, గ్రీన్‌ల్యాండ్ ఏరియా, టీచర్స్ కాలనీ, శాంతినగర్, శ్రీరాంనగర్, సిద్ధార్థ కాలనీ, రహమాన్ భాగ్, రామకృష్ణ కాలనీ.

కూరగాయల ధరలు

బీరకాయ-40, వంకాయ-40, పొట్లకాయ-60, టమాటా-10, ఆలుగడ్డ-30, దోసకాయ-30, సొరకాయ-10, బెండకాయ-40, దొండకాయ-30, కాకరకాయ-40, క్యాప్సికం-40, గోకరకాయ-40, క్యారెట్-60, క్యాబేజీ-50, బీట్‌రూట్-60, బీన్స్-60, పచ్చిమిర్చి-20, ఉల్లిగడ్డ-50

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: ఒక రోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు. (08682-244684),
ఆన్ లైన్ బుకింగ్ నెం: 9848824365

హైదరాబాద్ రోడ్డు: ఒక రోజు ముందు బుక్ చేసిన వారికి, ఫోన్- 08682-247001/ ఆన్‌లైన్ బుకింగ్- 9440156789

హెచ్‌పీ: ఒకరోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు.
08682-248587 ఆన్ లైన్ 9666023456

ఇండేన్: ఒకరోజు ముందు బుక్‌చేసుకున్న వారికి
(08682-229944), ఆన్‌లైన్ బుకింగ్- 9848824365

సినిమాలు

తిరుమల - హలో
వెంకటేశ్వర - 2కంట్రీస్
పీవీఎన్ - ఒక్క క్షణం
నటరాజ్- ఎంసీఏ

- రామగిరి

'జీవో నెంబర్ 55, 31లను రద్దు చేయాలి'

మిర్యాలగూడ టౌన్, జనవరి 5 : వృత్తిదారులకు నష్టం కలిగించేలా రూపొందించిన జీవోనెంబర్ 55, 31లను రద్దు చేయాలని విశ్వకర్మ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మిల్లుల సంఘం జిల్లా కోశాధికారి కూరెళ్ల మట్టయ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకోసం చెట్లను సంరక్షించాల్సిన అవసరం ఉందని అదే సమయంలో ప్రజా అవసరాల అనుగుణంగా ఉపయోగపడే కొన్ని రకాల చెట్ల కలపను వాడుకునేందుకు వీలుగా జీవోను సవరించాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమంలో సిరిసినగండ్ల ఈశ్వరాచారి, అశోక్, మయాచారి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్వ్యూ

ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

» **సోము వెంకటరెడ్డి, ఎంపీడీవో**

ఆంధ్రజ్యోతి : గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం ఏ విధంగా సాగుతుంది.?

ఎంపీడీవో : మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతిఇంట్లో మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టేలా ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : నిర్మాణ ప్రగతి ఏ స్థాయిలో ఉంది.?

ఎంపీడీవో : మండలానికి 7500మరుగుదొడ్ల మంజూరు కాగా, 3228 మరుగుదొడ్ల పూర్తయ్యాయి. 1540 ప్రోగ్రెస్‌లో ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి : పూర్తిస్థాయిలో నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నారా?

ఎంపీడీవో : ఆరుబయట మలవిసర్జన వలన కలిగే అనర్థాలు, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రజల్లో మరుగుదొడ్డి నిర్మించుకునేలా ఇంటింటికీ అవకాశం కల్పిస్తున్నాం. అర్హులైన వారెవరైనా దరఖాస్తు చేసుకొని నిర్మాణం చేపట్టవచ్చు.

● మిర్యాలగూడ రూరల్

కూరగాయల ధరలు

కిలోకు రూ.: టమాట 8, వంకాయ 20, పచ్చిమిర్చి 30, బెండ 28, దొండ 30, దోసకాయ24, బీర 40, గోకర 34,ఆలుగడ్డ20, చామగడ్డ 50,ఉల్లిగడ్డ42, కీర40, క్యారెట్60, బీట్‌రూట్ 60.

మాంసం ధరలు (కిలోకు)

మటన్ కేజీ ధర - రూ.480
చికెన్ కేజీ ధర - రూ.140

గ్యాస్ సమాచారం

ఇండేన్: ఆన్ లైన్ లో బుకింగ్ చేసు కున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9848824365

హెచ్‌పీ: ఆన్ లైన్ లో బుకింగ్ చేసు కున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9666023456

సినిమాలు

రాఘవ - ఒక్క క్షణం
శ్రీనివాస - హలో
వెంకటేశ్వర - ఎంసీఏ

● మిర్యాలగూడ టౌన్

నిర్మానుష్యంగా మార్కెట్..!

» అందుబాట్లో లేని అధికార యంత్రాంగం

మిర్యాలగూడ రూరల్, జనవరి 5 : కోట్ల రూపాయలు వెచ్చించి రైతుల సౌకర్యార్థం నిర్మించిన మోడల్ మార్కెట్ నిర్మానుష్యంగా మారుతోంది. రైతులకు ఎప్పటికప్పుడు సేవలందించాల్సిన అధికార యంత్రాంగం ఉన్నతాధికారి ఆదేశాలకనుగుణంగా వ్యవహరించకుండా రైతులకు అందుబాటులో ఉండడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మార్కెట్‌లో నిరంతరం రైతుకు సేవలందించాల్సి ఉన్నప్పటికీ ఇష్టారాజ్యాంగా సిబ్బంది వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. ఇద్దరి ఏఎస్‌ల తీరుతో మార్కెట్‌లో రైతులకు ఇబ్బందికరంగా ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కిందిస్థాయి సిబ్బందిపై ఆజమాయిషీ చలాయిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతిసీజన్ లో ధాన్యం రాశులతో కళకళలాడాల్సిన వ్యవసాయ మార్కెట్ యార్డు రైతులకు కేవలం పశువుల సంత నిర్వహణకు మాత్రమే ఉపయోగపడేలా తయారైంది. మిల్ పాయింట్లకు రైతులు ధాన్యం పూర్తిస్థాయిలో తరలిస్తుండగా, కొందరు అధికారులు మిల్లర్లకు అందుబాటులో ఉంటూ తమ పను లు సాగించుకుంటున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా రైతులకు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ఖాళీగా దర్శనమిస్తున్న మార్కెట్ యార్డు

ప్రతిఒక్కరూ అందుబాటులో ఉండాలి

రైతులకు సేవలందించే విధంగా మార్కెట్‌లో పనిచేస్తున్న ప్రతి అధికారి అందుబాట్లో ఉండాలి. కొందరు సమయపాలన పాటించలేదనే విషయం మా దృష్టికి రాలేదు. ఇకముందు ఇలాంటి చర్యలు తిరిగి పునరావృతం కాకుండా సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తాం. రైతులకు నిత్యం అందుబాటులో ఉంటాం.

\- ప్రసాదరావు, మార్కెట్ కార్యదర్శి

ఆసరా పింఛన్లు సకాలంలో అందించాలి : జూలకంటి



సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి

మిర్యాలగూడ, జనవరి 5 : ఆసరా పింఛన్ల లబ్ధిదారులకు ప్రభుత్వం సకాలంలో చెల్లింపులు జరిపేలా నిధులు విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పింఛన్ సకాలంలో అందకపోవడంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పింఛన్లు మంజూరు చేసే పోస్టాఫీసు, బ్యాంకులకు ప్రభుత్వం సకాలంలో నిధులను విడుదల చేయకపోవడంతో ఆసరా లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పింఛన్ కోసం తిరిగేందుకు ఆటోలకే సగం డబ్బు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. 24గంటల విద్యుత్ సరఫరా ప్రకటించే ముందు రైతులు, రైతు ప్రతినిధుల అభిప్రాయాలను సేకరిస్తే బాగుండేదన్నారు. నిరంతర విద్యుత్ తో మోటార్లు కాలిపోవడంతోపాటు భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయన్నారు. రెండోవిడతగా నాగార్జునసాగర్ ప్రాజెక్టునుంచి విడుదల చేస్తున్న నీటిని మరోవారం రోజులు పొడగించి.. చివర ఆయకట్టు భూములకు నీరందేలా అధికార యంత్రాంగం పర్యవేక్షణ కొనసాగించాల్సిన అవసరముందన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డబ్బీకార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మహ్మద్‌బీన్ సయ్యద్, నూకల జగదీష్‌చంద్ర, గాదె పద్మమ్మ, కుందూరు రమేష్, వీరాచారి, నాగునాయక్, గుంటోజు సత్యం, శంకర్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ భాగ్ కన్వీనర్‌గా అజయ్ నియామకం

మిర్యాలగూడ టౌన్, జనవరి 5 : ఏబీవీపీ భాగ్ కన్వీనర్‌గా నేరెళ్ల అజయ్ నియమిస్తూ తెలంగాణ ప్రాంతీయ సంఘటన మంత్రి మూలరాము శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ దేశ పునర్నిర్మాణానికి పాటు పడుతానన్నారు. కాగా అజయ్ నియామకం పట్ల పట్టణ కార్యదర్శి వివేకానందరెడ్డి, నాయకులు శ్రీకాంత్, సాయినాథ్, రాజా, యశ్వంత్, భవాని శంకర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శ్రీధర్, నాగరాజు, మహిపాల్, అజయ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యం

మిర్యాలగూడ, జనవరి 5 : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం విరివిగా సీఎం సహాయనిధి అందజేస్తోందని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అల్లుబెల్లి అమరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన కన్నెగంటి మీనాకు రూ.60 వేలు, రుద్రారం గ్రామానికి చెందిన జైహింద్‌రెడ్డికి రూ.33వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు గాయం ఉపేందర్‌రెడ్డి, పార్టీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పీతాంబర్‌రెడ్డి, నాయకులు నాగిరెడ్డి వెంకటరెడ్డి, దండ ప్రభాకర్‌రెడ్డి, తలకొప్పుల సైదులు, లింగయ్య ఉన్నారు.



సంక్షిప్తం



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఆర్డీవో

ఉత్తమ సేవతోనే ప్రత్యేక గుర్తింపు : ఆర్డీవో

మిర్యాలగూడ టౌన్, జనవరి 5 : ఉత్తమ సేవతోనే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఇన్ చార్జి ఆర్డీవో గోపాల్‌రావు అన్నారు. శుక్రవారం కార్యాలయంలో నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఉద్యోగులు తమవిధి ధర్మాన్ని నిర్వర్తిస్తూ ప్రజల మన్ననలు పొందినప్పుడే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘం డివిజన్ అధ్యక్షుడు కామిశెట్టి నారాయణ, కార్యదర్శి కె. లింగయ్య, కోశాధికారి రమేష్, చందునాయక్, కృష్ణ, హనుమ, కోటయ్య, సైదమ్మ, విజలక్ష్మి, మల్లయ్య, లక్ష్మినారాయణ, సుగుణమ్మ, జానకమ్మ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి వ్యాఖ్యలు సరికావు

మిర్యాలగూడ రూరల్, జనవరి 5 : నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుపై చేసిన వ్యాఖ్యలు సరికాదని టీఆర్ఎస్ జిల్లా నాయకులు పులి జగదీష్‌బాబు అన్నారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని తడకమళ్లలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు స్థానికులు కాదని ఇతర వ్యాఖ్యలు చేయడం సబబుకాదన్నారు. సమావేశంలో టీఆర్ఎస్ మండల నాయకులు సైదిరెడ్డి, ఎస్టీసెల్ మండలాధ్యక్షురాలు శారద, బీసీసెల్ నాయకులు చింతరవి, టీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు శంకర్‌నాయక్ తదితరులున్నారు.

దోబీఘాట్లు నిర్మించాలి

మిర్యాలగూడ అర్బన్, జనవరి 5: పట్టణంలోని చెరువుల వద్ద దోబీఘాట్లు నిర్మించాలని రజక సంఘం పట్టణాధ్యక్షుడు ఖమ్మంపాటి రామకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక రవీంద్రభారతిలో నిర్వహించిన రజకుల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రజకుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా రజక సంఘ ధరలను పెంచుతూ కమిటీ నిర్ణయం తీసుకుందని తెలిపారు. సమావేశంలో పట్టణ కార్యదర్శి మాచర్ల వెంకన్న, కోశాధికారి మిద్దె సైదులు, దుర్గయ్య, రంగయ్య, నాగరాజు, యాదగిరి, హస్సంతు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు



నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

పీడీఎస్ బియ్యం తరలిస్తున్న వ్యాపారుల అరెస్టు

దామరచర్ల, జనవరి5: వివిధ ప్రాంతాల్లో పీడీఎస్ బియ్యాన్ని సేకరించి అక్రమంగా రవాణా చేస్తున్న ముఠాను శుక్రవారం నల్లగొండ జిల్లా వాడపల్లి పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. సంఘటనకు సంబంధించి ఎస్ఐ రామన్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 27న ఇతర ప్రాంతాల నుంచి సేకరించిన 90 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని లారీలో తరలిస్తుండగా సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుల వివరాలు వెల్లడించాడు. దీంతో గుంటూరు జిల్లా దాచేపల్లికి చెందిన అక్రమ వ్యాపారులు మందపాటి నర్సింహారావు, బొమ్మిరెడ్డి పవన్ కల్యాణ్‌లతోపాటు లారీ యాజమాని కొమ్ము శివకుమార్‌ను అరెస్టు చేశామన్నారు. గతంలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని విక్రయించిన కేసులో గరిడేపల్లి మండలంలోని గానుగబండ గ్రామానికి చెందిన రేషన్ డీలర్ అరిబండి కిరణ్‌కుమార్‌ను అరెస్టు చేశామన్నారు. ఏఎస్ఐలు దుర్గారెడ్డి, సైదులు, హెడ్‌కానిస్టేబుల్ జోజి, పాల్గొన్నారు.

రికరింగ్ డిపాజిట్ల స్వాహాపై విచారణ

» డిండి సబ్‌పోస్ట్‌మాస్టర్ నర్సింహపై వేటు



విచారణ చేస్తున్న అధికారులు

డిండి, జనవరి 5: డిండి ఉపతపాల కార్యాలయంలో రికరింగ్ డిపాజిట్ల స్వాహాపై ఆశాఖ అధికారులు రెండు రోజులుగా విచారణ కొనసాగిస్తున్నారు. ఆంధ్రజ్యోతి మినీలో గురువారం వెలువడిన డిండిలో పోస్టల్ డిపాజిట్లు రూ. 70 లక్షలు స్వాహా అనే కథనానికి ఆశాఖ అధికారులు స్పందించారు. గురువారం అర్ధరాత్రి వరకు జిల్లా తపాలాశాఖ సూపరింటెండెంట్ వై.వి. కృష్ణారావు, దేవరకొండ ఐపీవో వెంకన్న, కార్యాలయం రికార్డులను పరిశీలించారు. గ్రామంలో దండోరా వేయించి శుక్రవారం ఉదయం ఖాతాదారులు పాస్‌బుక్‌లు తీసుకురావాలని కోరారు. ఆన్‌లైన్ వివరాలతో తమ ఖాతాబుక్‌లోని వివరాలను సరిచూసుకోవాలని కోరారు. విచారణకు డిపాజిట్‌దారుల సహకరించాలని కోరారు. ఏజెంట్ జూలూరు నరేందర్ లైసెన్స్‌ను రెండు సంవత్సరాలుగా రెన్యువల్ కాలేదని ఐపీవో తెలిపారు.

భార్యే హంతకురాలు..

» ప్రియుడి మోజులో భర్త హత్య

» సహకరించిన ముగ్గురు నిందితుల అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ రామచంద్రారెడ్డి

చౌటుప్పల్ టౌన్, జనవరి 5: ప్రియుడి మోజులో పడి భర్తను హత్య చేసిన భార్యతో పాటు మరో నలుగురిని అరెస్టు చేసినట్లు డీసీపీ ఇ.రామచంద్రారెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లోని ఏసీపీ కార్యాలయంలో వివరాలను వెల్లడించారు. హైదరాబాద్‌లోని నాచారానికి చెందిన కమ్మరి నాగరాజు (40)తో ఐదేళ్ల క్రితం జ్యోతి (20) తో వివాహం జరిగింది. నాగరాజు కార్పెంటర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వీరికి ఇద్దరు సంతానం. కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ కర్మన్ ఘాట్‌లోని తపోవన్ కాలనీలో నివాసముంటున్నారు. నాచారంకు చెందిన మహంకాళి కార్తీక్‌తో జ్యోతికి పరిచయమై ప్రేమగా మారింది. అదే సమయంలో నాచారంకు చెందిన కార్పెంటర్ కమ్మరి నాగరాజుతో జ్యోతికి కుటుంబసభ్యులు వివాహం చేశారు. అయితే ఇటీవల రెండు నెలల క్రితం కార్తీక్ సెల్‌ఫోన్ నెంబర్ ను తెలుకున్న జ్యోతి కార్తీక్‌తో వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. వీరికి అడ్డుగా ఉన్న భర్త నాగరాజును అడ్డుతొలగించుకునేందుకు జ్యోతి ప్రియుడు కార్తీక్‌తో కలిసి పథకం వేసింది. డిసెంబరు 30న రాత్రి భోజనం చేసిన అనంతరం మత్తు మాత్రలు కలిపిన పాలను జ్యోతి భర్త నాగరాజుకు తాగించింది. దీంతో నాగరాజు స్పృహ కోల్పోవడంతో వెంటనే కార్తీక్‌కు ఫోన్ చేసి విషయం తెలిపింది. కార్తీక్ తన స్నేహితులు కలిసి స్పృహ కోల్పోయి పడి ఉన్న నాగరాజును ముఖంపై దిండుతో గట్టిగా అదిమి హత్య చేశారు. నాగరాజు మృతదేహాన్ని తీసుకు వచ్చి యాదాద్రి-భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం శివారులో జాతీయ సమీపంలో పడవేసి వెళ్లిపోయారు. మరుసటి రోజు మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, అనుమా నస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతదేహం వద్ద ఉన్న సెల్‌ఫోన్ ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. ఆస్పత్రిలో నాగరాజు మృతదేహాన్ని తీసుకువెళ్లే సమయంలో భార్య జ్యోతిలో భర్త చనిపోయాడన్న బాధ కనిపించకపోవడంతో ఆమె తీరుతో అదుపులోకి తీసుకొని విచారించారు. పోలీసుల విచారణలో జ్యోతి ప్రియుడు కార్తిక్, అతడికి సహకరించిన ఎండి. బిస్మిల్లాఖాన్ , నదియాల్ గౌరవ్, సిర్రప్ప నరేష్‌లతో కలిసి హత్య చేసినట్లు ఒప్పుకుందన్నారు. వీరిని అరెస్టు చేసి రామన్నపేట కోర్టులో హాజరుపరిచనట్లు తెలిపారు.

పాశం శ్రీను అనుచరులమని బెదిరింపు

మాడ్గులపల్లి, జనవరి 5: నయీం అనుసచరుడు పాశం శ్రీను పేరుతో డబ్బులు ఇవ్వాలని వ్యాపారిని బెదిరించిన వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం డీఎస్పీ పి.శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. మండల కేంద్రానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి తూరం రవికి ఈనెల1న పలువురు యువకులు ఫోన్ చేసి పాశం శ్రీను పేరుతో రూ.2కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారన్నారు. దీంతో సదరు వ్యాపారి పోలీసులను ఆశ్రయించాడు. వ్యాపారి రవికి వచ్చిన ఫోన్ కాల్ డేటా ఆధారంగా నిందితులను గుర్తించినట్లు ఆయన తెలిపారు. మాడ్గులపల్లి గ్రామానికి చెందిన కట్టా ప్రమోద, సూదిరెడ్డి కోటిరెడ్డి, పందిరి నాగయ్య, సోమవారిగూడెం గ్రామా నికి చెందిన నకిరకంటి రాజు, చింత సుధాకర్, ఇందుగులకు చెందిన పందిరి సైదులు, చందుపట్ల గ్రామానికి చెందిన జిల్లా వెంకన్నలను అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు.

విద్యార్థి అదృశ్యం

» ప్రధానోపాధ్యాయుడు కొట్టాడని ఆరోపణ

» తల్లిదండ్రుల ఆందోళన



ప్రధానోపాధ్యాయుడిని నిలదీస్తున్న తల్లిదండ్రులు(ఇన్ సెట్‌లో భరత్ (ఫైల్)

హాలియా, జనవరి 5: ప్రధానోపాధ్యాయుడు కొట్టడంతో విద్యార్థి అదృశ్యమైన సంఘటన నల్లగొండ జిల్లా అనుముల మండలం చింతగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సాయంత్రం జరిగింది. విద్యార్థి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చింతగూడెం గ్రామానికి చెందిన పిల్లి వెంకటేశ్వర్లు కుమారుడు భరత్ అదే గ్రామంలో ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు. గురువారం సాయంత్రం అయినా ఇంటికి రాకపోవడంతో బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు భరత్ కొట్టడంతో మనస్తాపానికి గురై ఎక్కడికో పారిపోయాడని బంధువులు ఆరోపిస్తున్నారు. శుక్రవారం పాఠశాల ఎదుట విద్యార్థి తల్లిదండ్రులు ధర్నా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడిని నిలదీశారు. విషయం తెలుసుకున్న ఎంఈవో తరి రాము పాఠశాలకు వెళ్లి జరిగిన విషయంపై విద్యార్థులు, ఉపాధ్యాయులను విచారించారు. పాఠశాలలో జరిగిన సంఘటనపై జిల్లా ఉన్నతాధికారులకు నివేదించినట్లు తెలిపారు.

మా అబ్బాయి భరత్ ప్రధానోపాధ్యాయుడు కొట్టడంతో అదృశ్యమయ్యాడని ఇతర ఉపాధ్యాయులు కూడా కారణమని తండ్రి వెంకటేశ్వర్లు హాలియా పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఫిర్యాదు చేశాడు.

ఈ విషయమై హెచ్ఎం వివరణ కోరగా విద్యార్థి అల్లరి చేస్తున్నట్లు తన దృష్టికి రాగి పిలిచి మందలించానని పేర్కొన్నాడు. దండించలేదని తెలిపాడు. అదేవిధంగా తల్లిదండ్రులు తరచూ పాఠశాలకు వస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలు

నిడమనూరు, జనవరి 5: మద్యం తాగి వాహనాలు నడిపిన ముగ్గురు నిందితులకు జైలు శిక్ష విధిస్తూ నిడమనూరు జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఏ. రాధాకృష్ణమూర్తి శుక్రవారం తీర్పు చెప్పారు. మండల కేంద్రంలో ఈనెల 31న పోలీసులు వాహనాలు తనిఖీలో పలువురికి బ్రీత్ అనలైజర్ పరీక్షలు చేయగా మండల కేంద్రానికి చెందిన బొజ్జ శివ, త్రిపురారం మండలం గుంటిపల్లి అన్నారం గ్రామానికి చెందిన వెలిజాల రాము అనే నిందితులు మద్యం సేవించి వాహనం నడిపినట్లు పోలీసులు గుర్తించారు. ఇరువురిపై ఎస్ఐ యాదయ్య కేసు నమోదు చేశారు. అదేవిధంగా విజయపురి టౌన్‌లో గుంటూరు జిల్లా వెల్దుర్తి మండలం ఉప్పలపాడ్ గ్రామానికి చెందిన మేష రామకృష్ణపై సాగర్ ఎస్ఐ గౌరునాయుడు కేసు నమోదు చేశారు. కాగా నిందితులను శుక్రవారం పోలీసులు నిడమనూరు మున్సిఫ్ కోర్టులో హాజరుపర్చగా బొజ్జ శివ, వెలిజాల రాము అనే నిందితులకు మూడు రోజులు, మేశ రామకృష్ణకు వారం రోజుల జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారని పోలీసులు వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

» ఇద్దరికి తీవ్ర గాయాలు



క్షతగాత్రులను ఆటోలో తరలిస్తున్న దృశ్యం

కొండమల్లేపల్లి, జనవరి 5: ఆటో - టీఎస్ వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన కొండమల్లేపల్లి నల్లగొండ రోడ్డులో గురువారం రాత్రి జరిగింది. ఎస్ఐ. శంకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నాంపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన జంకుల ఇద్దయ్య (65) టీఎస్ వాహనంపై నల్లగొండ రోడ్డు నుంచి కొండమల్లేపల్లికి వస్తుండగా గౌతమి స్కూల్ సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొట్టింది. దీంతో టీఎస్ వాహనంపై ఉన్న ఇద్దయ్యకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు ఇద్దయ్యను దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నాగార్జునసాగర్: లారీ-బైక్ ఢీ కొని ఇరువురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన శుక్రవారం సాగర్ ఫైలాన్ కాలనీలో జరిగింది. హెడ్ కానిస్టేబుల్ సోమ్లానాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దవూర మండలం నిమ్మానాయక్ తండాకు చెందిన రమావత్ బాషా దంపతులు మాచర్ల నుంచి తండాకు వస్తుండగా, మహారాష్ట్ర నుంచి మార్యాపురం వెళ్తున్న లోడ లారీ బైక్‌ను సాగర్ ఫైలాన్ కొత్త వంతెన వద్ద ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బాషా దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హిల్‌కాలనీ కమలానెహ్రూ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

మోసం చేసిన వ్యక్తికి మూడేళ్ల జైలు

నల్లగొండ క్రైం, జనవరి 5: భూమి విషయంలో మోసం చేసిన ఓ వ్యక్తికి మూడేళ్ల జైలుశిక్ష విధిస్తూ జిల్లా ప్రథమ శ్రేణి న్యాయమూర్తి రోజారాణి తీర్పు చెప్పారు. పట్టణంలోని సూర్యనగర్ కాలనీకి చెందిన తుమ్మల రాంకిషన్ రావు విద్యుత్ నగర్ కాలనీలోని సర్వే నంబర్ 1511లో 153 గజాల ప్లాటును రూ.1 లక్ష 53 వేలకు కర్నాటి హరిప్రసాద్ అనే వ్యక్తి నుంచి కొనుగోలు చేశాడు. ఈ విషయంలో హరిప్రసాద్ తండ్రి వీరయ్య ఆ భూమి నాది అని కొనుగోలుదారు రాంకిషన్‌రావుకు కోర్టు నుంచి ఇంజెక్షన్ ఆర్డర్ పంపించారు. హరిప్రసాద్ సూరమ్మ అనే మహిళ పేరు మీద పహణీ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించాడు.

దీంతో ఉద్దేశ్య పూర్వకంగానే హరిప్రసాద్ ఆ ప్లాటును అమ్మి డబ్బులు తీసుకుని మోసం చేశాడని నల్లగొండ టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో గతంలో కేసు నమోదైంది. ఈ కేసులో శుక్రవారం ప్రథమ శ్రేణి కోర్టులో సాక్ష్యాల పరిశీలన అనంతరం నేరస్తుడు హరిప్రసాద్‌కు మూడేళ్ల జైలు శిక్షతోపాటు రూ.5 వేల నగదును జరిమా నాగా విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

ఎక్సైజ్ దాడులు: ఇద్దరి అరెస్టు

దేవరకొండ, జనవరి 5: దేవరకొండ ఎక్సైజ్ పరిధిలోని కట్టకొమ్ముతండా, బిక్కుతండా, రామునిగుండా తండాతోపాటు దేవరకొండలో దాడులు నిర్వహించి నాటుసారాతోపాటు కల్లు విక్రయాలు నిర్వహిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాముని గుండా తండాకు చెందిన రమావత్ సకి వద్ద రెండు లీటర్ల నాటుసారా స్వాధీనపర్చుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు. దేవరకొండ పట్టణంలో అక్రమంగా కల్లు విక్రయాలు నిర్వహిస్తున్న శంకర్‌పై కేసు నమోదు చేసి 218 లీటర్ల కల్లును స్వాధీనపర్చుకున్నట్లు ఆయన తెలిపారు.

కాలుష్యం.. విషతుల్యం..

టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం


దోతిగూడెం పరిసర ప్రాంతాల్లోని పంటపొలాలు పరిశీలించిన కోదండరాం

భూదాన్‌పోచంపల్లి, జనవరి 5 : కెమికల్ కంపెనీల వ్యర్థ రసాయనాలతో పరిసర ప్రాంతాల్లోని పంట పొలాలన్నీ విషతుల్యమై రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. శుక్రవారం యాదాద్రి-భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలం దోతిగూడెం పరిసర ప్రాంతాల్లోని వరి పంటలను ఆయన ఓయూ జేఏసీ విద్యార్థులతో కలిసి పరిశీలించారు. ఈ ప్రాంతంలోని రసాయన పరిశ్రమలతో ఎదుర్కొంటున్న సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. కాలుష్య నియంత్రణ అధికారులతోపాటు వివిధ శాఖల అధికారులు సైతం కెమికల్ కంపెనీలకు అండగా ఉంటున్నారి అవేదన వ్యక్తం చేశారు. ఎన్నోమార్లు ప్రజలు ఆందోళన చేసినా పరిశ్రమలు ఉన్న కంపెనీలతో ప్రజలు ప్రాణాలు పోతున్నాయని, కొత్త కంపెనీలకు అనుమతులు ఇవ్వవద్దని గ్రామస్థులందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించామని గ్రామస్థులు కోదండరాంకు వివరించారు. తమ గ్రామంలో బోరుబావుల్లోని నీళ్లు సైతం వాసనగా ఉంటున్నాయని తలిపారు. చేలలో పంటలు పండడం లేదని వివరించారు. ఈ సందర్భంగా కోదండరాం మా ట్లాడుతూ ఈ ప్రాంతంలోని కెమికల్ కంపెనీలు భూమిలోకి వదులుతున్న వ్యర్థ రసాయనాలతో భూగర్భజలాలన్నీ విషతుల్యమయ్యాయన్నారు. వ్యర్థ రసాయనాలను పరిశ్రమలు రాత్రి ళ్లు కంటైనర్ల ద్వారా గాలిలోకి వదులుతున్నందున వాయుకాలుష్యమై ఇక్కడి జనజీవనం అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఈ ప్రాంతంలో పంటలు సాగు చేసిన రైతులు దిగుబడులు రాక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కాలుష్య కారక కంపెనీలపై తక్షణ చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని కోరారు.

చౌటుప్పల్ రూరల్ జనవరి 5: కాలుష్యకారక పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని జేఏసీ చైర్మన్ కొదండరాం డిమాండ్ చేశారు. శుక్రవారం కొయ్యలగూడెం, ధర్మాజిగూడెం, దొతిగూడెం గ్రామలలో కోదండరాం పర్యటించారు. రసాయన పరిశ్రమల కాలుష్యంతో నష్టపొయిన పంటపొలాలను, భూగర్భజలాలను పరిశీలించారు. కొయ్యలగూడెంలో భూగర్భజలాలు కలుషితమై వరినారు ఎదుగుదల లేకపోవడాన్ని పరిశీలించారు. చేనేత కార్మికుల గృహలను సందర్శించారు.భూగర్భజలాల కలుషితంతో చేనేత వస్త్రాలకు రంగులు అద్దుకొవడం లేదని, రంగులు వాడిపొతున్నాయని కార్మికులు కోదండరాంకు వివరించారు. పరిశ్రమల కాలుష్యంతో పంటపొలాలు కలుషితం ఆవుతున్నాయని, పశువులు మృత్యువాత పడుతున్నాయని రైతులు కోదండరాంకు మొరపెట్టుకున్నారు. పరిశ్రమలు వెదజల్లుతున్నా కాలుష్యంతో గ్రామాల్లో ఉండలేని పరిస్థితి నెలకొందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించడం లేదని యువకులు తెలిపారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ అభివృద్ధికి పరిశ్రలు ఆవసరమే కాని ఇలాంటి కాలుష్య పరిశ్రమలు అవసరం లేదన్నారు. సీమాంధ్ర ప్రాంతాలకు చెందిన ఈ పరిశ్రమలు ఈప్రాంతాలను కాలుష్యమయం చేస్తున్నాయని విమర్శించారు. రసాయన పరిశ్రమల కాలుష్యంతో ప్రజలు రోగాల బారినపడి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అనేక సార్లు ఈ ప్రాంత ప్రజలు కాలుష్యంపై తనను కలిశారని అన్నారు. కాలుష్యం వెదజల్లుతున్నా పరిశ్రమలపై కాలుష్యనియంత్రణ మండలి ఆధికారులు తక్షణమే చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు. కాలుష్యకారక పరిశ్రమల అనుమతులు నిలిపివేయాలని కోరారు.

ఈ ప్రాంత వనరులను ఉపయోగించుకుంటూన్నా పరిశ్రమలు ఉద్యోగావకాశలు కల్పించడంలో వివక్షత చూపుతున్నాయని విమర్శించారు. స్థానికులు ఉద్యోగవకాశలు కల్పించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలు తమ పద్దతులు మార్చుకొకపోతే జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. స్ఫూర్తి యాత్రకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మంచి ఆదరణ లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో కో చైర్మన్ ఈ పురుషోత్తం, జేఏసీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, పూసశ్రీనివాస్, మలిగే లింగస్వామి, దేశపాక శ్రీనవాస్, బొరెం ధర్మేందర్‌రెడ్డి, లింగస్వామి, వినయ్‌కుమార్, సంతోష్, శ్రీను, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

బునాదిగాని కాల్వ రైతులకు న్యాయం చేస్తా

మంత్రి దృష్టికి తీసుకెళ్లి తగిన పరిహారం ఇప్పిస్తానని హామీ

మోత్కూరు, జనవరి 5: బునాదిగాని (ధర్మారం) కాల్వకు భూమి కోల్పోయిన రైతుల పరిస్థితిని భారీ నీటి పారుదలశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లి రైతులకు తగిన నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. కాల్వ కోసం భూసేకరణ చేసి 12 సంవత్సరాలు గడిచినా రైతులకు పరిహారం అందక, ఇటు భూమి కోల్పోయి, అటు పరిహారం అందక రైతులు పడుతున్న బాధలపై 'ఆంధ్రజ్యోతి' మినీ గురువారం ' పరిహారం...పరిహారం' శీర్షికన ప్రచురించిన కథనానికి ఆయన స్పందించారు. శుక్రవారం మోత్కూరు రహదారి బంగ్లాలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ అనితారామచంద్రన్ కు ఫోన్ చేసి 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనాన్ని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పుడు బహిరంగ మార్కెట్లో ఎక్కడ కూడా ఎకరం ధర రూ.10 లక్షలకు తక్కువ లేదని, ప్రభుత్వం రూ.3 నుంచి 5 లక్షలు ఇస్తే తాము భూములు ఎందుకివ్వాలంటూ రైతులు పనులు అడ్డుకుంటున్నారని కలెక్టర్‌కు వివరించారు. గతంలో గాని, ఇప్పుడు గాని ప్రభుత్వం మార్కెట్ రేటు ప్రకారం పరిహారం చెల్లించలేదని, రిజిస్ట్రేషన్ విలువకు మూడు రెట్లు ఇస్తుందని, అంతకన్నా ఎక్కువ పరిహారం చెల్లించాలంటే భారీ నీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌రావును సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడి రైతుల ఆవేదన, కోరికను మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లి తగిన పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. రైతులు కాల్వ పనులను అడ్డుకోవద్దని విజ్ఞప్తి చేశారు. 2005లో అప్పటి రామన్నపేట ఎమ్మెల్యే ఉప్పునూతల పరుషోత్తమరెడ్డి కృషితో ఈ కాల్వ నిర్మాణానికి రూ.9 కోట్లు మంజూరైనప్పటికీ ఉమ్మడి రాష్ట్రంలో అక్కడక్కడ కాల్వ తవ్వి వదిలేశారన్నారు.

ఈ ప్రాంత రైతులు, ప్రజాప్రతినిధులు ఎన్నోమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో కేసీఆర్ మూడు కాల్వలకు రూ.300 కోట్లు మంజూరు చేశారన్నారు. టెండర్లు పిలిచి కాంట్రాక్టర్‌ను ఖరారు చేసినప్పటికీ పనులు ప్రారంభించకపోవడంతో తన నాయకత్వంలో గత అక్టోబర్‌లో ఈ ప్రాంత అఖిలపక్ష నాయకులు, కొందరు రైతులు మంత్రి హరీష్‌రావును కలిశామన్నారు. హరీష్‌రావుతో మాట్లాడిన తర్వాత ఆయన ఆదేశాల మేరకే ఇక్కడ పనులు ప్రారంభమయ్యాయన్నారు. పరిహారం అందక రైతులు ఇబ్బంది పడుతున్నందున తాను ముందుండి వారి సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత ఎక్కువ పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కాల్వ నిర్మాణం పూర్తయితే చెరువులు, కుంటలు నిండి, భూగర్భ జలాలు పెరిగి ఈ ప్రాంత రైతులకు మేలు జరుగుతుందని, మూడు పంటలు పండించుకోవచ్చన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సామేల్

24 గంటల కరెంట్‌పై కాంగ్రెస్ కాకి గోల

ప్రభుత్వం రైతులకు ఉచితంగా వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇస్తూ దేశంలోనే రికార్డు సృష్టించగా కాంగ్రెస్ నాయకులు కాకిగోల చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్, టీడీపీ పాలనలో ఎండిన వరి కట్టలు, దీపపు బుడ్లు అసెంబ్లీలో ప్రదర్శించి ఆందోళనలు చేసేవారని, కరెంట్ కోసం పోరాడిన వారిని కాల్చి చంపారన్నారు. ఇప్పుడు సీఎం కేసీఆర్ ప్రభుత్వం 24 గంటలు కరెంట్ ఇవ్వడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. నిరంతర కరెంట్ ఇవ్వడాన్ని రైతులు, ప్రజలు హర్షిస్తున్నారన్నారు. టెలికాం అడ్వయిజరీ బోర్డు సభ్యుడు సీహెచ్ సత్యంగౌడ్, కల్వల ప్రకాష్‌రాయుడు, మేరుగు యాదగిరి, మందుల కృష్ణ, కూరాకుల యాదగిరి, కూరెళ్ల ఉప్పలయ్య, శాగంటి యాదగిరి, అవిశెట్టి రామచంద్రు ఆయన వెంట ఉన్నారు.

ప్రణాళిక లేకుండా క్రాప్‌హాలిడే..

పరిహారం అందని నిర్వాసితులు ▸▸ బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు

యాదాద్రి, జనవరి5(ఆంధ్రజ్యోతి): భువనగిరి నియోజకవర్గంలో సాగునీటి కోసం చేపడుతున్న మూసీ కాల్వల విస్తరణ పనులను ప్రణాళిక లేకుండా చేపడుతూ రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారని బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పీవీ శ్యాంసుందర్‌రావు విమర్శించారు. శుక్రవారం బీజే పీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 12 ఏళ్ల క్రితం చేపట్టిన బునాదిగాని కాల్వ కోసం రైతుల నుంచి సేకరించిన భూములకు ఇప్పటి వరకు నష్టపరిహారం చెల్లించకుండానే.. తిరిగి విస్తరణ పనుల కోసం సేకరిస్తున్న భూములకు కూడ పరిహారంపై స్పష్టత లేకుండా పనులు చేపట్టి రైతులను నష్టపరుస్తున్నారన్నారు. ఓవైపు భూసేకరణ చేపట్టకుండానే, రబీ సీజన్ కు క్రాప్ హాలీడే ప్రకటించడంతో రైతులు పంటలు సాగు చేసుకోనందున పొలాలు బీడుపడ్డాయన్నారు. బునాదిగాని కాల్వలో ఫేస్-1 కోసం రైతుల నుంచి 580 ఎకరాల భూసేకరణ జరిపి ఇప్పటి వరకు 320 ఎకరాలకు మాత్రమే నష్టపరిహారం అందించారని, ఇంకా 260 మంది రైతులకు పరిహారం అందించాల్సిఉందన్నారు. ప్రస్తుతం కాల్వను కింద బేస్‌ను 3 మీటర్ల నుంచి 6.6 మీటర్లకు పెంచుతుండటంతో కాల్వ పైభాగానికి వచ్చే వరకు దాదాపు 40 మీటర్ల వెడల్పు భూసేకరణ అవసరమని, దీంతో కాల్వల కోసం 840 ఎకరాల భూసేకరణ అవసరమవుతుందన్నారు.

ఈ కాల్వ పరివాహక ప్రాంతంలో ఎకరం భూమి రూ.20 లక్షలు ఉందని, ఈ ధరకు మూడింతల పరిహారాన్ని రైతులకు చెల్లించిన తర్వాతనే పనులు ప్రారంభించాలన్నారు. రైతులకు జరుగుతున్న నష్టానికి ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిర్వాసితుల రైతులకు న్యాయం కోసం బీజేపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా ఇన్ ఛార్జి వి.నరేందర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగరావు, పట్టణ అధ్యక్షుడు చందా మహేందర్, నాయకులు కొండం ఉపేందర్, మంగు నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఊరు నుంచి ఎదిగారు..


యర్రంశెట్టి రవీందర్


తొగరు కిరణ్‌కుమార్


వాడపల్లి నర్సింహ్మారావు


బాదె మధుసూధన్

ఐదుగురికి సీఐలుగా పదోన్నతి..

పెన్ పహాడ్ మండలానికి చెందిన ఐదుగురు ఎస్ఐలు

పెన్‌పహాడ్, జవవరి 5: ఐదుగురు ఎస్ఐలు. వీరందరిదీ పెన్ పహాడ్ మండలమే. విధి నిర్వహణలో భాగంలో వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్నారు. అందరికీ ఒకేసారి పదోన్నతి లభిం చిది. ఈ ఐదు గురిలో నలుగురితో ఒకే గ్రామం. ఒకరిది సమీప గ్రామం. అందరికీ ఒకేసారి డిసెంబరు 29న పదోన్న తిరావడంతో మండలంలో హర్షాతికేతాలు వ్యక్తమవుతున్నాయి. భక్తాళాపురం గ్రామ శివారు యర్రంశెట్టిగూడెం గ్రామానికి చెందిన యర్రంశెట్టి రవీందర్ రంగారెడ్డి జిల్లా సౌత్ లో ట్రాన్స్‌కో విజిలెన్స్ ఎస్ఐ గా పని చేస్తూ సీఐగా పదోన్నతి పొందారు. అదే గ్రామానికి చెందిన బాదె మధుసూధన్ హైదరాబాద్ సిటీ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ సీఐగా పదోన్నతి పొందారు భక్తళాపురం గ్రామ శివారు రంగయ్యగూడెం గ్రామానికి చెందిన తొగరు కిరణ్‌కుమార్ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ సీఐగా పదోన్నతి పొందారు.


బొలిశెట్టి ప్రవీణ్‌కుమార్

భక్తాళాపురం గ్రామానికి చెందిన వాడపల్లి నర్సింహారావు సైదరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ సీఐగా పదోన్న తి పొందారు. మండలంలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన బొలిశెట్టి ప్రవీణ్‌కుమార్ కొండాపురం, ఉప్పల్‌లో విజిలెన్స్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ సీఐగా పదోన్నతి పొందారు. పెన్ పహాడ్ మండలనికి చెందిన ఐదుగురు ఎస్ఐలకు ఒకేసారి పదోన్నతి రావడంతో మండల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.

ప్రతి విద్యార్థికి పదో తరగతి అత్యంత కీలకమైన దశ. కొద్ది రోజుల్లో పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. ప్రణాళికా బద్ధంగా చదివితే కోరుకున్న పాయింట్లను సొంతం చేసుకో వచ్చంటున్నారు ఉపాధ్యాయులు. ఇందుకో సం ప్రత్యేక తరగతులు నిర్వహించి పాఠ్యం శాల్లో విద్యార్థులకు కలిగే సందేహాలు నివృత్తి చేస్తున్నారు. ప్రతి సబ్జెక్టుపై అవగహన కలుగజేస్తున్నారు. పదో తరగతిలో చదవ డానికి ఎలా ప్రణాళిక చేసుకోవాలో ఉపాధ్యాయుల సూచనలను ఆంధ్రజ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనం..

- మఠంపల్లిరూరల్



ప్రణాళికతో పదిలం



మెరుగైన ఫలితాలకు సమగ్ర సాధనే కీలకం ▸▸ పాఠ్యాంశాలపై అవగాహన పెంచుకోవాలంటున్న ఉపాధ్యాయులు

భవిష్యత్తుకు తొలి మెట్టు.. పదో తరగతి

పదో తరగతి పరీక్షల్లో మంచి పాయింట్లను సాధిస్తే ఉజ్వల భవిష్యత్‌ను పొందవచ్చు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులకు పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. మార్చి 17నుంచి పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటినుంచే పక్కా ప్రణాళిక రూపొందించు కోవాలి. సాధనలో కీలకాంశాలపై పట్టుసాధించడంతో పాటు సందేహాలు నివృత్తి చేసుకోవాలి. పదిలో వచ్చే పాయింట్లు ఆధారంగా విద్యార్థికి భవిష్యత్తుపై ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ప్రస్తుతం సీసీఈ విధానంలో బట్టీకి అవకాశమే లేదు. పాఠ్యాంశాలపై అవగాహన పెంచుకోవడమే ఉత్తమ మార్గమని విద్యానిపుణులు సూచిస్తున్నారు. సబ్జెక్టుల వారీగా ఏయే అంశాలకు ప్రా ధాన్యం ఇవ్వాలి? ప్రణాళిక ఎలా సిద్ధం చేసుకోవాలి? అన్న అంశాలపై ఆయా సబ్జెక్టు ఉపాధ్యాయులు సూచనలిస్తున్నారు.



సాంఘీక శాస్త్రం సబ్జెక్టుపై..

సాంఘీక శాస్త్రంలో రెండు పేపర్లలో పరీక్షలుంటాయి. మొదటి పేపరు 12 పాఠాలు, రెండో పేపరు 11 పాఠాలుంటాయి. మొదటి పేపరుల్లో భారతదేశం భౌగోళిక స్వరూపాలు, ఉత్పత్తి, ఉపాధి, నదులు, నీటి వనరులు, గ్రామ ఆర్థిక వ్యవస్థ, ప్రపంచీకరణ, ఆహారభద్రత పాఠాలపై ఎక్కువ ప్రశ్నలుంటాయి. పైచార్ట్, బారు గ్రాఫ్‌లపై దృష్టి సారించాలి. చిత్రపటానికి మార్కులుంటాయి. నదులు, ప్రాజెక్టులు, పర్వత శిఖరాలు, పీఠభూములు, హద్దులను గుర్తించాలి. పాఠ్యపుస్తకంలో ప్రతి పాఠంలో ముఖ్యమైన అంశాలను అండర్ లైన్ చేసుకోవడం ద్వారా సులువుగా అవగతమవుతుంది. రెండో పేపరులో 13, 15, 17, 18, 20వ పాఠ్యాంశాలపై ఎక్కువగా ప్రశ్నలు వస్తుంటాయి.పైచార్ట్, బార్‌గ్రాఫ్‌లు కీలకమైనవి. మ్యాప్‌లో మహాసముద్రాలు, సముద్రాలు, జలసంధులు, పర్వతాలు, ముఖ్యప్రదేశాలు, దేశాలు, ప్రపంచ యుద్ధాల్లో పాల్గొన్న దేశాలు అంశాలపై దృష్టి సారించాలి.

- విజయ్‌కుమార్,ఉపాధ్యాయుడు, జడ్పీహెచ్ఎస్, భీల్యానాయక్‌తండా



హిందీ సబ్జెక్టుపై..

హిందీలో ఉత్తరం, వ్యాసరచనకు ప్రాధాన్యతం ఉంటుంది. వ్యాకరణంపై 20 మార్కుల బిట్లు ఉంటాయి. లింగ గుర్తింపు, జాతీయాలు, కాలాలు, ఉపసర్గ్, పరసర్గ అంశాలు బాగా సాధన చేయాలి. 80 మార్కులలో 16 మార్కులు వస్తేఇంటర్నల్స్‌లో నాలుగు మార్కులు వస్తే ఉత్తీర్ణత సాధించినట్లే.

- బి.కవిత. హిందీ పండిట్, జడ్పీహెచ్ఎస్, భీల్యానాయక్‌తండా



తెలుగు సబ్జెక్టుపై ..

మాతృభాష తెలుగుపై విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించాలి. పాఠాల్లో నక్షత్ర గుర్తులున్న పద్యాలు, ముఖ్యమైన కవుల సంబంధించిన పద్యాలు బాగా చదవి ప్రతి పదార్థం రాసేవిధంగా సాధన చేయాలి. పద్య, గద్య భాగాల్లో నేపథ్యం, ప్రక్రియలు బాగా నేర్చుకోవాలి. పాఠాంశాన్ని సొంతమాటల్లో వ్యక్తం చేయగల సామర్థ్యం పెంచుకోవాలి. వ్యాకరణం, వ్యాసరూప ప్రశ్నలు జాగ్రత్తగా చదువుకోవాలి. అపరిచిత పద్యం కచ్చితంగా ఒకటి ఉంటుంది. దానికి సంబంధించిన ప్రశ్నలకు జవాబు రాయగలగాలి. రెండో పేపరులో రామాయణంపై ఎక్కువ ప్రశ్నలుంటాయి. అందులోని పాత్రల స్వభావంపై స్పష్టమైన అవగహన పెంచుకోవాలి. అర్థాలు, ప్రకృతి, వికృతి పర్యాయపదాలు, పదాలను వీడదీయడం వంటివి సాధన చేయాగలిగితే ఫలితం మీసొంతం అవుతుంది.

- లక్ష్మి, తెలుగు పండిట్, జడ్పీహెచ్ఎస్, పెదవీడు



ఇంగ్లీషు సబ్జెక్టుపై..

ఇంగ్లీషు సబ్జెక్టుపై ఉన్న భయాన్ని మొదట విద్యార్థులు తమ మనసు నుంచి తొలగించుకోవాలి. ప్రతి పాఠ్యాంశాన్ని క్షుణ్ణంగా చదువుకుంటే సులువుగా మార్కులు పొందవచ్చు. కాంప్రహెన్షన్‌కు సంబంధించి 30 మార్కులు ఉంటాయి. పాఠ్యాంశాలపై అవగాహన ఉంటే వీటిని సులభంగా రాయవచ్చు. క్రియేటివ్ ఎక్స్‌ప్రెషన్‌కు 20 మార్కులు కేటాయించారు. లెటర్ రైటింగ్ సంభాషణలు, జీవిత చరిత్రలపై అవగాహన, స్పీచెస్‌పై ప్రశ్నలు ఉంటాయి.

మూడో భాగంలో వ్యాకరణం ఉంటుంది. పాఠ్యపుస్తకంలో చివరిలో ఇచ్చిన ఎక్సర్ సైజ్ ఆధారంగా ఎక్కువ ప్రశ్నలుంటాయి. అవి సాధన చేస్తేచాలు 15మార్కులు మనచేతిలో ఉన్నట్లే. అర్థం చేసుకొని చదవితే 100 శాతం మార్కులు సాధించవచ్చు. మారిన విద్యావిధానం విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుంది.

-శ్రీను ఇంగ్లీషు ఉపాధ్యాయుడు,జడ్పీహెచ్ఎస్, పెదవీడు



గణితం సబ్జెక్టుపై..

లెక్కలలో మొదటి పేపరులో ఏడు పాఠ్యాంశాలకు గాను నాలుగు పాఠాల్లో ఎక్కువ ప్రశ్నలు వస్తాయి. వాస్తవ సంఖ్యలు, సమితులు, ప్రవచనాలు, బహుపదాలు, నిరూపకజామితి పాఠాలనుంచి ఎక్కువ ప్రశ్నలు వస్తాయి. రెండవ పేపరుల్లో ఆరు పాఠ్యాంశాలకు గాను నాలుగు పాఠాలలో ఎక్కువ ప్రశ్నలు వస్తుంటాయి. సంఖ్యాశాస్త్రం, త్రికోణమితి, అనువర్తనాలు, శాస్త్రసమితి, స్వరూప త్రిభూజాలలో నిర్మాణాలు, సమితులు, సమ్మేళనం, భేదనం, కరణీయసంఖ్యలు, సారవ్యసం, గ్రాఫ్‌లపై ఎక్కువ మార్కులు ఉంటాయి. సగటు బహుళకం, మధ్యగతం, శంఖువు, స్థూపం, గోళమునకు సంబంధించిన సమస్యలు నిర్మాణాలపై మార్కులుంటాయి. నేరుగా ప్రశ్నలు ఇవ్వకుండా అదే మోడల్ ఆధారంగా ప్రశ్నలను మార్చి మార్చి ఇస్తుంటారు. లెక్కలు సాధన చేయడము ద్వారా సోపానక్రమాన్ని అవగాహన చేసుకోవాలి. తర్వాత పాఠం చివరనున్న బిట్లను సాధన చేయాలి.

-బి.గొంవిదయ్య,ఉపాధ్యాయుడు,భీల్యానాయక్‌తండా

భౌతికశాస్త్రంపై..



ఉష్ణం, రసాయన సమీకరణాలు, పరమాణు నిర్మాణం, మూలకాల వర్గీకరణ, రసాయన బంధం అంశాలపై నాలుగు మార్కులు ప్రశ్నలు ఎక్కువగా ఉంటాయి. కాంతికి సంబంధించిన పాఠ్యాంశాల్లో కిరణ చిత్రాలపై సాధన చేయాలి. విద్యుత్, కార్బన్ రసాయన శాస్త్రం పాఠ్యాంశాల్లో రెండు మార్కుల ప్రశ్నలు వస్తుంటాయి. ఫార్ములాలు, అందులోని పదాలను క్షుణ్ణంగా తెలుపుకోవడం ద్వారా బిట్లు ఎక్కువగా పూరించవచ్చు. ప్రయోగాలతో ముడిపెట్టిన ప్రశ్నలుంటాయి. ప్రతి పాఠం వెనుక ఏమి నేర్చుకున్నామన్న దానిపై బిట్లు ఉంటాయి. వాటిపై సాధన చేస్తే సులభతరంగా మార్కులు సాధించవచ్చును.



- సీహెచ్.నాగేశ్వరావు, పాధ్యాయడు, జడ్పీహెచ్ఎస్, భీల్యానాయక్‌తండా



జీవశాస్త్రం సబ్జెక్టుపై..

జీవశాస్త్రంపై అవగాహన పెంచుకుంటే ఎక్కువ మార్కులు సాధించవచ్చు. మొత్తం 10 పాఠ్యాంశాలుంటాయి. మొదటి అంశంలో పోషణలో కిరణజన్య సంయోగక్రియ, శ్వాసక్రియల్లో ఎక్కువగా నాలుగు మార్కుల ప్రశ్నలుంటాయి. పోషకాహార లోపంతో వచ్చే వ్యాధులు, విటమిన్లపై నాలుగు మార్కులు వస్తుంటాయి. మైట్రోకాండ్రియా విత్తనాలు ఎలా శ్వాసక్రియ జరుపుతాయన్న అంశాలు కీలకమే. ప్రసరణ పాఠ్యాంశం నుంచి బ్లడ్ గ్రూపులపై దృష్టి సారించి విసర్జన పాఠంనుంచి నెఫ్రాన్ నిర్మాణం, మూత్రపిండం, డయాలసిస్, మొక్కల్లో ఆల్కలాయిడ్స్ అంశాలు చదవాలి. సమన్వయం పాఠంలో నాడీకణం, మెదడు అంశాలు కీలకమైనవి. శస్త్ర చికిత్స గురించి ప్రశ్నలుంటాయి. జీవక్రియలో సమన్వయం, జీర్ణమండలాన్ని మన శరీరంలో రెండవ మెదడుగా ఎందుకు పరిగణిస్తారు వంటి అంశాలు చదవాలి. మెండల్ ప్రయోగాలు, పర్యావరణంలో వనరులు, ఫిరమిడ్ నంబర్లు చాలా ముఖ్యమైనవి. వ్యవసాయ పద్ధతులపై వచ్చే ప్రశ్నలపై సాధన చేస్తే మంచి మార్కులు పొందవచ్చు.

- సీహెచ్.నిర్మల, ఉపాధ్యాయిని, జడ్పీహెచ్ఎస్, భీల్యానాయక్‌తండా

రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఏపీ ఆన్‌లైన్ సహకారంతో చేపడుతున్నారు. ఏపీ ఆన్‌లైన్ ద్వారా నగదు బ్రాంచ్ పోస్టాఫీస్ లో జమ అయితే వాటిని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు లబ్ధిదారులకు అందజేస్తారు. అయితే సాఫ్ట్‌వేర్ మార్పుతో రాష్ట్ర వ్యాప్తంగా బయోమెట్రిక్ మిషన్లకు ఏ సిగ్నల్స్ అందడం లేదు. ఫలితంగా పంపిణీలో అటు బీపీఎంలు, తీసుకోవడంలో ఇటు లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

- చండూరు



గుట్ట ఎక్కండి పింఛన్ అందుకోండి

- ▸▸ సిగ్నల్ జాంతో లబ్ధిదారుల అవస్థలు
- ▸▸ సాఫ్ట్‌వేర్ మార్పుతో సిగల్స్ అందని బయోమెట్రిక్ మిషన్లు
- ▸▸ పింఛన్ల పంపిణీలో ఇబ్బందులు
- ▸▸ తుమ్మలపల్లిలో గుట్ట ఎక్కాల్సిందే


పింఛన్ కావాలంటే గుట్ట ఎక్కాల్సిందే..

నల్లగొండ జిల్లా చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామంలో పింఛన్ కావాలంటే ఆ గ్రామం నుంచి రెండు కిలో మీటర్ల దూరంలో ఉన్న రామలింగేశ్వరస్వామి దేవాలయ గుట్టను ఎక్కాల్సి వస్తోంది. గ్రామంలో 266 మంది పింఛన్ దారులున్నారు. అందులో ఇదే గ్రామ పరిధలోని తిమ్మారెడ్డిగూడెంకు చెందిన వారు 70 మంది ఉన్నారు. ఇక్కడ పూర్తి స్థాయి సిగ్నల్స్ ఉన్నందున బయోమెట్రిక్ మిషన్లు పనిచేస్తున్నాయి. దీంతో పింఛన్ల పంపిణీలో తిమ్మారెడ్డిగూడెం గ్రామస్థులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురవ్వడం లేదు. తుమ్మల పల్లి గ్రామానికి చెందిన 156 మంది లబ్ధిదారుల్లో ఇద్దరు లేవలేకుంగా ఉన్నారు. 15 మందికి వేలిముద్రలు నమోదు కాలేదు. దీంతో పంచాయతీరాజ్ కార్యదర్శి తన వేలిముద్రలు నమోదు చేసి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. మిగిలిన 140మంది పింఛన్ కోసం రెండు నెలలుగా ఆ గ్రామ పరిధిలోని గుట్టపైకి ఎక్కాల్సి రావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొంత మంది గుట్టపైన ఉన్న మెట్ల ద్వార పైకి ఎక్కిపింఛన్‌ను తీసుకుంటుండగా,కొందరు మాత్రం కుటుంబ సభ్యుల సహకారంతో ద్విచక్ర వాహనంపై గుట్టపైకి వచ్చి పింఛన్ తీసుకుంటున్నారు. మరికొంతమంది ఆటోలను ఆశ్రయిస్తున్నారు. పొలాల మధ్యనుంచి గుట్ట పైకి డబ్బులు తీసుకువెళ్లాలంటే భయం వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే పింఛన్ల ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

గతంలో బయోమెట్రిక్ మిషన్లకు 1.1 వర్షెన్ సాఫ్ట్ వేర్ ఉండేది. మిషన్ల సామర్థ్యాన్ని పెంచాలని నిర్ణయించిన ఆన్‌లైన్ యాజమాన్యం మిషన్లను మార్చక ముందే సాఫ్ట్‌వేర్‌ను మార్చారు. 1.1 వర్షెన్ నుంచి 2.2 కు మార్చారు. దీంతో ఈ కొత్త సాఫ్ట్‌వేర్‌ను పాత బయోమెట్రిక్ మిషన్లు సపోర్ట్ చేయలేకపోతున్నాయి. దాంతో ఆన్‌లైన్ కోసం ఏ సిమ్‌ను వినియోగించినా సిగ్నల్స్‌ను పూర్తి స్థాయిలో అందుకోలేక బీపీఎంలు, పింఛన్ వినియోగ దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొత్త బయోమెట్రిక్ మిషన్లను పంపిణీ చేసిన తరువాత సాఫ్ట్‌వేర్‌ను మారిస్తే ఎవరికీ ఎటువంటి ఇబ్బంది ఉండేది కాదు. బయో మెట్రిక్ మిషన్లలో గతంలో ఐడియా సిమ్ లను వినియోగించే వారు. ప్రస్తుతం ఎయిర్‌టెల్ సిమ్‌లను వినియోగిస్తున్నారు. ఏ సిమ్‌ను వినియోగించినా ఎటువంటి ప్రయోజనం లేకుండా పోతుంది. దాంతో బీపీఎంలు, లబ్ధిదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని త్వరలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని పలువురు బీపీఎంలు తెలిపారు.



గుట్ట ఎక్కాలంటే అవస్థలు...



పింఛన్ కోసంరెండు నెలలుగా గుట్ట పైకి ఎక్కాల్సి వస్తుంది. ఊర్లో వేలి ముద్రలు నమోదు కానందున గుట్ట పైకి ఎక్కాల్సి వస్తుంది. గుట్ట పైకి వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నాం. ఈ అవస్థల నుంచి మాకు విముక్తి కలిగించాలి. నుండి ఉపశమనం కల్పించాల్సిన అవసరం ఉంది.

- కత్తి మరియమ్మ, తుమ్మలపల్లి

రెండు నెలలుగా ఇబ్బందులు పడుతున్నాం..

పింఛన్ తీసుకోవ డానికి రెండు నెలలుగా తీవ్ర ఇబ్బంది పడుతున్నా. గతంలో గ్రామ పంచాయతీ పరిసరాల్లో నే వేలి ముద్రలు తీసుకొని పింఛన్ డబ్బులు ఇచ్చేవారు. రెండు నెలలుగా ఊర్లో వేలిముద్రలు పడక పోవడంతో గుట్ట పైకి ఎక్కాల్సి వస్తోంది. త్వరగా ఈ సమస్యను పరిష్కరించాలి.

- కారువంగ తిరుపతయ్య, దివ్యాంగుడు, తుమ్మలపల్లి



అపరిచిత ఫోన్ కాల్‌తో.. తస్మాత్..! జాగ్రత్త

- ▸▸ బ్యాంకు ఫోన్ అనగానే ఆలోచించండి
- ▸▸ లాటరీ తగిలిదంటే నమ్మొద్దు
- ▸▸ ఇవి నేరానికి బండగుర్తులు
- ▸▸ సూర్యాపేట జిల్లాలో పెరుగుతున్న బాధితులు

పీ కేర్ ఫుల్

"హలో మేము బీబీఐ (బురిడీ బ్యాంక్ ఆఫ్ ఇండియా) నుంచి మాట్లాడుతున్నాం. మీ ఖాతానెంబరు, ఏటీఎం పిన్ చెప్పండి. లేకుంటే మీ అకౌంట్ క్లోజ్ అవుతుంది. లావాదేవీలు నిలిచిపోతాయి. సొమ్ము విత్ డ్రాకు ఇబ్బందులు పడాల్సి ఉంటుంది." అంటూ ఇలాంటి ఫోన్ కాల్స్ మనకు నిత్యం వస్తూనే ఉంటాయి. వీటిని పట్టించుకోకుండా వదిలేసిన వారు తెలివికలవారైతే, వారి బారిన పడిన మోసపోతున్నవారు అమాయకులుగా మిగిలి బ్యాంకులు చుట్టూ, ఫిర్యాదులకోసం పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారు. బ్యాంకు ఖాతా నెంబర్లు చెప్పాలని, లేకుంటే ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొంటూ జిల్లాలో అనేక మంది మోసం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

- కోదాడ రూరల్

కోదాడ మండలం కాపుగల్లుకు చెందిన మోత్కూరి ఉపేందర్ కార్పెంటర్ పనిచేస్తూ జీవిస్తున్నాడు. ఎస్‌బీఐ బ్యాంకునుంచి చేస్తున్నామంటూ కాల్ వచ్చింది. మీ పొదుపు ఖాతాలో రూ.50వేల నగదు ఉన్నాయని, ఆరునెలలుగా మీరు ఖాతా లావాదేవీలు నిర్వహించడంలేదని ఎస్‌బీహెచ్ బ్యాంకు ఎస్‌బీఐలో విలీనం అయినందున మీ ఖాతాలో సొమ్ము తీసుకునేందుకు మీ పాస్‌వర్డ్ నెంబరు చెప్పండని అవతలి వ్యక్తి ఫోన్‌చేసి ఆయనను అడిగారు. వెంటనే పాస్‌వర్డ్ నెంబరు చెప్పకుండా ఆయన ఒక నిమిషం ఆలోచన చేశారు. బ్యాంకులు విలీనమైనందున చెప్పకపోతే ఖాతా రద్దు అవుతుందేమోనని భయపడి వెంటనే కార్డుమీద ఉన్న నెంబర్ చెప్పాడు. వెంటనే అతని ఖాతాలోనుంచి మొదటగా 20వేలు, మళ్లీ అరగంటకే రూ.20వేలు మళ్లీ అరగంటలో రూ.8 వేలు డ్రాచేశారు. గంట తర్వాత ఉపేందర్‌సెల్‌కు మెసెజ్ రావడంతో ఆయన కాపుగల్లునుంచి కోదాడకువచ్చి బ్యాంకులో జరిగిన విషయం చెప్పారు. వెంటనే బ్యాంకు అధికారులు ఉపేందర్‌ఖాతాలో రూ.48 వేలు డ్రా అయినట్లు తెలిపారు.

తాము బ్యాంకునుంచి ఎవరు ఫోన్ చేయలేదన్నారు. వెంటనే మోసానికి గురైనట్లు గ్రహించిన ఉపేందర్ రూరల్ పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఫోన్ చేసిన సెల్‌నెంబర్ ఆధారంగా నిందితుని అచూకీ తెలుసుకునేందుకు ప్రయత్నించగా ఆ నెంబర్ సిమ్ బీహర్ రాష్ట్రానికి చెందిన భగత్ గా గుర్తించారు. నిందితుడు షాపింగ్ ద్వారా ముంబైలో రూ.48వేల ఖర్చు చేసినట్లు తెలిసింది.

బ్యాంకు ఉద్యోగులమని చెప్పి..

బ్యాంకు ఉద్యోగులమని చెప్పి ఫోన్లుచేయడం, ఏటీఎం కార్డునెంబర్, పిన్ నెంబర్ చెప్పిన వెంటనే డబ్బులు డ్రాచేసుకుంటున్నారు. దీంతో ఖాతాదారులు తీవ్రంగా మోసపోతున్నారు. నూతనకల్‌లో ఇదేవిధంగా కూడా వెంకటరెడ్డి అనేరైతు మోసపోయాడు. నెలరోజుల క్రితం హలో మేము హైదరాబాద్ ప్రధాన బ్యాంకునుంచి మాట్లాడుతున్నాం. మీ బ్యాంకు ఖాతా నెంబరు ఎంత? అదంతా మీకెందుకు అని అవతలనుంచి సమాధానం వస్తే ఏటియమ్ కార్డులో మీ పాస్‌వర్డ్ నెంబర్లు మారుస్తున్నాం. మీరు మార్చుకోకుంటే ఇబ్బందిపడతారు అని చెప్తున్నారు. నిజమనుకుని ఖాతా నెంబర్‌తోపాటు ఏటీఎం పాస్‌వర్డ్ నెంబర్లు చెప్పేయడం, మోసపోవడం సామాన్యుల వంతమవుతోంది.

మీకు మా లాటరీ తగిలింది. మీపేరుతో కోటి లాటరీ వచ్చింది. దానికి కొన్ని పన్నులు మీరు కట్టాల్సి ఉంటుంది. మా ఖాతా నెంబరుకు మీరు డబ్బు జమ చేసిన వెంటనే లాటరీ సొమ్ము వస్తుంది. అనగా వెంటనే ఆడబ్బును కట్టేసి లాటరీకోసం వేచి చూడటం అత్యాశకు పోయి ఉన్న డబ్బు చేజార్చుకోవడం వంటి కేసులు ఎక్కువవుతున్నాయి.

డబ్బులకు కార్డులు కూడా అవసరం లేదు..


బ్యాంకు ఖాతా తీసుకెళ్ళడం.. విత్ డ్రాయల్ పేపర్‌పై వివరాలు నమోదు చేయడం క్యాషియర్ దగ్గర తీసుకెళ్లడం.. ఇది బ్యాంకులో డబ్బులు తీసుకునేందుకు ఉండే ప్రక్రియ. ఆన్‌లైన్ బ్యాంకులు వచ్చాక ఏటీఎం కార్డులనుంచి డబ్బులు తీసుకునే కలిగింది. అయితే అసలు బ్యాంకు ఖాతా పుస్తకం, ఏటీఎం కార్డు కూడా తమ నగదును అవసరాలకు వాడుకోవచ్చును. అదెలాగంటే ఏటీఎం కార్డు ముందుభాగంలో ఉండే 20 నెంబర్లు. సీఎస్‌సీ నెంబరు, పాస్‌వర్డు గుర్తుంటే చాలు... ప్రపంచంలో ఎక్కడినుంచి అయినా ఆన్‌లైన్‌లో డబ్బులు తీసుకోవచ్చు. స్మార్ట్ ఫోన్‌నుంచే మనకు కావల్సిన వస్తువును పొందవచ్చు. నగదు ఉపసంహరణలు, పొదుపు కూడా చేసుకోవచ్చు. ఏదైనా సమాచారాన్ని బ్యాంకు కోరితే. ఇవ్వాలన్నా.. ఖాతాదారుడు ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్నా నేరుగా బ్యాంకుకు వెళ్లడం ఎంతో శ్రేయస్కరం. ఫోన్‌లో ఏ బ్యాంకు అధి కారి ఖాతాదారుడు ఆన్‌లైన్ ఖాతా నెంబరు, పాస్‌వర్డు నెంబరు అడగరు. ఒకవేళ అలా అడుగుతున్నారంటే తప్పనిసరిగా అది రాంగ్ కాల్‌గా గుర్తించాలి. ఫోన్ చేసినా వెంటనే బ్యాంకును సంప్రదించి పోలీసులకు ఫిర్యాదు చేస్తే మోసాలకు కళ్లెం పడతుంది.



బ్యాంకుల నుంచి ఎవరు ఫోన్ చేయరు...

బ్యాంకర్ల పేర్లతో ఆన్‌లైన్ ఖాతాలు, ఏటీఎం కార్డు నెంబర్లు మారుస్తామని చెప్పి కేటుగాళ్లలు చేస్తున్న మోసాలపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. ఖాతాదారుడు ఏటీఎం పాస్‌వర్డు వివరాలను బ్యాంకు కు అవసరం ఉండదు. బ్యాంకు అధికారులు, సిబ్బందిని కలవకుండా ఏ సమాచారాన్ని మూడో వ్యక్తులకు ఇవ్వకూడదు.

రమణారెడ్డి, డీఎస్పీ



ప్రపంచంలో ఎత్తయిన జలపాతం?

భూమి - ఆవరణాలు

1. 1492లో భారతదేశానికి చేరాలని బయలు దేరిన కొలంబస్‌ది ఏ దేశం?
ఎ) స్పెయిన్ బి) పోర్చుగల్
సి) ఇంగ్లండ్ డి) ఇటలీ

2. ఐరోపా నుంచి పశ్చిమ దిశగా బయలుదేరిన కొలంబస్ ఏ దీవులకు చేరుకున్నాడు?
ఎ) ఇండోనేషియా బి) ఫిలిప్పీన్స్
సి) కరేబియన్ డి) జపాన్

3. భూమి ఎటువైపు భ్రమణం చేస్తుంది?
ఎ) పడమర నుంచి తూర్పునకు
బి) తూర్పు నుంచి పడమరకు
సి) ఉత్తరం నుంచి పశ్చిమానికి
డి) దక్షిణం నుంచి ఉత్తరానికి

4. ఉత్తర, దక్షిణ ధృవాల ద్వారా భూమి మధ్యగా గీసిన ఊహా రేఖను ఏమంటారు?
ఎ) కక్ష్య బి) అక్షం
సి) భూ నాభి డి) భూమధ్య రేఖ

5. 180^0 తూర్పు, పశ్చిమ రేఖాంశానికి మరో పేరు?
ఎ) గ్రీనిచ్ రేఖాంశం బి) 0^0 రేఖాంశం
సి) అంతర్జాతీయ దినరేఖ డి) భూమధ్య రేఖ

6. వీటిలో భూమిని సమాన అర్ధగోళాలు చేసేది?
ఎ) గ్రీనిచ్ రేఖ బి) భూమధ్య రేఖ
సి) అంతర్జాతీయ దిన రేఖ డి) 0^0 రేఖాంశం

7. 'లాటిట్యూడో' అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?
ఎ) లాటిన్ బి) గ్రీక్
సి) రోమన్ డి) అరబిక్

8. లాటిట్యూడ్ అంటే అర్థం?
ఎ) పొడవు బి) నిలువు
సి) దూరం డి) వెడల్పు

9. Hemisphereలో Hemi అంటే అర్థం?
ఎ) అక్షాంశం బి) రేఖాంశం
సి) సగభాగం డి) పావు భాగం

10. అక్షాంశాల్లో పొడవు అనే పదానికి సమాన అర్థం ఇచ్చే పదం?
ఎ) లాటిట్యూడ్ బి) లాటిట్యూడో
సి) లాంగిట్యూడ్ డి) మెరిడియన్

11. వీటిలో రేఖాంశాలకు సంబంధించి సరికానిది?
ఎ) ఇవి పూర్తి వృత్తాలు కావు
బి) ప్రతి రేఖాంశం ప్రతి అక్షాంశాన్ని ఛేదిస్తుంది
సి) మొత్తం రేఖాంశాలు 180
డి) లండన్ లోని గ్రీన్ విచ్ రేఖాంశాన్ని 0^0 రేఖాంశం అంటారు

12. వీటిలో అక్షాంశాలకు సంబంధించి సరికానిది?
ఎ) ఇవి సమాంతర వృత్తాలు
బి) ధృవాల వైపునకు వెళ్తున్న కొద్దీ చిన్నవిగా అవుతాయి
సి) వీటి సంఖ్య 180
డి) భూమధ్య రేఖకు ఉత్తర ధృవానికి మధ్య భాగాన్ని దక్షిణార్ధగోళం అంటారు

13. యాంటి మెరిడియన్ అంటే?
ఎ) 180^0 రేఖాంశం బి) 90^0 అక్షాంశం
సి) 60^0 అక్షాంశం డి) 0^0 రేఖాంశం

14. భూమి ఒక డిగ్రీ మేర కదలడానికి ఎంత సమయం పడుతుంది?
ఎ) 15 ని. బి) 30ని. సి) 1ని. డి) 4ని

15. మధ్యాహ్న రేఖలు అని వేటిని అంటారు?
ఎ) అక్షాంశాలు బి) రేఖాంశాలు
సి) ఆయన రేఖలు డి) ధృవాలు

16. గ్రీనిచ్ కంటే భారత కాలమానం?
ఎ) 5.30 గం. ముందు బి) 5.30 గంట వెనక
సి) 3.30గం. ముందు డి) 3.30 గంట వెనక

17. సముద్ర ప్రవాహాలు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి ప్రవహించడాన్ని ఏమంటారు?
ఎ) పోటు పాటులు బి) ప్రవాహాలు
సి) తరంగాలు డి) పైవేవీ కావు

18. సముద్ర ఉపరితల నీటి మట్టం హెచ్చు, తగ్గులను ఏమంటారు?
ఎ) పోటు పాటు బి) ప్రవాహాలు
సి) తరంగాలు డి) అలలు

19. సముద్రంలో నీటి మట్టం ప్రతి రోజూ పెరగడాన్ని, తగ్గడాన్ని ఏమంటారు?
ఎ) పోటు పాటు బి) ప్రవాహాలు
సి) తరంగాలు డి) అలలు

20. 'లితో' అంటే గ్రీక్ భాషలో అర్థం?
ఎ) బంతి బి) రాయి సి) నీరు డి) ఆవిరి

21. 'అట్మాస్ఫియర్'లో అట్మాస్ అనే గ్రీక్ పదానికి అర్థం?
ఎ) ప్రాణ వాయువు బి) నత్రజని
సి) జీవం డి) నీటి ఆవిరి


22. మధ్యధరా సముద్ర ద్వీప స్తంభం అని ఏ అగ్ని పర్వతాన్ని అంటారు?
ఎ) మౌంట్ పీలే బి) ఫుజియమా
సి) స్ట్రాంబోలి డి) ఏదీ కాదు

23. 'కిలిమంజారో' అగ్ని పర్వతం ఏ దేశంలో ఉంది?
ఎ) జపాన్ బి) ఇటలీ
సి) ఈక్వెడార్ డి) టాంజానియా

24. వీటిలో భారతదేశంలోని అగ్ని పర్వతం?
ఎ) నార్కొండం బి) మౌంట్ వెసువియస్
సి) మాయన్ డి) కోటోపాక్సి

టిఆర్‌టి - 2017

సోషల్ స్టడీస్ కంటెంట్



25. సజీవంగా ఉన్న 3/4వ వంతు అగ్ని పర్వతాలు ఏ మహా సముద్ర అంచున ఉన్నాయి?
ఎ) హిందూ బి) అట్లాంటిక్
సి) ఆర్కిటిక్ డి) పసిఫిక్

26. ఉష్ణోగ్రతల్లో మార్పుల వల్ల శిలలు బలహీనమై, పగిలిపోయే ప్రక్రియను ఏమంటారు?
ఎ) క్రమక్షయం బి) రవాణా
సి) శిలాశైథిల్యం డి) నిక్షేపణ

27. గాలి, నీటి శక్తుల కారణంగా భూమి ఉపరితలంపై పొరలు కొట్టుకుపోవడాన్ని ఏమంటారు?
ఎ) క్రమక్షయం బి) రవాణా
సి) శిలా శైథిల్యం డి) నిక్షేపణ

28. కొలొరాడో నది ప్రత్యేకత?
ఎ) యూరప్‌లో అతి పెద్దనది
బి) అతిపెద్ద జలపాతాన్ని కలిగి ఉంది
సి) అతి పెద్ద అగాధ ధరిని కలిగి ఉంది
డి) ఏడారి ప్రాంతంలో ప్రవహించేది

29. గోదావరి నదిపై బైసన్ గార్జ్ ఎక్కడుంది?
ఎ) రాజమండ్రి బి) పాపికొండలు
సి) బాసర డి) కందకుర్తి

30. నదులు V ఆకారం లోయను ఎక్కడ ఏర్పాటు చేస్తాయి?
ఎ) పర్వత ప్రాంతాల్లో బి) మైదాన ప్రాంతాల్లో
సి) సముద్ర తీరాల్లో డి) పైవేవీ కావు

31. ప్రపంచంలో ఎత్తయిన జలపాతం?
ఎ) నయాగరా బి) ఎంజెల్
సి) టుగెలా డి) జోగ్

32. ఎంజెల్ జలపాతం ఏ నదిపై ఉంది?
ఎ) చురుణ్ బి) అమెజాన్
సి) ఓల్గా డి) నైలు

33. భారతదేశంలో ఎత్తయిన జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
ఎ) మహానది బి) దామోదర్
సి) శబర్మతి డి) శరావతి

34. వీటిలో ప్రపంచంలో అతిపెద్ద డెల్టాను కలిగి ఉన్న నది?
ఎ) గంగా బి) సింధూ
సి) గోదావరి డి) కృష్ణా

35. U ఆకారపు లోయలను ఏర్పాటు చేసేవి?
ఎ) నదులు బి) సముద్రాలు
సి) గాలులు డి) హిమానీ నదాలు

36. ట్రోపో ఆవరణం సగటు ఎత్తు ఎన్ని కి.మీ.?
ఎ) 8 బి) 10 సి) 13) డి) 18

37. ట్రోపో ఆవరణం ఎత్తు ఎక్కువగా ఎక్కడ ఉంటుంది?
ఎ) భూమధ్య రేఖ బి) ధృవాలు
సి) ఆయన రేఖలు డి) పైవన్నీ

38. నీటి బిందువులు, బాష్పీభవనం, అవపాతం ఏ పొరలో కనిపిస్తాయి?
ఎ) ట్రోపో బి) స్ట్రాటో సి) థర్మో డి) మిసో

39. అన్నిటి కంటే పైన ఉండే ఆవరణం?
ఎ) స్ట్రాటో బి) మిసో సి) థర్మో డి) ఎక్సో

40. ఓజోన్ పొర ఏ ఆవరణంలో ఉంటుంది?
ఎ) ట్రోపో బి) స్ట్రాటో సి) థర్మో డి) మిసో

41. అయానో ఆవరణం అని దేనికి పేరు?
ఎ) మిసో బి) థర్మో సి) ఎక్సో డి) స్ట్రాటో

42. వీటిలో ఎత్తుకు వెళ్తున్న కొద్దీ ఉష్ణోగ్రత తగ్గే ఆవరణం?
ఎ) స్ట్రాటో బి) మిసో సి) థర్మో డి) ట్రోపో

43. 'సాధారణ క్షీణతక్రమం' అంటే?
ఎ) పైకి వెళ్తున్న కొద్దీ ఉష్ణోగ్రత తగ్గడం
బి) వాతావరణ పీడనం క్రమంగా క్షీణించడం
సి) గాలిలో నీటి ఆవిరి శాతం తగ్గడం
డి) ఉష్ణోగ్రలు వేగంగా తగ్గడం

44. వీటిలో సమశీతోష్ణ మండలాల్లో వీచే పవనాలు?
ఎ) వ్యాపార పవనలు బి) పశ్చిమ పవనాలు
సి) ధృవ పవనాలు డి) ఆగ్నేయ పవనాలు

45. 'మౌసమ్' అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?
ఎ) హిందీ బి) గ్రీక్ సి) అరబిక్ డి) రోమన్

46. 'చినూడ్' అనే పదానికి అర్థం?
ఎ) భారీ వర్షం బి) మంచును తినేది
సి) మంచు తుపాను డి) వడగాలులు

47. ఆల్ప్స్ పర్వతాల మీదుగా వీచే ఉష్ణ పవనం?
ఎ) చినూక్ బి) ఫోన్ సి) లూ డి) ప్యూనా

48. భారతదేశంలో మే-జూన్ నెలల్లో వీచే పవనాలు?
ఎ) పాంపెరొ బి) ప్యూనా సి) చినూక్ డి) లూ

49. బాగా ఎత్తులో ఉన్న మేఘాలను ఏమని పిలుస్తారు?
ఎ) సిర్రస్ బి) క్యుములస్
సి) నింబస్ డి) స్ట్రాటస్

50. ఒరోజెనిక్ వర్షపాతం అని దేనిని అంటారు?
ఎ) సంవాహన వర్షపాతం బి) పర్వతీయ వర్షపాతం
సి) చక్రవాత వర్షపాతం డి) పైవేవీ కావు

51. సైక్లోన్ అనే ఇంగ్లీష్ పదానికి మూలమైన గ్రీక్ పదం 'కైక్లోస్' అంటే అర్థం?
ఎ) తుఫాను
బి) చక్రీయ వర్షపాతం
సి) తిరుగుతున్న
డి) భారీ వర్షం



నూతిపల్లి బాలరాజ్
స్కూల్ అసిస్టెంట్

52. వాతావరణంలో అదృశ్యంగా ఉన్న నీటి ఆవిరిని ఏమంటారు?
ఎ) ద్రవీభవనం
బి) బాష్పీభవనం
సి) ఆర్ద్రత
డి) అవపాతం

53. అవపాతం ఏ రూపంలో ఉంటుంది?
ఎ) వర్షం బి) మంచు
సి) తుషారం, వడగండ్లు డి) పైవన్నీ

54. గాలి వేగాన్ని కొలిచే పరికరం?
ఎ) హైగ్రో మీటర్ బి) అనిమో మీటర్
సి) స్పీడో మీటర్ డి) భారమితి

55. ఆక్స్‌భౌ సరస్సులు వేటి ద్వారా ఏర్పడతాయి?
ఎ) గాలి ప్రవాహాలు బి) క్రమక్షయం
సి) నదీ ప్రవాహాలు డి) సముద్ర ప్రవాహాలు

56. జెట్ విమానాలు ఎగరడానికి అనుకూలమైన పొర?
ఎ) ట్రోపో ఆవరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) మిసో ఆవరణం డి) థర్మో ఆవరణం

57. పశువులకిచ్చే ఔషధాల్లో డైక్లోఫినాక్‌ను వాడటం వల్ల అంతరించే స్థితికి చేరిన జాతి?
ఎ) పిచుకలు బి) రాబందులు
సి) చిరుతలు డి) పైవన్నీ

58. క్యోటో ప్రోటోకాల్ తీర్మానం చేసిన సంవత్సరం?
ఎ) 1995 బి) 1997 సి) 2000 డి) 2002

59. క్యోటో ప్రోటోకాల్ ప్రకారం హరిత గృహ వాయువును ఎంత శాతం కంటే తక్కువ చేయాలని తీర్మానించారు?
ఎ) 2 బి) 3.7 సి) 5.2 డి) 6.4

60. ఏ గడ్డి భూములను యురేషియాలో 'స్టెప్పీలు' అంటారు?
ఎ) ఉష్ణమండల బి) సమశీతోష్ణ మండల
సి) టండ్రా డి) పైవేవీ కావు

Answers

1) డి	13) ఎ	25)డి	37) ఎ	49) ఎ
2) సి	14) డి	26)సి	38) ఎ	50) బి
3) ఎ	15) బి	27)ఎ	39) డి	51) సి
4) బి	16) ఎ	28)సి	40) బి	52) సి
5) సి	17) బి	29)బి	41) బి	53) డి
6) బి	18) సి	30)ఎ	42) డి	54) బి
7) ఎ	19) ఎ	31) బి	43) ఎ	55) సి
8) డి	20) బి	32) ఎ	44) బి	56) బి
9) సి	21) డి	33) డి	45) సి	57) బి
10)సి	22) సి	34) ఎ	46) బి	58) బి
11) సి	23) డి	35) డి	47) బి	59) సి
12) డి	24) ఎ	36) సి	48) డి	60) బి

స్కాలర్‌షిప్స్

న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ & ట్రైనింగ్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్-2018

స్కాలర్‌షిప్స్ సంఖ్య: 650

జనరల్ స్కాలర్‌షిప్స్: 375, ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫ్యామిలీస్: 125, ట్రైబల్ కల్చర్/ ఎస్టీ స్టూడెంట్స్: 100, డిఫరెంట్లీ ఏబుల్డ్: 20, క్రియేటివ్ రైటింగ్/లిటరసీ ఆర్ట్స్: 30

స్కాలర్‌షిప్: సంవత్సరానికి రూ.3,600. ప్రత్యేక శిక్షణ ట్యూషన్ ఫీజుల కింద సంవత్సరానికి రూ.9,000 రీయింబర్స్ చేసుకోవచ్చు.

విభాగాలు: మ్యూజిక్, డాన్స్, డ్రామా, పెయింటింగ్, స్కల్ప్చర్, క్రాఫ్ట్స్, లిటరరీ ఆర్ట్స్ ....

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ **చివరి తేదీ:** 2018 జనవరి 31

ఉచిత దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు: CCRT Regional Centre, Opp CII, New Google Office, Madhapur to Kondapur Main Road, Madhapur, Hyderabad - 500084

చిరునామా: Centre For Cultural Resources And Training, Plot No. 15 A, Sector - 7, Dwarka, New Delhi - 110075 **వెబ్‌సైట్:** www.ccrtindia.gov.in

ఫెలోషిప్స్

ఎన్ఐటి రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జూనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

జూనియర్ రీసెర్చ్ ఫెలో: 01

అర్హత: ఎంటెక్/ఎంఇ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్)

ఫెలోషిప్: మొదటి రెండు సంవత్సరాలు రూ.25,000. చివరి సంవత్సరం రూ.28,000.

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 10

చిరునామా:
Asst. Registrar, SRICCE,
National Institute of Technology,
Rourkela–769 008

వెబ్‌సైట్:
http://nitrkl.ac.in/OldWebsite/Jobs_Tenders/5ProjectFellowships/Default.aspx

SSC CGL TIER-II *MODEL PAPER*

ENGLISH LANGUAGE AND COMPREHENSION

Directions (1-20): The first and the last parts of the sentence are numbered 1 & 6. The rest of the sentence is split into four parts and named R Q, R, and S. These four parts are not given in their proper order. Read the sentence and find out which of the four combinations is correct. Then find the correct answer and indicate it in the Answer Sheet.

1. Today, the earth has many satellites besides the moon.
P. But the pull of the earth keeps them from doing so.
Q. The artificial satellites do not fall because they are going too fast to do so.
R. They are the artificial satellites made by man and very much smaller than the moon.
S. As they speed along, they tend to go straight off into space.
6. As a result, they travel in an orbit round the earth,
(A) QPSR (B) PRQS (C) SPQR (D) RQSP

2. 1. Love is one of the earliest of human passions.
P. It is also one of the sweetest.
Q. Love should be directed towards a worthy object.
R. But, like all strong passions it may, if not well regulated and controlled, lead us into misery.
S. Or it will prove in the end a source of bitterness.
6. Love, moreover, looks forward to reciprocation,
(A) RQPS (B) PRQS (C) PQSR (D) QRPS

3. 1. A rocket, burns a fuel that makes a great deal of gas at the back of the rocket.
P. Ordinary fuel will burn only in air, because it needs the oxygen in the air.
Q. A rocket can, therefore, travel outside the atmosphere in space where there is no air.
R. This gas pushes against the rocket and sends it forward.
S. However, rocket fuels have their oxygen in them and so they burn without air.
6. In fact, it will travel faster in space than in the air because the friction of the air is not there to slow it down.
(A) QSRP (B) RPSQ (C) SQRP (D) PRQS

4. 1. Some of the other patrons are even more of a problem than the theatre itself.
P.They make noises and create disturbances at their seats.
Q. Some act as if they were at home in their own living room watching the TV set.
R. People are often messy, so that you're constantly aware of all the food they're eating.
S. Many people in the theatre often show themselves to be inconsiderate.
6. People are also always moving around near you,creat ing a disturbance and interrupting your enjoyment of the movie.
(A) SPQR (B) PSRP (C) QRSP (D) RSQP

5. 1. A friend's rudeness is much more damaging than a stranger's.
P. You feel hurt instead of angry.
Q. You feel that you're being taken for granted
R. When a friend says sharply. "I don't have time to talk to you now."
S. When a friend shows up late for lunch or a shopping trip, with no good reason.
6. Friends, after all, are supposed to make up for the thoughtless cruel ties of strangers.
(A) RPSQ (B) PRSQ (C) SPQR (D) QSPR

6. 1. Even though
P. the movie 'Avatar'
Q. at the Box Office
R. is doing wonders
S. some depict the movie as
6. being racist.
(A) SRPQ (B) PRQS (C) QSPR (D) RSPQ

7. 1. The dollar has been
P. and markets
Q. weak for months
R. have been fretting
S. over a host of
6. potential economic worries.
(A) PQRS (B) SRPQ (C) QRPS (D) QPRS

8. 1. Miffed over the issue
P. of not being given
Q. Chetan Bhagat continues
R. to spew anger
S. credit for the film '3 Idiots'
6. through his blog.
(A) RSPQ (B) PSQR (C) SPQR (D) SRPQ

9. 1. The developer of
P. leading real estate
Q. one of the
R. is Emma properties
S. the Burj Dubai project
6. developers in Dubai.
(A) PQSR (B) QSRP (C) SRQP (D) PSRQ

10. 1. The agencies shall submit the bid documents
P. their technical bid
Q. along with definite
R. documentary proof of
S. eligibility criteria in
6. as clearly mentioned.
(A) QRSP (B) QPRS (C) SRPQ (D) PQSR

11. 1. The Indian hockey players
P. have refused
Q. the training camp
R. to attend
S. and have gone
6. on an indefinite strike.
(A) QPSR (B) SRPQ (C) PQRS (D) PRQS

12. 1. Though things are
P. slowly fading away
Q. looking a little brighter
R. and recession is
S. the job market still remains
6. a little volatile.
(A) SRPQ (B) QRPS (C) SPQR (D) PQSR

13. 1. Inherited $ 3000 but it was not sufficient to start a zoo.
P. I discovered that most dealers would cram twenty creatures into a cage.
Q. So I decided to become an animal collector for zoos.
R. If they survived, they increased the price of the survivors.
S. But it proved to be a short lived career.
6. My cages were spacious and the animals well looked after: so I lost all my money.
(A) SQPR (B) QPSR (C) QSPR (D) PQSR

14. 1. It was not the sort of prize one could carry home at short notice.
P. However, they could make an exception in my case.
Q. He pointed at a notice that winners had to remove their prizes immediately.
R. They agreed to keep the engine at the grounds for a few days.
S. So I asked the showman if he could help me to transport it.
6. Then I would have to make my own arrangements to take it out.
(A) RSQP (B) SQPR (C) PRSQ (D) QSRP

15. 1. One day at school, Newton was kicked by a bigger boy from a higher class.
P. He also decided to beat him at lessons, and this made him study harder.
Q. So he turned on the bigger boy and gave him a good beating.
R. The kicking made Newton very angry.
S. After that he improved in his studies.
6. Perhaps the big boy who kicked Newton did a service to the world.
(A) QRSP (B) SPRQ (C) RSPQ (D) RQPS

16. 1. Newton's head was so full of ideas that he was often quite lost in his thoughts.
P. For a long time his guests waited for him to return.
Q. Soon the wine, the dinner and the guests were all forgotten.
R. Once, when he was entertaining some guests, he went out of the room to fetch some wine.
S. On his way to the wine cellar he passed his work table.
6. They searched and found him hard at work in his study.
(A) SQRP (B) RSQP (C) QPSR (D) PSRQ

17. 1. Socrates
P. never to make
Q. a great Greek Philosopher
R. and had resolved
S. tried hard to control himself
6. a show of his temper.
(A) SRPQ (B) QSRP (C) QSPR (D) PQRS

18. 1. Most editors
P. set aside pages or columns
Q. of magazines and newspapers
R. on events of the day
S. for letters of comment
6. or on articles in the publication.
(A) PQRS (B) QPSR (C) QPRS (D) RPQS

19. 1. Life was
P. had a way of leaving
Q. interests that Ross
R. the work for his examinations
S. so full of other
6. to the last minute.
(A) PRQS (B) SQPR (C) RQSP (D) SRQP

20. 1. My aunt and mother
P. to buy sweet-sour candies
Q. just to get
R. give us money
S. rid of us
6. in the afternoon.
(A) PQRS (B) RPQS (C) QRPS (D) SRPQ

Directions (21-40): Find out which part of a sentence has an error and blacken the oval (⬬) corresponding to the appropriate letter (A, B, C). If a sentence is free from error, blacken the oval corresponding to (D) in the Answer Sheet.

21. Not only most of the popular tele-serials in India are illogical (A) / in their story line (B) / but also crude in their presentation. (C) / No error (D).
22. I am trying to convince my brother (A) / for the last two days to come (B) / and live with me till father's anger cools down. (C) / No error (D).
23. It is a pity that a son (A) / born from very good parents (B) / should live a life of misery and deprivation of the worst order. (C) / No error (D).
24. I would have asked my friend (A) / to leave my house at once(B) / if my father would not have been at home and awake. (C) / No error (D).
25. My friends Rishi and Sohan (A) / are very industrious and sincere (B) / but I like the latter most. (C) / No error (D).
26. At night, a galaxy of stars are seen in the sky (A) / but in the light of the sun (B) / we are unable to see them. (C) / No error (D).
27. Nothing but books were set on fire in the building (A)/and other things (B) / remained intact. (C)/No error (D).
28. Cannot you see that the gentry (A) / is objecting to loud music ? (B) / You cannot play loud music here. (C) / No error (D).
29. Sir, your responsibilities includes (A) / working with the editors on all aspects (B) / of the editorial process. (C) / No error (D).
30. Please never insist to go out alone (A) / or I will have to (B) /lock you in the room. (C) /No error (D).
31. Reformatory measures adopted by the government (A)/ indicate that 1991 marked (B) / the end of an era. (C) / No error (D).
32. While grouping the words (A) / care have been taken to include the role (B) /that grammar plays in a language. (C) / No error (D).
33. Between the years 2000 from 2003 (A) /I worked as (B)/ the centre head of a small institute. (C)/No error (D).
34. She dare not to go out in a dark night, (A) / because she is a very (B) / timid kind of creature. (C)/No error (D).
35. Distrust seems to be a factor (A) / borne out of (B) / prevailing circumstances. (C) / No error (D).
36. America is neither in favour of arms race (A) / or in favour of (B) / simple nuclear disarmament. (C) / No error (D)
37. Naturalisation is the (A) / process by which (B) / a immigrant becomes a citizen of his new country. (C) / No error (D).
38. A high fat diet not only increases the risks (A) / of heart ailments (B) / however also that of other disorders. (C) / No error (D).
39. When two vowel sounds occurs in direct succession, (A) / the transition between them (B) / is often difficult to make.(C) / No error (D).
40. The perquisites was paid to (A) / avoid the impasse altogether, (B) /and to facilitate smooth functioning of the organization. (C) / No error(D).

KEY							
1. D	6. B	11. D	17. B	23. B	29. A	35. B
2. B	7. D	12. B	18. B	24. C	30. A	36. B
3. B	8. B	13. C	19. B	25. C	31. B	37. C
4. C	9. C	14. B	20. B	26. A	32. B	38. C
5. A	10. A	15. D	21. A	27. A	33. A	39. A
		16. B	22. A	28. *	34. A	40. A

(*): 'are' in place of 'is' as genttry is plural noun. Change 'cannot' into 'can't'

పై ప్రశ్నపత్రాన్ని 'నంద్యాల అకాడమి' నిపుణుల బృందం రూపొందించింది.

(మిగతా రేపటి పేజీలో)

ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు



ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.

వయసు: 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించినవారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా

ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఏప్రిల్ 8

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

దరఖాస్తు ప్రారంభం: 2018 జనవరి 16

చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 16

వెబ్‌సైట్: http://cse.ap.gov.in/DSE/

సంక్షిప్తం

గీత కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

రామగిరి, జనవరి 5 : ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి మృతి చెందిన గీత కార్మికుడు రావుల నర్సింహ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చెవుగాని సీతారాములు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

నల్లగొండ విద్య : ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి పడి మృతి చెందిన పానగల్లుకు చెందిన రావుల నర్సింహా కుటుంబానికి తనవంతుగా సహకారం అందించి అండగా ఉంటానని తిప్పర్తి జడ్పీటీసీ తండు సైదులు గౌడ్ అన్నారు. శుక్రవారం పానగల్లులోని ఆయన స్వగృహం వద్ద నర్సింహా మృతదేహాన్ని నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

బుడిగ జంగాల సమస్యలు పరిష్కరించాలి : టీమాస్

కనగల్, జనవరి 5 : బుడిగ జంగాల సమస్యలు పరిష్కరించాలని టీమాస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన కనగల్‌లోని బుడగల జంగాల కాలనీలో పర్యటించి వారి స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో వారు మాట్లాడుతూ బుడగ జంగాల కాలనీల్లో కనీస మౌళిక వసతులు కరువయ్యాయన్నారు. కొంత మంది సిబ్బంది ఓటరు నమోదు కోసం వారి నుంచి రూ 150 చొప్పున వసూలు చేసినట్లు ఆరోపించారు. అక్రమ వసూళ్లకు పాల్పడిన సదరు సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీమాస్ నాయకులు ప్రభావతి, పాలకూరి శంకర్‌గౌడ్, లింగస్వామి, సైదులు, అక్రం పాల్గొన్నారు.

సతీష్ మృతదేహాన్ని సందర్శించిన కంచర్ల

నల్లగొండ విద్య, జనవరి 5 : జిల్లా కేంద్ర ఆస్పత్రి మార్చురీలో ఉన్న ఎన్జీ కళాశాల టీఆర్‌ఎస్వీ కార్యదర్శి దుబ్బాక సతీష్ మృతదేహాన్ని టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్ చార్జి కంచర్ల భూపాల్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చి మాట్లాడారు. మంత్రి జగదీష్‌రెడ్డితో మాటాడి ప్రభుత్వం తరపున పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఆ కుటుంబానికి ఎళ్లవేళలా అండగా ఉంటానన్నారు. ఆయన వెంట టీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శులు కట్టా శ్రీను, నాగార్జున, నాయకులు మందడి సైదిరెడ్డి, పెద్దగోని వెంకన్న, ఎడ్ల శ్రీనివాస్ ఉన్నారు.

దుబ్బాక సతీష్ మృతి సంఘానికి తీరని లోటు

ఎన్జీ కళాశాల టీఆర్‌ఎస్వీ కార్యదర్శి దుబ్బాక సతీష్ మృతి సంఘానికి తీరని లోటని సంఘం జిల్లా కన్వీనర్ జిల్లా శంకర్ అన్నారు. సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీ కళాశాలలో శుక్రవారం సతీష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు రంజిత్, పట్టణ అధ్యక్షుడు నల్లగంతుల అరుణ్‌కుమార్, అశోక్, నవీన్, ప్రవీణ్, సింధు, మల్లిక, మహేష్ పాల్గొన్నారు.

ఉద్యమకారులకు గుర్తింపు

▸▸తెలంగాణకు జరిగిన అన్యాయాలపై పోరాడాం ▸▸ గుర్తించి కేసీఆర్ పట్టం కట్టారు ▸▸ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు బోయిళ్ల విద్యాసాగర్



పేదరికంలో మారుమూల గ్రామంలో పుట్టినా పట్టుదలతో చదివి ఉన్నత విద్యను అభ్యసించాడు. హైదరాబాద్‌లో చదివే సమయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాలని నిర్ణయించుకున్నాడు. అప్పుడే టీఆర్‌ఎస్ ఆవిర్భవించింది. తన సంకల్పానికి తగ్గట్టుగానే పార్టీ ఏర్పాటు కావడంతో పార్టీలో పనిచేసేందుకు ముందుకు సాగాడు. ఎంతోమంది మేధావులకు పుట్టినిల్లు అయిన ఉస్మానియా యూనివర్సిటీలో తెలంగాణ నినాదాన్ని గొంతెత్తి చాటాడు. తెలంగాణకు విద్య, ఉద్యోగ రంగాల్లో జరుగుతున్న అన్యాయాన్ని విద్యార్థులకు వివరించసాగాడు. తాను చేసిన పోరాటానికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని నమ్మాడు. ఆ నమ్మకమే అతనికి సీఎం కేసీఆర్ ఇటీవల ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిని చేసింది. అతడే సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం యడవెల్లి గ్రామానికి చెందిన బోయిళ్ల విద్యాసాగర్. నాటినుంచి నేటి వరకు జరిగిన పరిణామాలను ఆయన 'ఆంధ్రజ్యోతి'తో పంచుకున్నారు.

(కలెక్టరేట్, సూర్యాపేట)

ఉద్యమ నేపథ్యం..

యూనివర్సిటీలో చదివే సమయంలో విద్య, ఉద్యోగ రంగాల్లో తెలంగాణ వారికి జరుగుతున్న అన్యాయాలు తెలిశాయి. ఆ సందర్భంలో ప్రశ్నించాలంటే భయంగా ఉండేది. ఆ తరుణంలో 2001లో కేసీఆర్ తెలంగాణ సాధన కోసం నక్లెస్ రోడ్డులో జలదృశ్యం వద్ద పార్టీని ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లా. అప్పటి నుంచి ఉద్యమం కోసం పనిచేశాను.అనంతరం యూనివర్సిటీలో టీఆర్‌ఎస్వీని ఏర్పాటు చేశాను. 2002 నుంచి 2006వరకు ఉస్మానియా యూనివర్సిటీలో టీఆర్‌ఎస్వీ ఇన్‌చార్జిగా కొనసాగాను. తర్వాత 2008 వరకు గ్రేటర్ హైద్రాబాద్ టీఆర్‌ఎస్వీ ఇన్‌చార్జిగా పనిచేశా. అప్పటి నుంచి 2011 వరకు టీఆర్‌ఎస్ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టాను. తర్వాత ఉస్మానియా ఆసుపత్రిలో తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్‌లో కౌన్సిలర్‌గా ఉద్యోగం చేస్తున్నాను. తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్నాను.

పనిచేసిన వారికి పట్టం కడుతున్న సీఎం కేసీఆర్..

తెలంగాణ సాధన కోసం ఉద్యమంలో, పార్టీ అభివృద్ధి కోసం నేడు పని చేసిన, చేస్తున్న వారికి సీఎం కేసీఆర్ పిలిచి మరి పట్టం కడుతున్నారు. కొన్ని కారణాల వల్ల ఇటీవల నేను పార్టీకి దూరంగా ఉన్నాను. అయినప్పటికీ తాను తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడిగా పని చేసిన వ్యక్తిని కావడంతో నన్ను గుర్తించుకొని ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియమించారు. ఉద్యమంలో ఉన్న వారు సీఎం కేసీఆర్‌పై నమ్మకం, చిత్తశుద్ధితో ఉంటే ఏనాటికైనా గుర్తింపు లభిస్తుంది. నీతి నిజాయితీ గల పార్టీ అంటే టీఆర్ఎస్. ఎందుకంటే పదవుల కోసం ఎంత మంది డబ్బు ఉన్న వారు డబ్బులు ఆశ చూపినా వారికి పదవులు ఇవ్వడంలేదు. ఉద్యమంలో పనిచేసిన వారికే పదవులు దక్కుతున్నాయి.అందుకు ఉదాహరణ నేనే.

సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీష్‌రెడ్డికి కృతజ్ఞతలు...

తనపై నమ్మకంతో ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియామకం చేసిన సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీష్‌రెడ్డికి కృతజ్ఞతలు. వాళ్లకిఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తా. భవిష్యత్‌లో పార్టీ అభివృద్ధి, ఇతర కార్యక్రమాలు ఏవి అప్పగించిన బాధ్యతగా పనిచేస్తా.

▸▸ పేద కుటుంబంలో జననం..

మాది సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం యడవెల్లి గ్రామం. నా తల్లిదండ్రులు బోయిళ్ల రామచంద్రయ్య, గౌరమ్మ. 10 ఆగస్టు 1973లో జన్మించా. నాకు చెల్లెలు లలిత ఉంది. ఒకటి నుంచి నాలుగో తరగతి వరకు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివా. ఐదో తరగతి మాత్రం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని తాళ్లగడ్డలోని వెంకటనర్సింహ్మాపురం పాఠశాలలో, 6 నుంచి 10వ తరగతి వరకు జిల్లా కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించాను. ఇంటర్మీడియట్‌ను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, డిగ్రీ హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని అంబేద్కర్ కళాశాలల్లో బీఏ విభాగంలో పూర్తిచేశా. తర్వాత ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ, ఎంఫిల్ పూర్తయింది. ప్రస్తుతం తెలుగులో పీహెచ్‌డీ చేస్తున్నాను. భార్య శ్వేత, కుమార్తె చిత్ర ఉన్నారు.



భార్య, కుమార్తెతో విద్యాసాగర్

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కంచర్ల భూపాల్‌రెడ్డి

కనగల్, జనవరి 5 : వచ్చే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్ చార్జి కంచర్ల భూపాల్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం ఆయన మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. రైతులకు సాగు ఖర్చుల కింద ప్రభుత్వం ఎకరాకు 4వేల చొప్పున సంవత్సరానికి 8వేలు ఇవ్వనుందన్నారు. మిషన్ భగరీథ పథకంతో ఇంటింటికి తాగునీరు సరఫరా చేసి ఫ్లోరిన్ పీడిత జిల్లాకు శాశ్వతంగా విముక్తి కల్పించనున్నట్లు తెలిపారు. ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా వంటి పథకాలతో టీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమంలో దేశంలో ముందు వరసలో ఉందన్నారు. నిరంతర విద్యుత్ నేపథ్యంలో రైతులు బోరు మోటర్లకు ఆటోమెటిక్ స్టాటర్లను తొలగించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజల్లో తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణయ్య, టీఆర్ఎస్ మండల అద్యక్షుడు కరీం పాష, నాయకులు బల్గూరి మల్లయ్యగౌడ్, ఐతగోని యాదయ్యగౌడ్, దాసరి వెంకన్న, సంజీవ, చిట్ల వెంకన్న, నర్సింగ్ కృష్ణయ్యగౌడ్, బద్రీ గౌడ్, బోయపల్లి జానయ్య, కద్దికట్టె సైదులు, వెంకటాద్రి, సుమన్, మండలి పరమేష్, బల్గూరి వెంకన్న, సిరసాల కిషన్, కట్ట శ్రీను, మామిడాల శివ పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధికి టీడీపీ నిరంతరం కృషి



గ్యార్‌మీ షరీఫ్ కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్

▸▸ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాదగోని

నల్లగొండ విద్య, జనవరి5 : టీడీపీ ఎల్లప్పుడూ మైనార్టీల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఉర్సు ఉత్సవాల్లో భాగంగా 22వ వార్డులో సయ్యద్ లతీఫ్ బాబా ఏర్పాటు చేసిన గ్యార్‌మీ షరీఫ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మైనార్టీలు పార్టీ ప్రారంభం నుంచి నేటి వరకు అండగా నిలబడుతున్నారని, రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరినీ చైతన్యం చేసి పార్టీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. మైనార్టీల సమస్యల పరిష్కారానికి తమవంతుగా కృషి చేస్తామన్నారు.

అనంతరం మాదగోని శ్రీనివాస్‌గౌడ్‌ను ముస్లింలు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్వీయాదవ్, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాలి శ్రీనివాస్, సయ్యద్ లతీఫ్ బాబా, కత్తుల వంశీ, మాదగోని సతీష్, మీర్ సుభానేల్, మహ్మద్ అశ్వక్, మహ్మద్ ఎజాజ్, కొత్తపల్లి తిరుమలేశ్, కుంభం మహేశ్, రిజ్వాన్, సోయెల్, ముజరఫ్ అలీ, ఫైసల్, రవి పాల్గొన్నారు.

వివేకానంద జయంతిని విజయవంతం చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

నల్లగొండ విద్య, జనవరి 5 : జిల్లాకేంద్రంలోని వివేకానంద విగ్రహం వద్ద ఈ నెల 12న నిర్వహించనున్న స్వామి వివేకానంద 155వ జయంతిని జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు తీకుళ్ల సాయిరెడ్డి పిలుపునిచ్చారు. సంఘం కార్యాలయంలో శుక్రవారం ఆయన సంబంధిత కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమానికి కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎస్పీ శ్రీనివాసరావు, జేసీ నారాయణరెడ్డి, డీఈవో చైతన్య జైనితోపాటు పలువురు అధికారులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, యువత పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సంక్షిప్తం

గీత కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

రామగిరి, జనవరి 5 : ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి మృతి చెందిన గీత కార్మికుడు రావుల నర్సింహ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చెవుగాని సీతారాములు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

నల్లగొండ విద్య : ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి పడి మృతి చెందిన పానగల్లుకు చెందిన రావుల నర్సింహా కుటుంబానికి తనవంతుగా సహకారం అందించి అండగా ఉంటానని తిప్పర్తి జడ్పీటీసీ తండు సైదులు గౌడ్ అన్నారు. శుక్రవారం పానగల్లులోని ఆయన స్వగృహం వద్ద నర్సింహా మృతదేహాన్ని నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

బుడిగ జంగాల సమస్యలు పరిష్కరించాలి : టీమాస్

కనగల్, జనవరి 5 : బుడిగ జంగాల సమస్యలు పరిష్కరించాలని టీమాస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన కనగల్‌లోని బుడగల జంగాల కాలనీలో పర్యటించి వారి స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో వారు మాట్లాడుతూ బుడగ జంగాల కాలనీల్లో కనీస మౌళిక వసతులు కరువయ్యాయన్నారు. కొంత మంది సిబ్బంది ఓటరు నమోదు కోసం వారి నుంచి రూ 150 చొప్పున వసూలు చేసినట్లు ఆరోపించారు. అక్రమ వసూళ్లకు పాల్పడిన సదరు సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీమాస్ నాయకులు ప్రభావతి, పాలకూరి శంకర్‌గౌడ్, లింగస్వామి, సైదులు, అక్రం పాల్గొన్నారు.

సతీష్ మృతదేహాన్ని సందర్శించిన కంచర్ల

నల్లగొండ విద్య, జనవరి 5 : జిల్లా కేంద్ర ఆస్పత్రి మార్చురీలో ఉన్న ఎన్జీ కళాశాల టీఆర్‌ఎస్వీ కార్యదర్శి దుబ్బాక సతీష్ మృతదేహాన్ని టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్ చార్జి కంచర్ల భూపాల్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చి మాట్లాడారు. మంత్రి జగదీష్‌రెడ్డితో మాటాడి ప్రభుత్వం తరపున పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఆ కుటుంబానికి ఎళ్లవేళలా అండగా ఉంటానన్నారు. ఆయన వెంట టీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శులు కట్టా శ్రీను, నాగార్జున, నాయకులు మందడి సైదిరెడ్డి, పెద్దగోని వెంకన్న, ఎడ్ల శ్రీనివాస్ ఉన్నారు.

దుబ్బాక సతీష్ మృతి సంఘానికి తీరని లోటు

ఎన్జీ కళాశాల టీఆర్‌ఎస్వీ కార్యదర్శి దుబ్బాక సతీష్ మృతి సంఘానికి తీరని లోటని సంఘం జిల్లా కన్వీనర్ జిల్లా శంకర్ అన్నారు. సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీ కళాశాలలో శుక్రవారం సతీష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు రంజిత్ , పట్టణ అధ్యక్షుడు నల్లగంతుల అరుణ్‌కుమార్, అశోక్, నవీన్ , ప్రవీణ్, సింధు, మల్లిక, మహేష్ పాల్గొన్నారు.

ఉద్యమకారులకు గుర్తింపు

▸▸తెలంగాణకు జరిగిన అన్యాయాలపై పోరాడాం ▸▸ గుర్తించి కేసీఆర్ పట్టం కట్టారు ▸▸ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు బోయిళ్ల విద్యాసాగర్



సభ్యుడిగా నియామకం చేసిన సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీష్‌రెడ్డికి కృతజ్ఞతలు. వాళ్లకిఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తా. భవిష్యత్‌లో పార్టీ అభివృద్ధి, ఇతర కార్యక్రమాలు ఏవి అప్పగించిన బాధ్యతగా పనిచేస్తా.

పేదరికంలో మారుమూల గ్రామంలో పుట్టినా పట్టుదలతో చదివి ఉన్నత విద్యను అభ్యసించాడు. హైదరాబాద్‌లో చదివే సమయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాలని నిర్ణయించుకున్నాడు. అప్పుడే టీఆర్‌ఎస్ ఆవిర్భవించింది. తన సంకల్పానికి తగ్గట్టుగానే పార్టీ ఏర్పాటు కావడంతో పార్టీలో పనిచేసేందుకు ముందుకు సాగాడు. ఎంతోమంది మేధావులకు పుట్టినిల్లు అయిన ఉస్మానియా యూనివర్సిటీలో తెలంగాణ నినాదాన్ని గొంతెత్తి చాటాడు. తెలంగాణకు విద్య, ఉద్యోగ రంగాల్లో జరుగుతున్న అన్యాయాన్ని విద్యార్థులకు వివరించ సాగాడు. తాను చేసిన పోరాటానికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని నమ్మాడు. ఆ నమ్మకమే అతనికి సీఎం కేసీఆర్ ఇటీవల ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిని చేసింది. అతడే సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం యడవెల్లి గ్రామానికి చెందిన బోయిళ్ల విద్యాసాగర్. నాటినుంచి నేటి వరకు జరిగిన పరిణామాలను ఆయన 'ఆంధ్రజ్యోతి'తో పంచుకున్నారు.

(కలెక్టరేట్, సూర్యాపేట)

ఉద్యమ నేపథ్యం..

యూనివర్సిటీలో చదివే సమయంలో విద్య, ఉద్యోగ రంగాల్లో తెలంగాణ వారికి జరుగుతున్న అన్యాయాలు తెలిశాయి. ఆ సందర్భంలో ప్రశ్నించాలంటే భయంగా ఉండేది. ఆ తరుణంలో 2001లో కేసీఆర్ తెలంగాణ సాధన కోసం నక్లెస్ రోడ్డులో జలదృశ్యం వద్ద పార్టీని ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లా. అప్పటి నుంచి ఉద్యమం కోసం పనిచేశాను.అనంతరం యూనివర్సిటీలో టీఆర్‌ఎస్వీని ఏర్పాటు చేశాను. 2002 నుంచి 2006వరకు ఉస్మానియా యూనివర్సిటీలో టీఆర్‌ఎస్వీ ఇన్‌చార్జిగా కొనసాగాను. తర్వాత 2008 వరకు గ్రేటర్ హైద్రాబాద్ టీఆర్‌ఎస్వీ ఇన్‌చార్జిగా పనిచేశా. అప్పటి నుంచి 2011 వరకు టీఆర్‌ఎస్ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టాను. తర్వాత ఉస్మానియా ఆసుపత్రిలో తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్‌లో కౌన్సిలర్‌గా ఉద్యోగం చేస్తున్నాను. తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్నాను.

పనిచేసిన వారికి పట్టం కడుతున్న సీఎం కేసీఆర్..

తెలంగాణ సాధన కోసం ఉద్యమంలో, పార్టీ అభివృద్ధి కోసం నేడు పని చేసిన, చేస్తున్న వారికి సీఎం కేసీఆర్ పిలిచి మరి పట్టం కడుతున్నారు. కొన్ని కారణాల వల్ల ఇటీవల నేను పార్టీకి దూరంగా ఉన్నాను. అయినప్పటికీ తాను తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడిగా పని చేసిన వ్యక్తిని కావడంతో నన్ను గుర్తించుకొని ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియమించారు. ఉద్యమంలో ఉన్న వారు సీఎం కేసీఆర్‌పై నమ్మకం, చిత్తశుద్ధితో ఉంటే ఏనాటికైనా గుర్తింపు లభిస్తుంది. నీతి నిజాయితీగల పార్టీ అంటే టీఆర్‌ఎస్. ఎందుకంటే పదవుల కోసం ఎంత మంది డబ్బు ఉన్న వారు డబ్బులు ఆశ చూపినా వారికి పదవులు ఇవ్వడంలేదు. ఉద్యమంలో పనిచేసిన వారికే పదవులు దక్కుతున్నాయి.అందుకు ఉదాహరణ నేనే.

సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీష్‌రెడ్డికి కృతజ్ఞతలు...

తనపై నమ్మకంతో ఎస్సీ,ఎస్టీ కమిషన్

▸▸ పేద కుటుంబంలో జననం..

మాది సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం యడవెల్లి గ్రామం. నా తల్లిదండ్రులు బోయిళ్ల రామచంద్రయ్య, గౌరమ్మ. 10 ఆగస్టు 1973లో జన్మించా. నాకు చెల్లెలు లలిత ఉంది. ఒకటి నుంచి నాలుగో తరగతి వరకు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివా. ఐదో తరగతి మాత్రం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని తాళ్లగడ్డలోని వెంకటనర్సింహ్మాపురం పాఠశాలలో, 6 నుంచి 10వ తరగతి వరకు జిల్లా కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించాను. ఇంటర్మీడియట్‌ను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, డిగ్రీ హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని అంబేద్కర్ కళాశాలల్లో బీఏ విభాగంలో పూర్తిచేశా. తర్వాత ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ, ఎంఫిల్ పూర్తయింది. ప్రస్తుతం తెలుగులో పీహెచ్‌డీ చేస్తున్నాను. భార్య శ్వేత, కుమార్తె చిత్ర ఉన్నారు.



భార్య, కుమార్తెతో విద్యాసాగర్

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కంచర్ల భూపాల్‌రెడ్డి

కనగల్, జనవరి 5 : వచ్చే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్ చార్జి కంచర్ల భూపాల్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం ఆయన మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. రైతులకు సాగు ఖర్చుల కింద ప్రభుత్వం ఎకరాకు 4వేల చొప్పున సంవత్సరానికి 8వేలు ఇవ్వనుందన్నారు. మిషన్ భగరీథ పథకంతో ఇంటింటికి తాగునీరు సరఫరా చేసి ఫ్లోరిన్ పీడిత జిల్లాకు శాశ్వతంగా విముక్తి కల్పించనున్నట్లు తెలిపారు. ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా వంటి పథకాలతో టీఆర్‌ఎస్ ప్రభుత్వం సంక్షేమంలో దేశంలో ముందు వరసలో ఉందన్నారు. నిరంతర విద్యుత్ నేపథ్యంలో రైతులు బోరు మోటర్లకు ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజల్లో తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణయ్య, టీఆర్‌ఎస్ మండల అద్యక్షుడు కరీం పాష, నాయకులు బల్గూరి మల్లయ్యగౌడ్, ఐతగోని యాదయ్యగౌడ్, దాసరి వెంకన్న, సంజీవ, చిట్ల వెంకన్న, నర్సింగ్ కృష్ణయ్యగౌడ్, బద్రీగౌడ్, బోయపల్లి జానయ్య, కద్దికట్టె సైదులు, వెంకటాద్రి, సుమన్ , మండలి పరమేష్, బల్గూరి వెంకన్న, సిరసాల కిషన్ , కట్ట శ్రీను, మామిడాల శివ పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధికి టీడీపీ నిరంతరం కృషి



గ్యార్‌మీ షరీఫ్ కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్

▸▸ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాదగోని

నల్లగొండ విద్య, జనవరి5 : టీడీపీ ఎల్లప్పుడూ మైనార్టీల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఉర్సు ఉత్సవాల్లో భాగంగా 22వ వార్డులో సయ్యద్ లతీఫ్ బాబా ఏర్పాటు చేసిన గ్యార్‌మీ షరీఫ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మైనార్టీలు పార్టీ ప్రారంభం నుంచి నేటి వరకు అండగా నిలబడుతున్నారని, రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరినీ చైతన్యం చేసి పార్టీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. మైనార్టీల సమస్యల పరిష్కారానికి తమవంతుగా కృషి చేస్తామన్నారు.

అనంతరం మాదగోని శ్రీనివాస్‌గౌడ్‌ను ముస్లింలు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్వీయాదవ్, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాలి శ్రీనివాస్, సయ్యద్ లతీఫ్ బాబా, కత్తుల వంశీ, మాదగోని సతీష్, మీర్ సుభానేల్, మహ్మద్ అశ్వక్, మహ్మద్ ఎజాజ్, కొత్తపల్లి తిరుమలేశ్ , కుంభం మహేశ్ , రిజ్వాన్ , సోయెల్, ముజరఫ్ అలీ, పైసల్, రవి పాల్గొన్నారు.

వివేకానంద జయంతిని విజయవంతం చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

నల్లగొండ విద్య, జనవరి 5 : జిల్లాకేంద్రంలోని వివేకానంద విగ్రహం వద్ద ఈ నెల 12న నిర్వహించనున్న స్వామి వివేకానంద 155వ జయంతిని జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు తీకుళ్ల సాయిరెడ్డి పిలుపునిచ్చారు. సంఘం కార్యాలయంలో శుక్రవారం ఆయన సంబంధిత కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమానికి కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎస్పీ శ్రీనివాసరావు, జేసీ నారాయణరెడ్డి, డీఈవో చైతన్య జైనితోపాటు పలువురు అధికారులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, యువత పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సంక్షిప్తం



మాట్లాడుతున్న గజ్జల చెన్నారెడ్డి

ఏఎమ్మార్పీ నీటి ద్వారా చెరువులు నింపాలి

గుర్రంపోడు, జనవరి 5 : ఏఎమ్మార్పీ ద్వారా చెరువులు నింపాలని ప్రభుత్వంనుంచి ఆదేశాలు వచ్చిన అధికారుల నిర్లక్ష్యంతో చెరువులు నింపడం లేదని టీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి గజ్జల చెన్నారెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. డీ16, 19, 20 డిస్ట్రిబ్యూటరీ కాల్వలు డిజైన్ లోపం వల్ల చెరువులు నిండడంలేదని ఆయన పేర్కొన్నారు. మండలంలో చేపూరు మంచినీటి ప్రాజెక్టు ఉన్నప్పటికి పిల్లకాలువ వలే నీరు పోతున్నాయి తప్పా చెరువు నిండడంలేదన్నారు. చేపూరు చెరువుతోపాటు మోసంగి, ఎరెడ్లగూడెం, పెరాటిగూడెం గ్రామాలలోని చెరువులకు చుక్కనీరురాలేదని పేర్కొన్నారు. ఏఎమ్మార్పీ మైనర్ కాల్వలకు ఏర్పాటు చేసిన తూంలు తీయకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు గోలి వెంకటేశ్వర్లు, మోసంగి ఎంపీటీసీ ఆడేపు వెంకటయ్య, శ్రీనివాస్, ఒంటెద్దు పురుషోత్తంరెడ్డి, సత్యం పాల్గొన్నారు.

ఫ్లెక్సీల ఏర్పాటుకు అనుమతివ్వాలి

మిర్యాలగూడ టౌన్, జనవరి 5 : పట్టణంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తూ రూపొందించిన ఫ్లెక్సీల ఏర్పాటుకు అనుమతివ్వాలని సహ చట్టం సలహా, రక్షణ సంఘం ఆధ్వర్యంలో మునిసిపల్ కమిషనర్ సత్యబాబుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షుడు సుంకు శ్రీనివాస్ మాట్లాడుతూ అవగాహన లేకపోవడంతో సమాచార హక్కు చట్ట ఫలాలను ప్రజలు పొందలేకపోతున్నారన్నారు. కార్యక్రమంలో రాగముల శివశంకర్, జాస్తి సుధీర్, అజయ్, సాయి, ధనుంజయ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సముచిత స్థానం కల్పించాలని వినతి

నాగార్జునసాగర్, జనవరి 5 : తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొని రాష్ట్ర సాధనలో తమదైన శైలిలో పోరాడిన ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులతోపాటు రాష్ట్రంలో సముచిత స్థానం కల్పించాలని సాగర్‌కు చెందిన టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు రమేష్‌జీ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో బీసీసంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్నకు, ఎంఎల్‌సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిను హైదరాబాద్‌లో కలిశారు. ఆయనతో ఇన్ చార్జి నోముల నర్సింహయ్య, సాగర్‌కు చెందిన నాయకులు శేఖరాచారి, వీరయ్య, మన్సూర్, షరీఫ్, తదితరులు ఉన్నారు.

ఉద్యమకారులకు గుర్తింపు

తెలంగాణకు జరిగిన అన్యాయాలపై పోరాడాం ▸▸ గుర్తించి కేసీఆర్ పట్టం కట్టారు ▸▸ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు బోయిళ్ల విద్యాసాగర్



పేదరికంలో మారుమూల గ్రామంలో పుట్టినా పట్టుదలతో చదివి ఉన్నత విద్యను అభ్యసించాడు. హైదరాబాద్‌లో చదివే సమయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాలని నిర్ణయించుకున్నాడు. అప్పుడే టీఆర్ఎస్ ఆవిర్భవించింది. తన సంకల్పానికి తగ్గట్టుగానే పార్టీ ఏర్పాటు కావడంతో పార్టీలో పనిచేసేందుకు ముందుకు సాగాడు. ఎంతోమంది మేధావులకు పుట్టినిల్లు అయిన ఉస్మానియా యూనివర్సిటీలో తెలంగాణ నినాదాన్ని గొంతెత్తి చాటాడు. తెలంగాణకు విద్య, ఉద్యోగ రంగాల్లో జరుగుతున్న అన్యాయాన్ని విద్యార్థులకు వివరించసాగాడు. తాను చేసిన పోరాటానికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని నమ్మాడు. ఆ నమ్మకమే అతనికి సీఎం కేసీఆర్ ఇటీవల ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిని చేసింది. అతడే సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం యడవెళ్లి గ్రామానికి చెందిన బోయిళ్ల విద్యాసాగర్. నాటినుంచి నేటి వరకు జరిగిన పరిణామాలను ఆయన 'ఆంధ్రజ్యోతి'తో పంచుకున్నారు.

(కలెక్టరేట్, సూర్యాపేట)

ఉద్యమ నేపథ్యం..

యూనివర్సిటీలో చదివే సమయంలో విద్య, ఉద్యోగ రంగాల్లో తెలంగాణ వారికి జరుగుతున్న అన్యాయాలు తెలిశాయి. ఆ సందర్భంలో ప్రశ్నించాలంటే భయంగా ఉండేది. ఆ తరుణంలో 2001లో కేసీఆర్ తెలంగాణ సాధన కోసం నక్లెస్ రోడ్డులో జలదృశ్యం వద్ద పార్టీని ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లా. అప్పటి నుంచి ఉద్యమం కోసం పనిచేశాను.అనంతరం యూనివర్సిటీలో టీఆర్ఎస్వీని ఏర్పాటు చేశాను. 2002 నుంచి 2006వరకు ఉస్మానియా యూనివర్సిటీలో టీఆర్ఎస్వీ ఇన్‌చార్జిగా కొనసాగాను. తర్వాత 2008 వరకు గ్రేటర్ హైద్రాబాద్ టీఆర్ఎస్వీ ఇన్‌చార్జిగా పనిచేశా. అప్పటి నుంచి 2011 వరకు టీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టాను. తర్వాత ఉస్మానియా ఆసుపత్రిలో తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్‌లో కౌన్సిలర్‌గా ఉద్యోగం చేస్తున్నాను. తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్నాను.

పనిచేసిన వారికి పట్టం కడుతున్న సీఎం కేసీఆర్..

తెలంగాణ సాధన కోసం ఉద్యమంలో, పార్టీ అభివృద్ధి కోసం నేడు పని చేసిన, చేస్తున్న వారికి సీఎం కేసీఆర్ పిలిచి మరి పట్టం కడుతున్నారు. కొన్ని కారణాల వల్ల ఇటీవల నేను పార్టీకి దూరంగా ఉన్నాను. అయినప్పటికీ తాను తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడిగా పని చేసిన వ్యక్తిని కావడంతో నన్ను గుర్తించుకొని ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియమించారు. ఉద్యమంలో ఉన్న వారు సీఎం కేసీఆర్‌పై నమ్మకం, చిత్తశుద్ధితో ఉంటే ఏనాటికైనా గుర్తింపు లభిస్తుంది. నీతి నిజాయితీ గల పార్టీ అంటే టీఆర్ఎస్. ఎందుకంటే పదవుల కోసం ఎంత మంది డబ్బు ఉన్న వారు డబ్బులు ఆశ చూపినా వారికి పదవులు ఇవ్వడంలేదు. ఉద్యమంలో పనిచేసిన వారికే పదవులు దక్కుతున్నాయి.అందుకు ఉదాహరణ నేనే.

సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీష్‌రెడ్డికి కృతజ్ఞతలు...

తనపై నమ్మకంతో ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియామకం చేసిన సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీష్‌రెడ్డికి కృతజ్ఞతలు. వాళ్లకెల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తా. భవిష్యత్‌లో పార్టీ అభివృద్ధి, ఇతర కార్యక్రమాలు ఏవి అప్పగించిన బాధ్యతగా పనిచేస్తా.

▸▸ పేద కుటుంబంలో జననం..

మాది సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం యడవెళ్లి గ్రామం. నా తల్లిదండ్రులు బోయిళ్ల రామచంద్రయ్య, గౌరమ్మ. 10 ఆగస్టు 1973లో జన్మించా. నాకు చెల్లెలు లలిత ఉంది. ఒకటి నుంచి నాలుగో తరగతి వరకు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివా. ఐదో తరగతి మాత్రం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని తాళ్లగడ్డలోని వెంకటనర్సింహ్మాపురం పాఠశాలలో, 6 నుంచి 10వ తరగతి వరకు జిల్లా కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించాను. ఇంటర్మీడియట్‌ను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, డిగ్రీ హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని అంబేద్కర్ కళాశాలల్లో బీఏ విభాగంలో పూర్తిచేశా. తర్వాత ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ, ఎంఫిల్ పూర్తయింది. ప్రస్తుతం తెలుగులో పీహెచ్‌డీ చేస్తున్నాను. భార్య శ్వేత, కుమార్తె చిత్ర ఉన్నారు.



భార్య, కుమార్తెతో విద్యాసాగర్

ఆర్యవైశ్యులకు ప్రత్యేక పథకాలు కేటాయించాలి

మిర్యాలగూడ అర్బన్, జనవరి 5 : ఆర్యవైశ్యులకు ప్రత్యేక పథకాలు రూపొందించాలని ఆర్యవైశ్య సేవాదళ్ వ్యవస్థాపకుడు కర్నాటి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం కన్యక పరమేశ్వరి ఆలయంలో మాట్లాడుతూ ఆర్యవైశ్యుల్లో అధికశాతం నిరుపేదలే ఉన్నారని వారంతా ఓసీ సామాజికవర్గంలో ఉండడంతో ప్రభుత్వ సంక్షేమ ఫలాల లబ్ధి అందడంలేదన్నారు. అనంతరం సేవాదళ్ ఆధ్వర్యంలో నిరుపేద ఆర్యవైశ్యులకు బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవాదళ్ పట్టణ ప్రధాన కార్యదర్శి మంచుకొండ సైదయ్య, కోశాధికారి గౌరు శ్రీదర్, లఘువరపు రాము, విద్యాసాగర్, గుండా నాగరాజు, పాండురంగయ్య, శీల శ్రీను, చీదళ్ల శ్రీనివాస్, శరత్ , ప్రవీణ్, చంద్రశేఖర్, శత్రయ్య, వెంకన్న, విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి రంగాల్లో యువతకు ప్రోత్సాహం

మిర్యాలగూడ అర్బన్, జనవరి 5 : నిరుద్యోగ యువతను స్వయం ఉపాధిరంగాల్లో ప్రోత్సహించేందుకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నామని లీడ్ బ్యాంకు మేనేజర్ సూర్యానాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్‌బీఐ ఏడీబీ బ్యాంకు ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు, సమభావన సంఘాలు, ముద్ర, స్వయం ఉపాధి రుణాల పంపిణీపై బ్యాంకు అధికారులతో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని బ్యాంకర్లు సకాలంలో లబ్ధిదారులకు అందించాలన్నారు.

అక్రమ ఫీజుల వసూళ్లను నియంత్రించాలి : ఎస్ఎఫ్ఐ

మిర్యాలగూడ టౌన్, జనవరి 5 : జూనియర్ కళాశాలల్లో అక్రమఫీజుల వసూళ్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఖమ్మంపాటి శంకర్ అన్నారు. శుక్రవారం స్థానికంగా మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులకు పర్యావరణ పరీక్షను ఉచితంగా నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ఇంటర్ కళాశాలల యాజమాన్యాలను విద్యార్థులనుంచి రూ. 1000 వసూలు చేస్తున్నారన్నారు. అంతేగాక ఏ కళాశాలల్లోనూ ల్యాబ్స్, ప్రాక్టికల్ సామాగ్రి అందుబాటులో ఉంచకుండా విద్యార్థులనుంచి ప్రాక్టికల్ ఫీజులు దండుకుంటున్నారన్నారు. డబ్బులు వసూలు చేసి విద్యార్థులకు ప్రాక్టికల్ మార్కులు వేస్తున్నారని తెలిపారు. దీంతో విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన పెరగడంలేదన్నారు.అనంతరం ప్రైవేటు కళాశాలల అసోసియేషన్ అధ్యక్షుడికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎర్ర శ్రీకాంత్ , నవీన్ , పవన్ , వంశీ, మహేష్, బాలమురళి, రంగ, చంద్రశేఖర్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రైవేటు కళాశాలల అసోసియేషన్ అధ్యక్షుడికి వినతి పత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

చెక్‌బౌన్స్ కేసులో ఏడాది జైలు

మిర్యాలగూడ లీగల్, జనవరి 5: చెల్లని చెక్కు ఇచ్చి కావాలని మోసం చేసిన వ్యక్తికి న్యాయస్థానం జైలు శిక్ష, నష్టపరిహారం విధించింది. పట్టణంలోని పెద్దబజార్‌కు చెందిన రాయిని నవీన్ పై చెక్‌బౌన్స్ నేరం రుజువు కావడంతో ఏడాది జైలుశిక్ష, రూ. 1.70లక్షల నష్టపరిహారం బాధితునికి చెల్లించాల్సిందిగా స్పెషల్ మెజిస్ట్రేట్ లక్ష్మినారాయణ శుక్రవారం తీర్పు చెప్పారు. దామరచర్లకు చెందిన ఏచూరి హనుమంతరావు వద్ద సదరు రాయిని నవీన్ 2011లో రూ. 1.40లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. అట్టి అప్పు తీర్చే నిమిత్తం 2014లో రూ. 1.70లక్షలకు గానూ చెక్కు ఇచ్చాడు. అట్టి చెక్కును ఏచూరి హనుమంతరావు తన ఖాతాలో జమచేయగా బ్యాంకు వారు చెక్కు జారీ చేసిన వారి ఖాతాలో డబ్బులు లేవని తిరిగి చెక్కును అందజేశారు. దీంతో బాధితుడు హనుమంతరావు న్యాయం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం రాయిని నవీన్ పై నేరం రుజువు కావడంతో జైలు శిక్ష, నష్టపరిహారం విధించాడు.

డ్రంక్‌అండ్ డ్రైవ్‌లో ఐదుగురికి జైలు శిక్ష

మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఐదుగురికి మొదటి అదనపు మెజిస్ట్రేట్ కోర్టు రెండు రోజులు జైలు శిక్ష విధించింది. మరో ఆరుగురికి జరిమానా విధించింది.

సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

హాలియా, జనవరి 5 : ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ సమాజానికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని హాలియా మార్కెట్ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అనుముల మండలం చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ రావుల చినభిక్షం, ప్రధానోపాధ్యాయుడు కొడుమూరు వెంకట్‌రాంరెడ్డి, మాజీ యూత్ అధ్యక్షుడు చేగొండి కృష్ణాయాదవ్ ఉన్నారు.

వైభవంగా ముగ్గురు రాజుల పండుగ ప్రారంభం




విద్యుత్ వెలుగుల్లో కేతేపల్లి చర్చి, ప్రార్థనలు చేస్తున్న ఫాదర్

కేతేపల్లి, జనవరి 5 : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చర్చిల్లో ఒకటైన కేతేపల్లి జపమాల మాత చర్చిలో క్రీస్తు సాక్షాత్కార ఉత్సవాలు(ముగ్గురు రాజుల పండగ) శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు సాగే ఉత్సవాలకు ప్రారంభ సూచీగా చర్చిలో ఫాదర్ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామంలోని క్రైస్తవ భక్తులందరూ మొక్కులు చెల్లించుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పండగ సందర్భంగా చర్చి పరిసరాల్లో పెద్ద తిరుణాళ్ల వెలిసింది. కేతేపల్లితో పాటు పరిసర గ్రామాల నుంచి క్రీస్తు భక్తులు వేడుకలకు హాజరై శుక్రవారం రాత్రి ప్రాచీన సాంప్రదాయ పద్ధతిలో ప్రదర్శించిన ముగ్గురు రాజుల పౌరాణిక నాటకాన్ని వీక్షించారు. ప్రత్యేకంగా రూపొందించిన బాణాసంచాను కాల్చారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు చర్చి వద్ద స్థానిక విచారణ ఫాదర్ ప్రతాపరెడ్డితో పాటు క్రైస్తవ భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారుచేసిన బాణాసంచాను పెద్ద ఎత్తున కాల్చడంతో చర్చి ఆవరణంతా రంగు రంగుల వెలుగులతో దేదీప్యమానంగా వెలిగిపోయింది.

పలువురి శుభాకాంక్షలు

కేతేపల్లిలో జరుగుతున్న ముగ్గురు రాజుల పండగ వేడుకలకు శుక్రవారం రాత్రి హాజరైన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు క్రైసవులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎంపీపీ గుత్తా మంజుల, జడ్పీటీసీ లక్ష్మమ్మ, కేతేపల్లి2 ఎంపీటీసీ మట్టి సునీత, టీఆర్ఎస్ నాయకులు జి.మాధవరెడ్డి, చిమట వెంకన్న, మట్టి సాలయ్యలు ఉన్నారు.



ముగ్గురు రాజుల పౌరాణిక నాటకం



డిపో ఎదుట ధర్నాలో పాల్గొన్న టీఎంయూ నాయకులు

మోటారు వాహన చట్ట బిల్లుతో ఆర్టీసీ మనుగడ ప్రశ్నార్థకం

● ఆర్టీసీ రీజనల్ అధ్యక్షుడు వెంకన్న

నల్లగొండ విద్య, జనవరి 5 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న మోటారు వాహన బిల్లు చట్టంతో ఆర్టీసీ మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదముందని ఆర్టీసీ రీజనల్ అధ్యక్షుడు సీహెచ్ .వెంకన్న, చైర్మన్ ఎండీ. గౌస్ అన్నారు. టీఎంయూ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎర్రబ్యాడ్జీలు ధరించి శుక్రవారం గేటు ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బిల్లు అమల్లోకొస్తే డ్రైవర్లు ఉద్యోగాలు చేయడం ఇబ్బందవుతుందని, వారి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదముందని ఆవేదన వ్యక్తంచేశారు. బిల్లులో ప్రైవేటు వారితో పాటు ఆర్టీసీ సైతం రూట్ల కోసం వేలంలో పాల్గొనాలని ఆలిండియా పర్మిట్ తీసుకోవాల్సి ఉంటుందన్నారు. దీంతో ఆర్టీసీ ఆర్థికంగా ఇబ్బంది పాలవుతుందని, వెంటనే కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆర్టీసీ కార్మికులకు ఏప్రిల్-2017 నుంచి రావాల్సిన పే స్కేల్‌ను విడుదల చేయడంతో పాటు ఖాళీలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి టీజే.రావు, డిపో అధ్యక్షుడు బాసాని వెంకటయ్య, కార్యదర్శి పిఆర్.రెడ్డి, ఈఎస్.రెడ్డి, కె.దయాకర్, ఎండీ.అన్వర్, వీఎస్.రెడ్డి, రమేష్, జ్యోతి, మదార్, రోషాలు, డీఎం.రెడ్డి, సీహెచ్ వీ.రెడ్డి, శ్యాం పాల్గొన్నారు.

విక్రయ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



విక్రయ కేంద్రంలో ఖైదీలు తయారుచేసిన వస్తువులు విక్రయిస్తున్న జైలర్ శ్రీనివాస్

▸▸ జైలర్ శ్రీనివాస్

నిడమనూరు, జనవరి 5 : జైలు ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని జైలర్ డాక్టర్ శ్రీనివాస్ కోరారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో జైలు ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. జైలు ఖైదీలు తయారుచేసిన 84 రకాల జైలు ఉత్పత్తులను వినియోగదారులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జైలు ఉత్పత్తులు మల్టీ నేషనల్ కంపెనీల ఉత్పత్తులకు ధీటుగా నాణ్యతతో ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ యాదయ్య, సబ్ జైలు సూపరింటెండెంట్ నాగరాజు, సిటిజన్ ఫోరం జిల్లా వలంటీర్ సురేష్‌గుప్త, తదితరులు పాల్గొన్నారు.

హాలియా : ఖైదీలు తయారు చేసిన ఉత్పత్తులను వినియోగదారులు ఆదరించి వారు సమాజంలో సన్మార్గంలో నడవడానికి దోహదపడాలని జిల్లా జైలు సూపరిండెంట్ డి.శ్రీనివాస్ సూచించారు. నల్లగొండ జిల్లా ఖైదీలు తయారు చేసిన ఉత్పత్తుల విక్రయానికి మండలంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు.

విద్యార్థులకు రెండ్రోజులుగా పస్తులు

● సమభావన సంఘాల వివాదంతో భోజనం బంద్

శాలిగౌరారం, జనవరి 5 : తామే మధ్యాహ్న భోజనం వండుతామని సమభావన సంఘాలు పోటీపడి భోజనాలు వండక ప్రాథమిక పాఠశాల విద్యార్థులు రెండ్రోజులుగా ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సంఘటన శాలిగౌరారం మదిరె బాలిశెట్టిగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. బాలిశెట్టిగూడెం ప్రాథమిక పాఠశాలలో ఆరేళ్లుగా కృపాస సమభావన సంఘం వారు మధ్యాహ్న భోజన వండుతున్నారు. అదే గ్రామానికి చెందిన అంబేద్కర్ సమభావన సంఘం వారు తాము సైతం వంట చేస్తామంటున్నారు. కృపాస సంఘం వారు ఏడేళ్లుగా వంట చేస్తున్నారని, తమకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేయడంతో ఇరు సంఘాల మధ్య వివాదం నెలకొంది. కృపాస సమభావన సంఘంలో వంట చేస్తున్న మహిళ ఆశావర్కర్, వీబీకేగా పని చేస్తుందని, ఆమెను తొలగించి తమకు అవకాశం కల్పించాలన్నారు. రెండు రోజులుగా మధ్యాహ్న భోజనం వండకపోవడంతో విద్యార్థులు పస్తులుంటున్నారు. సమభావన సంఘాల మధ్య వివాదంతో వంట చేయకుండా విద్యార్థులను పస్తులుంచడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఎంఈవో ఎం.నాగయ్యను వివరణ కోరగా మధ్యాహ్న భోజన వంట చేసే విషయంలో సమభావన సంఘాల మధ్య వివాదం జరుగుతుందని, అది ఏపీవో పరిధిలో ఉన్నందున సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత వారిదేనన్నారు.



ఖాళీ ప్లేట్లతో భోజనానికి ఎదురుచూస్తున్న విద్యార్థులు

ఇన్ఫర్మేషన్ పాయింట్

22 వరకు దరఖాస్తు చేసుకోవాలి

నల్లగొండ విద్య, జనవరి 5 : ఉమ్మడి జిల్లాలో ఎంజీయూ పరిధిలో గల యూజీ, పీజీ కళాశాలల ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, వలంటీర్లు ఈ నెల 22లోపు అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలని ఎంజీయూ ఎన్ ఎస్ఎస్ కోఆర్డినేటర్ దోమల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. 2015-16లో 175 యూనిట్లు, 2016-17లో 165 యూనిట్లు పని చేశాయని, ఆ రెండేళ్లకు సంబంధించి వేర్వేరుగా అవార్డులు అందిస్తున్నందున పీవోలు, వలంటీర్లు తాము చేసిన కార్యక్రమాలకు సంబంధించిన పేపర్స్ కటింగ్స్‌తో పాటు యూనివర్సిటీ సూచించిన నిర్ణీత దరఖాస్తులు, సంబంధిత డాక్యుమెంట్లను పొందుపర్చి సమర్పించాలని సూచించారు. ఉత్తమ పనితీరు ప్రదర్శించిన వారికి అవార్డులు ఉంటాయని, ఈ నెల 22 సాయంత్రం 5గంటల్లోగా యూనివర్సిటీ ఎన్ ఎస్ఎస్ కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని కోరారు. పూర్తి వివరాలకు 8186025800 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

సినిమా టికెట్ల ధరలు తగ్గించాలి

నల్లగొండ విద్య, జనవరి 5 : రాష్ట్ర వ్యాప్తంగా సినిమా థియేటర్లలో టికెట్ల ధరలు తగ్గించాలని అందుకు నిర్వాహకులు కృషి చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు మందుల విప్లవ్‌కుమార్ కోరారు. జిల్లాకేంద్రంలోని సంఘం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. హైకోర్టు సినిమా టికెట్ల ధరలు పెంచుకోచ్చని అవకాశం కల్పించినందున, రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు స్పందించి కోర్టుకు సమాధానాలు చెప్పి ధరలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. యాజమాన్యాలు ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా ఇష్టానుసారంగా టికెట్ల ధరల పెంపు సరికాదన్నారు. థియేటర్లలో క్యాంటిన్ , పార్కింగ్ రేట్లు పెద్ద ఎత్తున పెంచి నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రవినాయక్, కోట్ల అశోక్‌రెడ్డి, పుల్లెంల శ్రీకర్, పల్లె పరమేష్, శశిధర్, నాగరాజు, అమ్జద్, రాధాకృష్ణ, శివశంకర్, అజయ్, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, నాగేశ్వర్ పాల్గొన్నారు.

'అటా' సన్మాన కార్యక్రమం 9న

గొల్లగూడ, జనవరి 5 : అవార్డు టీచర్స్ అసోసియేషన్(అటా)- భద్రాచలం ఆధ్వర్యంలో ఈ నెల 9న ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు పొందిన ఉపాధ్యాయులను హైదరాబాద్‌లో సన్మానించనున్నట్లు అటా జిల్లా అధ్యక్షుడు సముద్రాల మల్లికార్జున్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న వారు ఈ నెల 8వ తేదీ లోపు తమ పూర్తి వివరాలను అందించాల్సిందిగా కోరారు. వివరాలు తెలిపేందుకు సెల్ నంబర్ 7382633639ను సంప్రదించాలని కోరారు. జిల్లాలో గతంలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు పొందిన వారు కార్యక్రమానికి హాజరు కావచ్చని తెలిపారు. 2018లో ఉద్యోగ విరమణ పొందే వారికి సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

సమాచారం



● **యాదాద్రి**

ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహానివేదన, 1.00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :**4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.



● **సాగర్**

నాగార్జునసాగర్ :
నిల్వ సామర్థ్యం: 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 539.00 (అడుగులు)
(186.24 టీఎంసీలు)

నీటి విడుదల
ఎడమ కాల్వ : 7299 క్యూసెక్కులు
కుడి కాల్వ : 9394 క్యూసెక్కులు
జలవిద్యుత్ కేంద్రం: నిల్
ఎస్ఎల్‌బీసీ : 2146 క్యూసెక్కులు
రివర్స్ పంపింగ్ : నిల్
అవుట్ ఫ్లో : 18970 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : నిల్
శ్రీశైలం నీటిమట్టం: 869.40అడుగులు



● **మూసీ**

నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 645 అడుగులు
ఇన్‌ఫ్లో : 20 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 635 క్యూసెక్కులు



● **పులిచింతల**

పూర్తిస్థాయి నిల్వ: 45.7 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 5.10 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : 613 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 2050 క్యూసెక్కులు



● **శాలిగౌరారం**

శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 21 అడుగులు కాగా, 18 అడుగులుగా నమోదైంది.

ఇక పశు గణన!



- **పశు సంపద లెక్కలపై దృష్టి సారించిన ప్రభుత్వం**
- **త్వరలో విడుదల కానున్న మార్గదర్శకాలు**
- **పశు సంఖ్య ఆధారంగా ప్రణాళికలు**
- **జిల్లా నుంచి ప్రతిపాదనలు పంపిన అధికారులు**

నల్లగొండ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం తర్వాత పశుపోషణకు ప్రాధాన్యమిస్తారు. ప్రభుత్వం ఇటీవల పశు సంపదను పెంచేలా ప్రోత్సహిస్తుండటంతో అందుకు అనుగుణంగా అధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఇటీవల గొల్ల కుర్మలకు గొర్రెలు పంపిణీ చేశారు. ఈ పథకం అమలులో జిల్లాకు ప్రథమ స్థానం లభించింది. అదేవిధంగా ఇంటికో గేదె ఇచ్చే కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ప్రస్తుతమున్న పశు సంపదను లెక్కించేందుకు సన్నద్ధమవుతున్నారు.

వ్యవసాయంలో యాంత్రికీకరణ కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పశు సంపద తరుగుతోంది. దీంతో భవిష్యత్X లో పశువుల సంతతి లేకుండా పోయే ప్రమాదముంది. అయితే 2012లో అధికారులు పశు గణన చేపట్టారు. తిరిగి ఈ ఏడాది మరోసారి పశు గణన చేపట్టేందుకు ప్రభుత్వం సన్నద్ధమైంది. జిల్లాలో వాస్తవంగా ఎన్ని పశువులు ఉన్నాయి, పశు గ్రాసం, దాణా ఎంత అవసరమో, మందులతో పాటు ఆస్పత్రులు, మెబైల్ వాహనాలు ఏర్పాటు, చికిత్సకు ఇవ్వాల్సిన బడ్జెట్ ఎంత అవసరమనేది నిర్ణయించాలంటే పశు గణన కీలకం.

త్వరలో గణన

2012-13లో నిర్వహించిన 19వ పశు గణన ఆధారంగా జిల్లాలో ప్రస్తుతం పథకాలు అమలవుతున్నాయి. ఆ లెక్కల ప్రకారం 2.18 లక్షల తెల్ల పశువులు, 2.99 లక్షల నల్ల పశువులు, 8.80లక్షల గొర్రెలు, 2.88 లక్షల మేకలు, 25.28 లక్షల కోళ్లు ఉన్నాయి. వీటన్నింటికీ పశుగ్రాసంతోపాటు దాణా, ఆరోగ్యపరంగా వచ్చే సమస్యలను పరిశీలించడానికి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అధిక పాల ఉత్పత్తిని ఇచ్చే జాతులను గుర్తించడం, పశువులు రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్తగా టీకాలు వేయించాలి ఉంటుంది. పశువులకు సరిపడా మేత ఉత్పత్తి చేయించడం, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సహాయ చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు దారిద్ర్య నిర్మూలన కింద అర్హత కలిగిన రైతులందరికీ అందజేయడానికి ఈ గణన కూడా ఉపయోగపడనుంది. దీంతో 20వ పశు గణనకు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన మార్గదర్శకాలు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంది.

ప్రతిపాదనలు పంపిన అధికారులు

పశు గణనకు సంబంధించిన ప్రతిపాదనలను జిల్లా అధికారులు ఉన్నతాధికారులకు నివేదించారు. ప్రస్తుతం జిల్లాలో పశు సంవర్ధక శాఖలో 250 మంది సిబ్బంది ఉన్నారు. గొర్రెల యూనిట్ల కొనుగోలుకు 60 మంది పశు వైద్యులు ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో ప్రస్తుతం పర్యటిస్తున్నారు. గొర్రెల యూనిట్ల కొనుగోలు తొలి దశ పూర్తయిన వెంటనే పశు గణన కార్యక్రమంలో వారంతా పాల్గొనన్నారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి గణనను ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లాలో కూడా అదే సమయానికి చేయాల్సి ఉంటుంది. సిబ్బంది కొరత ఉండనుండటంతో అదనంగా నియమించుకొని కార్యక్రమాన్ని పూర్తి చేసే యోచనలో జిల్లా అధికారులు ఉన్నారు. ప్రత్యేక ఫార్మెట్‌లో వివరాలు నింపి వాటిని ఆX లైX లో పొందుపరచాల్సి ఉంటుంది.

● **మార్గదర్శకాలు వచ్చిన వెంటనే**

పశు గణనకు ప్రభుత్వానికి ఇప్పటికే ప్రతిపాదనలు పంపాం. ప్రస్తుతం జిల్లాలో 250 మంది సిబ్బంది ఉన్నారు. గణనకు సిబ్బంది సరిపోతారు. ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు విడుదలైన వెంటనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తాం.

- డాక్టర్ రమేష్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి

గొర్రెలు తరలించకుండా జిల్లా సరిహద్దుల్లో

నాలుగు చెక్‌పోస్టులు

- **పశుసంవర్ధకశాఖ జేడీ రమేష్**

దేవరకొండ, జనవరి 5: సబ్సిడీ గొర్రెలను పొరుగు రాష్ట్రాలకు తరలించకుండా జిల్లా సరిహద్దులో నాలుగు చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నట్లు పశుసంవర్ధకశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ తెలిపారు. శుక్రవారం దేవరకొండలో ఆర్డీవో లింగ్యానాయక్‌తో కలిసి పోలీస్, అటవీశాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చందంపేట మండలం సర్కిల్ తండా, అడవిదేవులపల్లి వద్ద నూతనంగా రెండు చెక్‌పోస్టులు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే నాగార్జునసాగర్, వాడపల్లిలో రెండు చెక్‌పోస్టులు కొనసాగుతున్నాయని తెలిపారు. సబ్సిడి గొర్రెలను పక్క రాష్ట్రాలకు తరలించకుండా జిల్లా సరిహద్దుల్లో పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గొర్రెలను ఎవరైనా పక్కదారిపట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాకు 32వేల యూనిట్లు మంజూరు కాగా, రెండున్నర లక్షల గొర్రెలు పంపిణీ చేసి రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలిచామన్నారు. చందంపేట మండలం పొగిళ్ల నుంచి పడవల్లో ఆంధ్రప్రదేశ్‌కు గొర్రెలు తరలిస్తున్నారన్న సమాచారం మేరకు సర్కిల్‌తండా వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. సమావేశంలో అటవీశాఖ రేంజర్ సర్వేశ్వర్, ఎస్‌ఐ సతీష్‌కుమార్, పశువైద్యాధికారి డాక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

కేజీబీవీ విద్యార్థినులకు హెల్త్ కిట్లు



విద్యార్థినికి హెల్త్ కిట్ అందజేస్తున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ (ఫైల్)

- **మూడు నెలలకొకసారి 15 రకాల వస్తువులు**
- **ఇప్పటికే పది శాంపిల్ కిట్ల పంపిణీ**
- **జిల్లాలో 27 కేజీబీవీ పాఠశాలలు**
- **4,541 మంది విద్యార్థినులు**

నల్లగొండ విద్య, జనవరి 5: ప్రభుత్వ విద్య బలోపేతానికి ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోంది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, హాస్టళ్లలో సన్నబియ్యం, తదితర పథకాలను అమలు చేస్తోంది. అందులో భాగంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల(కేజీబీవీ)పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. కేజీబీవీ విద్యార్థినులకు ఆరోగ్య పరిశుభ్రత కిట్లు పంపిణీ చేసేందుకు ప్రణాళిక రూపొందించింది. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో ఈ కిట్లను అధికారులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయగా, మన జిల్లాలో కూడా పది శాంపిల్ కిట్లను పంపిణీ చేశారు. వీటిని ఈనెల 3వ తేదీన జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆల్ఫోన్సస్ స్కూల్‌లో ప్రధానోపాధ్యాయుల సమావేశంలో కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అందజేశారు. 15 రకాల వస్తువులతో కూడిన ఈ కిట్ విద్యార్థినులకు ఉపయుక్తమని పలువురు ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. జిల్లా వ్యాప్తంగా 27 కేజీబీవీ పాఠశాలలు ఉండగా, 4,541 మంది విద్యార్థినులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయంతో విద్యార్థినులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

15 రకాల వస్తువులతో కిట్

కేజీబీవీ విద్యార్థినులకు పంపిణీ చేసే హెల్త్ కిట్లలో 15 రకాల వస్తువులు ఉంటాయి. ప్రతి మూడు నెలలకొకసారి ఈ కిట్టును అందజేస్తారు. కిట్‌లో ఒంటి సబ్బులు, బట్టల సబ్బులు, 24 శాంపోలు, 175ఎంఎల్ కొబ్బరి నూనె, ఫేస్ పౌడర్, టూత్X పేస్ట్, బ్రష్, టంగ్ క్లీనర్, దువ్వెన, బొట్టు బిళ్లలు, 5 మీటర్ల రిబ్బన్X క్లాత్X, రెండు జతల హెయిర్ బ్యాండ్లు, న్యాప్కిన్లు, మస్కిటో కిట్, హ్యాండ్ వాషర్ ఉంటాయి. గతంలో ఈ వస్తువుల కాస్మొటిక్ చార్జీల కింద ప్రభుత్వం ప్రతి విద్యార్థినికి రూ.100 ఇచ్చేది. దాన్ని రద్దు చేసి హెల్త్ కిట్‌గా వస్తువులు అందజేసేందుకు చర్యలు తీసుకుంది.

జిల్లాలో 27 పాఠశాలలు

జిల్లాలో 27 కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలలు ఎక్కువ శాతం మండల కేంద్రాలు, డివిజన్X ప్రాంతాల్లోనే ఉన్నాయి. అవి కూడా ఊరికి దూరంగా ఏర్పాటు చేయడంతో విద్యార్థినులు అవసరమైన వస్తువులు బయటికి వెళ్లి కొనుగోలు చేయాలంటే ఇబ్బందికరంగా ఉండేది. తల్లిదండ్రులు నెలకోసారి పిల్లలను చూసేందుకు వచ్చే సమయంలో తెచ్చే కాస్మోటిక్స్ విద్యార్థినులకు సరిపోక ఇబ్బందులు పడేవారు. వాటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వమే అవసరమైన వస్తువులు అందజేసేందుకు చర్యలు తీసుకుంది. 27 కేజీబీవీల్లో 4,541 మంది విద్యార్థినులు విద్యనభ్యసిస్తుండగా, వారందరికీ సంక్రాంతి వరకు పూర్తి స్థాయిలో హెల్త్ కిట్లు అందజేయనున్నారు.

● **సంక్రాంతి వరకు పంపిణీ**



విద్యార్థినులకు హెల్త్ కిట్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి మూడు నెలలకొకసారి 15 రకాల వస్తువులతో కూడిన కిట్ విద్యార్థినులకు అందజేస్తుండటంతో వారికి ఇకపై ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ప్రస్తుతం జిల్లాకు శాంపిల్‌గా పది కిట్లు రాగా, వాటిని విద్యార్థినులకు పంపిణీ చేశాం. సంక్రాంతి వరకు జిల్లాలోని అందరికీ ఈ హెల్త్ కిట్లు అందజేస్తాం.

- అరుణ శ్రీ, జీసీడీవో



లైట్ అప్ 2018

ప్రపంచంలోనే అతి ఎత్తయిన బిల్డింగ్ బుర్జ్‌ఖలీఫా.. మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. 2018 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతూనే గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంది.

● బుర్జ్‌ఖలీఫా వేదికగా జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో 'లైట్ అండ్ సౌండ్ షో' పర్యాటకులకు వినోదం పంచింది.

● కొత్త సంవత్సరం అనగానే ఏ దేశంలో అయినా సాధారణంగా బాణాసంచా కాల్చి వేడుకలు జరుపుతారు. దానికి భిన్నంగా యూఏఈ మాత్రం దుబాయ్‌లో అదిరిపోయే లైటింగ్‌షోను ఏర్పాటు చేసింది.

● కొత్త సంవత్సరం వేడుకల కోసం దుబాయ్‌లోని బుర్జ్‌ఖలీఫా వద్ద యూఏఈ ఏర్పాటు చేసిన లైటింగ్ అండ్ సౌండ్‌షోకు అనేక ప్రత్యేకతలున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)స్థాపకులు షేక్ జాయేద్ బిన్‌కు నివాళిగా ఈ లైట్ అండ్ సౌండ్ షోను ఏర్పాటు చేశారు. 2018 సంవత్సరాన్ని 'ఇయర్ ఆఫ్ జాయెద్'గా యూఏఈ ప్రకటించింది.

● ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లైట్ అండ్ సౌండ్ షోగా గిన్నిస్ రికార్డులకెక్కింది.

ఈ షోకు 'లైట్‌అప్ 2018' అని పేరు పెట్టారు. ఈ షోను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ఐదు నెలల ముందు నుంచే సన్నాహాలు ప్రారంభించారు. మొత్తం 300 మంది నిపుణులు అన్ని రోజుల పాటు పరిశ్రమించి అద్భుతమైన లైటింగ్ దృశ్యాలను ఆవిష్కరించారు.

✧ లైట్‌అప్‌షోకు అవసరమైన వస్తువులను వివిధ దేశాల నుంచి తెప్పించారు.

✧ 7 కి. మీ. పొడవైన విద్యుత్ వైర్లను, 25 కి. మీ. పొడవైన తాళ్లను వాడారు.

✧ నేపథ్య సంగీతాన్ని దుబాయ్, కైరోల్లోని స్టూడియోల్లో రికార్డు చేశారు.

✧ 80 మంది సంగీత కళాకారులు పాల్గొన్నారు.

● బుర్జ్ ఖలీఫా బిల్డింగ్ మొత్తానికి లైట్‌షోతో ఏర్పాటు చేశారు.

● ఇది విస్తీర్ణంలో 20 ఫుట్‌బాల్ మైదానాలంత (సుమారు 27 ఎకరాలు) ఉంటుంది.

● ఇంతకు ముందు ఈ రికార్డు చైనాలోని ఐసీసీ బిల్డింగ్ పేరు మీద ఉంది.

నోరు తిరుగుతోందా?


How much wood, would a woodchuck chuck if a woodchuk, could chuck wood?

పొడుపు కథ

కాళ్లు లేవు గానీ నడుస్తుంది. కళ్లు లేవు గానీ ఏడుస్తుంది. ఏమిటది?



పజిల్ పూరించండి



పద్యం

నిండునదులు పారు నిలిచి గంభీరమై
వెర్రివాగు పారు వేగఁబొర్లి
అల్పుడాడురీతి నధికుండు నాడునా?
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : సెలయేరు వేగంగా ప్రవహించి అన్నింటినీ ధ్వంసం చేసినట్టే జ్ఞానం లేని వాడు ఆవేశంతో అన్ని పనులూ చెడగొడతాడు. వివేకవంతుడు నిండు నది వలె పనులు సక్రమంగా పూర్తి చేస్తాడు.

జంతర్ మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ణపయంరి ▶..............
2. భవంవై ▶..............
3. శ్చితానిర్థం ▶..............
4. ధుబంత్రులుమి ▶..............
5. కరాపోలుక ▶..............

ఆణిముత్యం

ఒర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దానివల్ల లభించే ప్రతిఫలం అంత తియ్యగా ఉంటుంది.

జంబ్లింగ్ వర్డ్స్

1. LICPOE ______
2. IRF ______
3. RICME ______
4. MMCOISIONRE ______
5. SPINEORCT ______

జతపరచండి

ఈ ప్రముఖులనూ, వారి స్మారక స్థలాలనూ జతపరచండి

1. మహాత్మాగాంధీ	ఎ. శక్తిస్థల్
2. జవహర్‌లాల్‌నెహ్రూ	బి. విజయ్‌ఘాట్
3. లాల్‌బహదూర్ శాస్త్రి	సి. రాజ్‌ఘాట్
4. ఇందిరాగాంధీ	డి. శాంతివనం
5. బాబూ జగ్జీవన్‌రామ్	ఇ. చైత్రభూమి
6. బి.ఆర్. అంబేద్కర్	ఎఫ్. సమతాస్థల్

పదాలు కనుక్కోండి

shoe, duck, doll, globe, block, green

x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d


దారి కనుక్కోండి



ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1. కుక్క
2. DOG
3. कुत्ता



నీడలు గుర్తించండి





జవాబులు

పజిల్ పూరించండి : 17 (కనుక్కోవాల్సిన సంఖ్య ఎదురుగా ఉన్న రెండు అంకెలను కూడాలి 9+8=17), **జతపరచండి:** 1 సి, 2 డి, 3 బి, 4 ఎ, 5 ఎఫ్, 6 ఇ. **జంబ్లింగ్ వర్డ్స్ :** 1. POLICE, 2. FIR, 3. CRIME, 4. COMMISSIONER , 5. INSPECTOR, **పొడుపు కథ :** మేఘం, **జంతర్‌మంతర్ :** 1. పరిణయం, 2. వైభవం, 3. నిశ్చితార్థం, 4. బంధుమిత్రులు, 5. రాకపోకలు

సందడిగా ఉర్సు

లతీఫ్ సాహెబ్ గుట్ట వద్ద భక్తుల రద్దీ

నల్లగొండ కల్చరల్, జనవరి 5: జిల్లా కేంద్రంలోని హజ్రత్ సయ్యద్ లతీఫుల్లా షాఖాద్రి ఉర్సు ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు సాగాయి. భక్తులు కాలి నడకన మెట్ల మార్గంలో దర్గాను దర్శించుకుని ప్రార్థనలు చేశారు. పాత కలెక్టరేట్‌లోని హవల్దార్ మసీదులో మౌలానా అహ్మద్ గౌరి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ప్రవక్తపై ప్రవచనం, ఖురాన్ పఠనం సాగింది. సాయంత్రం దర్గా మెట్ల వద్ద మౌలానా ఆధ్వర్యంలో లతీఫ్ సాహెబ్ ప్రవచనాలు చేశారు. ఉర్సు ఉత్సవాలకు వచ్చిన వారందరికీ నిరంతరాయంగా అన్నదానం చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల సందడి ఏర్పడింది. కొబ్బరికాయలు, స్వీట్లు అందజేసి అల్లాను ప్రార్థించారు. కార్యక్రమాల్లో ముతవల్లులు సయ్యద్ బషరుల్లా ఖాద్రి, జమాల్ ఖాద్రి, సమి ఉల్లా ఖాద్రి ఉమేష్ ఖాద్రి, అవేజ్, సల్మాన్, సయ్యద్ జాఫర్, ఫసి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఖవ్వాలి : ఉర్సు ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి గుట్ట మెట్ల కింద హైదరాబాద్‌కు చెందిన కళాకారుల బృందంతో ఖవ్వాలి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దర్గా ముతవల్లులు తెలిపారు.

నకిరేకల్‌లో పంఖా ఊరేగింపు

నకిరేకల్: లతీఫ్ ఉలా ్లషాఖాద్రీ ఉర్సు సందర్భంగా స్థానిక రహమత్‌నగర్ నుంచి పంఖా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మైనార్టీల కోసం షాదీఖానా, ఖబరస్తాన్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. పంఖా ర్యాలీగా నల్లగొండకు తరలివెళ్లింది. కార్యక్రమంలో నాయకులు పల్‌రెడ్డి నర్సింహారెడ్డి, కొండ వెంకన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వీర్లపాటి రమేష్, ఎంపీటీసీ రాచకొండ వెంకన్న, ఉపసర్పంచ్ మంగినపల్లి రాజు, ఎండీ మోయిజ్, మన్సూర్‌అలీఖాన్, నజీర్, ఖదీర్, నాహిద్, తదితరులు పాల్గొన్నారు.



దర్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు



దీపారాధన చేస్తున్న చిన్నారి





దీపారాధన చేస్తున్న భక్తులు, గుట్టపై మొక్కులు చెల్లిస్తున్న భక్తులు



పంఖా ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం